ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అనంతపురం : fb.com/vaartha
PUBLISHED FROM ANANTAPUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-12-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 312, పేజీలు : 08+4 వెల : 6.50

20న 'యువగళం' జైత్రయాత్ర విజయోత్సవం
తెలుగు రాష్ట్రాలనుంచి శబరిమలైకి ప్రత్యేక రైళ్లు
3లో



## ఆర్టికల్ 370 రద్దు సరైనదే

● కేంద్ర ఉత్తర్వులను సమర్థించిన ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ● జమ్ము-కాశ్మీర్‌పై కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేయలేం ● ఆ రాష్ట్రం కూడా దేశంలో అంతర్భాగమే: సిజెఐ చంద్రచూడ్ ● వచ్చే సెప్టెంబర్‌లోగా జమ్ము, కశ్మీర్, లడఖ్‌లో ఎన్నికలు జరపాలని ఆదేశం ● కేంద్రం తీసుకునే ప్రతి చర్యను వ్యతిరేకించడం సబబు కాదని హితవు

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకాశ్మీర్‌కు సంబంధించి రాజ్యాంగంలోని 370వ అధికరణం రద్దుచేయం రాజ్యాంగ బద్ధమేనని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. చీఫ్‌జస్టిస్ డా.డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉన్న ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం రాష్ట్రపతి ఆగస్టు 2019లో జారీచేసిన ఉత్తర్వులు రాజ్యాంగపరిధిలో ఉన్నవేనని అన్నారు. 370వ అధికరణం రద్దును సవాల్ చేస్తూ దాఖలయిన పిటిషన్లను విచారించిన ధర్మాసనం పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. జమ్ముకాశ్మీర్‌పై కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సవాల్‌చేయలేమని, భారత్‌లో విలీనం తర్వాత జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక సార్వభౌమాధికారం లేదని, అప్పట్లో యుద్ధపరిస్థితుల దృష్టి 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారు. అది తాత్కాలిక ఏర్పాటుమాత్రమే కానీ శాశ్వతం కాదని దాన్ని రద్దుచేసే అధికారం రాష్ట్రపతికి ఉందని,హక్కుల విషయంలో జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేకత ఏమీ లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. మిగిలిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో కూడా ఆ రాష్ట్రం సమానమే, 370వ అధికరణంలోని ఒకటవ అంశం ప్రకారం జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమేనని ఛీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ తీర్పును వెలువరించారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంలో ≫2

### అది ప్రజల ఐక్యతను ప్రతిధ్వనించే తీర్పు - ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగబద్ధమేనంటూ సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ తీర్పుపై ప్రధాని నరేంద్రమోడీ ≫2

మంగళగిరి వైఎస్సార్సీ ఎమ్మెల్యే

## ఆర్కే రాజీనామా

### ఇంకా ఆమోదించలేదన్న స్పీకర్ తమ్మినేని



**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** అధికార పార్టీకి చెందిన మంగళగిరి శాసనసభ్యుడు ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) రాజీనామా చేసారు. అధికార వైకాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసారు. ఆర్కే రాజీనామా వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో పెనుసంచలనంగా మారింది. గత కొంత కాలంనుంచి క్రియాశీలక రాజకీయాలకుదూరంగా ఉంటున్నారు. దాంతో ఆయన పార్టీకి దూరమవుతున్నట్లు ప్రచారం జరిగినా వాటిని ఆర్కే ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఎమ్మెల్యే పదవికి సోమవారం రాజీనామా చేసి అధికార పార్టీ వర్గాలకు షాకిచ్చారు. ఎమ్మెల్యే పదవితో పాటు వైకాంగ్రెస్‌కు ఆయన రాజీనామా చేసారు. శాసనసభ్యత్వానికి తన రాజీనామాను ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభాపతి కార్యాలయానికి వెళ్లి సభాపతి కార్యదర్శికి ఆ లేఖను అందజేసారు. వైకాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జిగా ఇటీవల గంజి చిరంజీవికి పార్టీ బాధ్యతలను అప్పగించింది. 2019లో అప్పటి రాష్ట్రమంత్రి టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌పై ఆర్కే విజయం సాధించారు. అప్పట్లో ఆయనకు మంత్రి పదవి లభిస్తోందని ఆర్కే ఆశపడ్డారు. ఈ క్రమంలో ఆయన పార్టీకార్యకలపాలకు దూరంగా ఉంటున్నారు. సిఎం జగన్‌కు అత్యంత సన్నిహితునిగా ఉండే గంజి చిరంజీవికి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడంతో ≫2

గాజువాక వైఎస్సార్సీ ఇన్‌ఛార్జి

## టి దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

**గాజువాక, డిసెంబరు 11, ప్రభాతవార్త:** గాజువాకలో వైఎస్సార్సీకి భారీ షాక్ తగిలింది. విశాఖ జిల్లాలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తనయుడు, నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి తన పదవికి, పార్టీకి సోమవారం రాజీనామా చేసారు. దీంతో ఇన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన తనను కాదని అధిష్టానం మరొకరికి గాజువాక సీటు కేటాయించినట్లు సంకేతం రావడంతో రాజీనామా చేసినట్లు దేవన్‌రెడ్డి తెలిపారు. 2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడ నుంచి పోటీచేసిన జనసేన పార్టీ అధ్యక్షుడు, హీరో పవన్ కళ్యాణ్‌పై నాగిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఆ ఎన్నికలలో నాగిరెడ్డికి 75,292 ఓట్లు రాగా, పవన్ కళ్యాణ్‌కు 58,539 ఓట్లు పోలయ్యాయి. దీంతో పవన్‌పై నాగిరెడ్డి సుమారు 17వేల పైచిలుకు ఓట్లమెజార్టీతో నాగిరెడి గెలిచారు. విశాఖ వైఎస్సార్సీలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి కీలకమైననాయకుడు. అంతేకాకుండా జనసేనపార్టీ అధి ≫2



సోమవారం 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి విడుదల చేస్తున్న సిఎం జగన్

## లాయర్లకు సర్కార్ అండ

### 'లా'నేస్తం నిధులు విడుదల చేసిన సిఎం జగన్

### రాష్ట్ర వ్యాప్తంగా 2807 జూ. లాయర్లకు రూ. 7.99 కోట్లు విడుదల

**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్త ప్రతినిధి:** పేదలను సామాజికంగా,ఆర్థికంగా అణచివేయాలని ప్రయత్నిస్తున్న పెత్తందారులకు దుశ్చర్యలకు చట్టపరంగా,రాజ్యాంగపరంగా రక్షణ కల్పించేందుకు న్యాయవాదులు అండగా నిలవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పునరుద్ఘాటించారు.."లా నేస్తం" కార్యక్రమం కింద ప్రభుత్వం న్యాయవాదులకు అండగా నిలబడుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా 2,677 మంది అర్హులైన జూనియర్ న్యాయవాదులకు లబ్ధిని కలిగించారు. వారి తన పాదయాత్ర సమయంలో వాగ్దానం చేసిన మేరకు జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.5000 చొప్పున ఉపకారవేతనంగా ఇస్తున్నారు. జూలై2023 నుంచి డిసెంబరు వరకు వారికి ఆరునెలలకు రూ.30వేలు చొప్పున ఆర్థిక సహాయం సోమవారం సిఎం జగన్ విడుదల చేసారు. తాడేపల్లిలోని తన వ్యక్తిగత కార్యాలయం నుంచి బటన్ నొక్కి ఇందుకు సంబంధించిన మొత్తాలను జూనియర్ న్యాయవాదుల ఖాతాలకు జమ చేసారు. మొత్తం రూ.7,98,95,000ల మొత్తాన్ని వర్చువల్‌గా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసారు. ఇందుకు సంబంధించిన నగదు మొత్తానికిగాను భారీ నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ కొత్తగా న్యాయ శాస్త్రంలో పట్టభద్రులైన యువ న్యాయవాదులు వృత్తిలో మూడేళ్ల పాటు నిలదొక్కుకునే విధంగా 'లా నేస్తం"అమలు చేస్తున్నామన్నారు. వారికి నెలకు రూ.అయిదువేల చొప్పున ఏడాది రూ.60వేలు ఇస్తున్నామన్నారు.

2,807మంది అడ్వకేట్‌లకు రూ.7,98.95,000ల మొత్తాన్ని వారి ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. న్యాయవాద విద్య కోర్సు పూర్తి చేసిన, మొదటి మూడు సంవత్సరాల్లో ప్రాక్టీసు పరంగా నిలదొక్కుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో వారి కాళ్ల మీద వాళ్లు నిలబడేందుకు, వారికి తోడుగా నిలుస్తూ ప్రతి నెలా రూ.5వేలు, ఏడాదిలో రూ.60వేలు ఇస్తున్నామన్నారు. మూడేళ్లలో ఇలా ఒక్కొక్కరికి రూ.1.8లక్షలు ఇస్తున్నామన్నారు. దీని వల్ల వృత్తిలో వాళ్లు నిలదొక్కుకుంటారన్నారు. జీవితంలో ముందుకు వెళ్తారన్న నమ్మకం తమదన్నారు. ఇప్పటి వరకు 6,069 మందికి మేలు చేసామన్నారు. తమ ప్రభుత్వపాలనలో గత నాలుగన్నరేళ్ల మొత ్తంగా రూ.49.51 కోట్లు జూనియర్ లాయర్లకు ఇచ్చామన్నారు. ఇటువంటి పథకం,ఇలాంటి ఆలోచన దేశంలో ఏ రాష్ట్రంలో లేదన్నారు. కేవలం మనరాష్ట్రంలో మాత్రమే జరుగుతుందన్నారు.

అడ్వకేట్లకు మంచి జరగాలనే ఉద్దేశంతో రూ.100 కోట్లతో ఇప్పటికు న్యాయవాదుల సంక్షేమ ట్రస్టును పెట్టడం జరిగిందన్నారు,ఈ ఫండ్ నుంచి రూ.25 కోట్లు సాయం చేయడం జరిగిందని వివరించారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచిందన్నారు,మెడిక్లెయిం కానీ,ఇతరత్రా అవసరాలకు రుణాలు కావొచ్చన్నారు. ఈ ఫండ్ నుంచి రూ.25కోట్ల సహాయం చేయడం జరిగిందన్నారు. న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం తోడుగా నిలిచింది. ప్రభుత్వం తరపు నుంచి న్యాయవాదులను కోరేదొక్కటే,జూనియర్లుగా ఉన్న న్యాయవాదులకు దీని వల్ల మంచి జరిగితే, వీరు స్థిరపడ్డాక ఇదే మమకారం వీళ్ల పేదల పట్ల చూపిస్తారన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసారన్నారు. ఒక ≫2



మధ్యప్రదేశ్ సిఎంగా

## మోహన్ యాదవ్

### రెండు వారాల ఉత్కంఠకు తెర

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** మధ్యప్రదేశ్ కొత్త ముఖ్యమంత్రిగా మోహన్‌యాదవ్‌ను బిజెపి కేంద్ర పరిశీలకుల సిఫారసుల మేరకు పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ప్రత్యర్థి పార్టీ కాంగ్రెస్‌ను ఓడించి బిజెపి మళ్లీ అధికారాన్ని నిలుపుకుని రెండు వారాలకుపైగా అయింది. గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా ఉన్న మోహన్‌యాదవ్ ఉజ్జయిని దక్షిణ నియోజకవర్గం నుంచి గెలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను పార్టీలో ఓ సామాన్య కార్యకర్తనని, తనకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చినందుకు అధిష్టాన వర్గానికి కృతజ్ఞతలు తెయజేస్తున్నానని అన్నారు. అలాగే డిప్యూటీ సిఎంలుగా జగదీశ్ దియోర, రాజేశ్ శుక్లా పేర్లను బిజెపి పేర్కొన్నది. మల్హాగడ్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జగదీశ్ డియోర 60వేల ఓట్ల మెజారిటీతో, రెవా ≫2

విశాఖకు క్యాంప్ ఆఫీసులపై

## నేడు విచారణ

**విజయవాడ,డిసెంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు మజిలీ కార్యాలయాల ముసుగులో ప్రభుత్వ కార్యాలయాలను తరలించే అంశంపై హైకోర్టు అమరావతి ప్రాంతానికి చెందిన కొందరు రైతులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. ప్రభుత్వ మజిలీ కార్యాలయాల తరలింపుపై స్టే ఇవ్వాలని అమరావతి రైతుల తరపున న్యాయవాదులు హైకోర్టును కోరారు. ఈ పిటిషన్‌పై ప్రభుత్వం తరపున అడ్వోకేట్ జనరల్ రామ్ తీవ్రఅభ్యంతర చెప్పారు. పిటిషన్‌కు విచారణ అర్హత లేదన్నారు. రోస్టర్ ప్రకారం బెంచ్‌ముందుకు పిటిషన్ వచ్చిందని హైకోర్టు న్యాయమూర్తి తెలిపారు. విచారించిన తరువాతే ఆదేశాలు జారీచేసామని న్యాయమూర్తి తెలిపారు. దానిపై మధ్యంతర పిటిషన్ వేసుకోవచ్చునని చూసించారు. రాజధాని వ్యవహారాలను విచారించే త్రిసభ్య ధర్మాసనం,పాలనాపరంగా ఏంచేయాలనే అంశంపై ప్రభుత్వమే ఆలోచించుకోవా లన్నారు. ఒకవేళ ఇందుకు సంబంధించి ఎటువంటి ఆదేశాలు ఇవ్వకపోతే తానే విచారిస్తాని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. ప్రభుత్వం తరపు నుంచి రాజధానిని తరలించడం జరుగదని, కేవలం మజిలీ కార్యాలయాలు ఏర్పాటవుతాయన్నారు, ఒక వేళ రాజధానిని తరలించాలనుకుంటే ఆ దిశలో ప్రభుత్వం ఆదేశాల తీసుకోవాలని హైకోర్టు ప్రభుత్వం న్యామవాదికి ఆదేశించింది. దీంతో కేసు విచారణను హైకోర్టు 12కు వాయిదా వేసింది.



## 23నుంచి 8 రోజులు వైకుంఠద్వార దర్శనం

### ఎలాంటి సిఫార్సులు చెల్లవన్న టిటిడి

**తిరుమల, డిసెంబరు 11ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ఏడాది కూడా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు టిటిడి ఏర్పాట్లు చేస్తోంది. ధనుర్మాసంలో ఏకాదశి ఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. ఈఏడాది డిసెంబరు 23వతేదీ శనివారం వైకుంఠ ఏకాదశి, 24న ఆదివారం వైకుంఠద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన మోక్షమార్గం "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఇందుకోసం 22వతేదీ శుక్రవారం అర్థరాత్రి దాటిన తరువాత తిరుమలేశుని ఆలయంలో పవిత్రమైన వైకుంఠ ద్వారాలను ఆగమోక్తంగా ఆలయ అర్చకులు తెరిచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రాజ్యాంగ పరిధిలోని ప్రముఖులను, విఐపిలను అనుమతినిస్తారు. ఉదయం 5గంటల నుండి సామాన్య భక్తులకు మోక్షమార్గంలో మూలవిరాట్టుతో బాటు వైకుంఠద్వారం దర్శనం చేయించేలా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ≫2

## మళ్లీ 'అన్న క్యాంటీన్లు'!



సోమవారం మూడువేల కి.మీ. మైలురాయి చేరుకున్న లోకేష్ వెంట బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ

### అధికారంలోకి రాగానే ప్రారంభిస్తామన్న లోకేష్

### 'యువగళం' 3వేల కి.మీ పైలాన్ ప్రారంభం

### యువతకు స్థానికంగా ఉద్యోగాలిస్తామని హామీ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబరు 11, ప్రభాతవార్త :** తుని నియోజకవర్గం తేటగుంట విడిది కేంద్రం నుండి 219వ రోజు యువగళం పాదయాత్రను తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రారంభించారు. చారిత్రాత్మక మైలురాయి మూడు వేల కిలోమీటర్లు అధిగమించిన చారిత్రాత్మక ఘట్టానికి గుర్తుగా తుని యనమల గెస్ట్ హౌస్ వద్ద పైలాన్‌ను యువనేత లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్, సీనియర్ టిడిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం లోకేష్‌తో కలిసి కుటుంబ సభ్యులు నారా బ్రాహ్మణి, దేవాన్ష్, మోక్షజ్ఞ, భరత్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. దీంతో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఉత్సాహంతో ముందుకు సాగారు. చారిత్రాత్మక మైలురాయి చేరుకున్న సందర్భంగా ఆనందంతో యువగళం బృందాలు కేరింతలు కొట్టారు. దీంతో జాతీయ రహదారిపై తునినియోజకవర్గం తేటగుంట వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

వైఎస్సార్సీ ప్రభుత్వం కల్పించిన అన్ని అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3వేలు కి.మీ మైలురాయికి చేరింది. తుని నియోజకవర్గం తేటగుంట పంచాయతీలో ఈ మజిలీకి గుర్తుగా వైఎస్సార్సీ సర్కారు మూసేసిన పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లు, మళ్లీ ప్రారంభిస్తామని హామీ ఇస్తూ శిలాఫలకం ఆవిష్కరించాను అని నారా లోకేష్ ప్రకటించారు. తేటగుంట పద్మనాభ పంక్షన్ హాలు వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక వైద్య సంఘాల సమాఖ్య ప్రతినిధులు (ఆర్ఎంపి డాక్టర్లు) యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఆర్ఎంపి డాక్టర్లను కమ్యూనిటీ పారామెడిక్స్‌గా గుర్తిస్తూ 2017లో టిడిపి ప్రభుత్వం జీఓ నెంబర్ 465ను విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ జీఓను అమలు చేయడం లేదని తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆర్ఎంపిలకు జీఓ 465ను అమలుచేయాలని కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా వైద్య,ఆరోగ్య శాఖలో ≫2

## క్రిమినల్ చట్టాల సవరణ బిల్లులకు కేంద్ర కేబినెట్ ఆమోదం

23 నుంచి గుంటూరులో

## నంది నాటకోత్సవాలు

### వైఎస్సార్ పురస్కారానికి రూ.5లక్షలు నగదు, ప్రతిమ

### ఎన్టీఆర్ రంగస్థల పురస్కారానికి రూ.1.50లక్షల నగదు బహుమతి

### దరఖాస్తుల గడువు ఈ నెల 20వరకు పొడిగింపు: ఛైర్మన్ పోసాని



**విజయవాడ,డిసెంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** రంగస్థలానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ఆంధ్రప్రదేశ్‌లో నంది నాటకోత్సవాలు గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞానమందిరం (బలిజేపల్లి లక్ష్మీకాంతం)లో డిసెంబర్23 నుంచి 29వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర చలనచిత్ర టివి, నాటకరంగం అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. సోమవారం విజయవాడ ఆర్టీసీ కాన్ఫరెన్స్ హాలులో నంది అవార్డుల తుది పోటీల న్యాయనిర్ణేతల సమక్షంలో 22వనంది నాటకోత్సవం-2022కు సంబంధించిన వివరాలను పోసానికృష్ణమురళి మీడియాకు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలుగు నాటక రంగ విస్తరణకు ఎనలేని ప్రోత్సాహం అందించిందని తెలిపారు. నంది నాటకోత్సవాల్లో భాగంగా 115 ప్రదర్శనలకుగాను రాష్ట్రంనలుమూలల నుండి పద్య,.సాంఘిక నాటకాలు,నాటిలు,బాలల నాటిక, కళాశాల, విశ్వవిద్యాలయం నాటిక(ప్లేలెట్స్) అనే ఐదు విభాగాల్లో ఎంపిక చేసిన 38 నాటక సమాజాలు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఆయా విభాగాల్లో కలిపిమొత్తం 74 అవార్డులను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. పూర్తి పార్శదర్శకంగా నంది అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించినట్లు పోసాని కృష్ణమురళి స్పష్టం చేసారు. తెలుగు నాటక రంగం దేదీప్యమానం వెలగాలని, రంగస్థలానికి పూనర్వైభవం తీసుకునిరావాలన్న సత్సంకల్పంతో నంది నాటకోత్సవాలను ప్రతిష్టాత్మకంగా పారదర్శకంగా తీసుకురావాలన్న నిర్వహించేందుకు ప్రభుత్వం సంకల్పించిందని పోసాని తెలిపారు.

ఎంట్రీలు ప్రాథమిక ఎంపిక ఈ ఏడాది సెప్టెంబరు 6-18 మధ్య జరిగిందని, ఫలితాలను సంస్థ 19న వెల్లడించనుందని పేర్కొన్నారు. మూడు న్యాయనిర్ణేతలు బృందాల పోటీల్లో పాల్గొనడానికి ముందు వచ్చిన నాటక సమాజాల వద్దకు వెళ్లి వాళ్ల ప్రదర్శనలు తిలకించి ఎంపిక చేసాయన్నారు.

వీటిలో పద్యనాటకాల్లో 26కుగాను 10,సాంఘిక నాటకాల్లో 22కుగాను ఆరు, సాంఘిక నాటికల్లో 49కుగాను 12,కాలేజీ,విశ్వవిద్యాలయాల స్థాయిలో 9కుగాను 5,బాలల విభాగాల్లో 9కుగాను 5ఎంపిక చేయడం జరిగిందన్నారు. వారం రోజుల పోటీల్లో తుది ఎంపిక కోసం సంబంధిత సమాజాల సంస్థల చైర్మన్ సమక్షంలో జరిగిన 'లాటరీ'లో పాల్గొన్న అనంతరం ప్రదర్శనల షెడ్యూల్‌ను సంస్థ ఖరారు చేసిందన్నారు. ప్రతి రోజు ≫2




సోమవారం లా నేస్తం నమూనా చెక్కును విడుదల చేస్తున్న సిఎం జగన్

# లాయర్లకు సర్కార్ అండ

≫అన్నగా, ఒక స్నేహితుడిగా వారి దగ్గరనుంచి ఆశిస్తున్నది ఇదేనన్నారు.దీన్ని ఎప్పుడు మరిచిపోవద్దని సిఎం జగన్మోహనరెడ్డి కోరారు. వృత్తిలో అన్యాయానికి గురవుతున్న వారి పక్షాన నిలవాలన్నారు.పేదలకు అవసరమైన విద్య,వైద్యం,ఉపాధి,నివాసం మనం కల్పించాలన్నారు.ఈ లక్ష్యంతో చేసే పనులకు కొందరు ఇబ్బంది కలిగించాలని ప్రయత్నిస్తారు.వారు పెత్తందారులే బాగుపడాలనే ఆశతో ఉంటారన్నారు.ఈ క్రమంలో న్యాయవాదులు వారికి అండగా నిలవాలన్నారు.వృత్తిరంగాల్లో రాణించేందుకు ఆయా ప్రాధాన్యతా రంగాల్లోని యువతకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి కల్పించే విధంగా ఇతర విద్యార్థులకు వారికి అందించేందుకు అనేక చర్యలు చేపట్టిందన్నారు.ఉపాధి,ఉద్యోగ రంగాల్లో అనేక అవకాశాలను తాము అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.నైపుణ్యాభివృద్ధిరంగంలో అందరికీ తాము శిక్షణ అందిస్తున్నామన్నారు.ప్రతి యువకుడు తమ సృజనాత్మక శక్తి, స్వయం ప్రతిభతో రాణించాలనేది ప్రభుత్వ కృషి చేస్తుందన్నారు.ప్రపంచస్థాయి విద్యను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. న్యాయవాదులకు ప్రాక్టీస్‌లో రాణింపుకు అధ్యయనం, అనుభవం అవసరమన్నారు. ఇందుకు వీలుగా వారు నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం సహాయకారిగా నిలుస్తుందన్నారు. న్యాయవాదులు సామాజికంగా అణగారిన వర్గాలకు అండగా నిలవాలని సిఎం జగన్ పలు పర్యాయాలు విజ్ఞప్తి చేసారు.వైఎస్ఆర్ లా నేస్తం పథకానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులున్నా టోల్‌ఫ్రీ నెంబరు 1902కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చునన్నారు.మరింత సమర్థవంతంగా ఈ పథకాన్ని వర్తింపజేసే విధంగా ఏకకాలంలో యువ న్యాయవాదులు పెద్ద మొత్తం సొమ్మును అందుకుని వారి అవసరాల తీర్చిదిద్దేందుకు మరింత ఉపయోగపడే విధంగా రూపొందించామన్నారు.ప్రతి ఆరు నెలలకు ఒక సారి మీ జగనన్న ప్రభుత్వం బటన్ నొక్కి లబ్ధిని అందిస్తున్నందన అంశాన్ని గుర్తుంచుకోవాలనా న్నరు.ఈ పథకానికిఇ దరఖాస్తు చేసుకునే యువన్యాయవాదులు సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.అందులోనే బ్యాంకు ఖతా, ఆధార్ నెంబర్లును ఇస్తూ, విద్యార్హత ధృవీకరణ పత్రాలను జతపర్చాలన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,న్యాయశాఖ కార్యదర్శి జి.సత్యప్రభాకరరావు తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గుంటూరులో నంది నాటకోత్సవాలు

≫ ఉదయం 9.30గంటల నుంచి రాత్రి 10గంటల వరకు నాటక ప్రదర్శనలు జరుగుతాయని తెలిపారు.5 విభాగాలల్లో స్వర్ణ,రజత,కాంస్య నంది బహుతుల కోసం జరిగే పోటీల్లో ఒక్కోదానిలో ముగ్గురు చొప్పున మొత్తం 15 మంది న్యాయనిర్ణేతలు ఈ తుది ఉత్తమ ప్రదర్శనలను ఎంపిక చేస్తారని పోసాని తెలిపారు. ఎన్టీఆర్ రంగస్థల, డాక్టర్ వైఎస్సార్ రంగస్థల పురస్కారాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20వరకు పొడిగించినట్లు సమాచార,పౌరసంబందాల శాఖ కమీషనర్, చలనచిత్ర, టీవీ,నాటకరంగ అభివృద్ధి సంస్థ ఎక్స్ అఫీషియో కార్యదర్శి,ఎండీ తుమ్మా విజయకుమార్‌రెడ్డి తెలిపారు.ఎన్టీఆర్ రంగస్దల పురస్కారం పేరిట రూ.1,50,00నగదు అవార్డును వ్యక్తిగత స్ధాయిలో విశేష కృషిచేసిన నటులు,కళాకారులకు అందజేస్తామన్నారు. కళారంగంలో సమిష్టి కృషి(టీమ్) చేసిన సమాజాలు,పరిషత్తులకు రూ.5లక్షల నగదు, వైఎస్సార్ ప్రతిమ మెమోంటో అందిస్తామన్నారు.

# రద్దు సరైనదే

≫తాము జోక్యంచేసుకోలేమని స్పష్టంచేసింది. ధర్మాసనంలోని ఐదుగురు న్యాయమూర్తులుమూడు విభిన్న తీర్పులు వెలువరించారు. దీనితో రాజ్యాంగ ధర్మాసనంలోనే విభిన్న తీర్పులు వెల్లడి అయినట్లయింది. 370వ అధికరణం ద్వారా కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తూ భారత్‌లో అంతర్భాగం అయ్యాక ప్రత్యేక హక్కులు ఉండవని స్పష్టంచేసింది. ఆరోజు ఉన్న ప్రత్యేకపరిస్థితులు, యుద్ధం కారణంగా 370వ అధికరణాన్ని తీసుకురావాల్సి వచ్చిందని పేర్కొంది. తాత్కాలిక అవసరాలకోసమే 370వ అధికరణాన్ని ప్రవేశపెట్టారని ఈసందర్భంగా సుప్రీంకోర్టు వెల్లడించింది. కేంద్రం తీసుకునే ప్రతిచర్యను సవాల్‌చేయకూడదని 370వ అధికరణం రద్దును వ్యతిరేకించే పక్షాలకు హితవు పలికింది. ఈసందర్భంగా 370వ అధికరణం రద్దుచేసేకేంద్రనిర్ణయం సరైనదేనని వెల్లడించింది. బెంచ్‌పై చంద్రచూడ్‌తోపాటు జస్టిస్ సంజయ్ కిషన్‌కౌల్, జస్టిస్ సంజీవ్‌ఖన్నా, జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ సూర్యకాంత్‌లు ఉన్నారు. 16 రోజులపాటు సుదీర్ఘ విచారణచేసిన తర్వాత సుప్రీంకోర్టు తన తీర్పును గత సెప్టెంబరు ఐదో తేదీ రిజర్వులో ఉంచింది. పిటిషనర్లు 370వ అధికరణ ఏకపక్షంగా రద్దుచేయడానికి వీలులేదని, ఎన్నికైన అసెంబ్లీకిమాత్రమే అధికారాలుంటాయని, 1957లో జమ్మూకాశ్మీర్ శాసన వ్యవస్థను రద్దుచేసిన వాదం వారు గడచిన నాలుగేళ్లుగా అభివృద్ధి కొనసాగుతోందని ప్రభుత్వం వాదించింది. ఉగ్రమూకాలను ఏరివేయడంతోపాటు అభివృద్ధితో ఇతర రాష్ట్రాలతో సమాన అభివృద్ధిని కాంక్షించడం కోసమే అధికరణం రద్దు జరిగిందని కేంద్రం వాదించింది.

**సెప్టెంబరులోపు ఎన్నికలు**

ఐదురు సభ్యుల ధర్మాసనం జమ్మూకాశ్మీర్‌కు వచ్చే ఏడాది సెప్టెంబరు 30వ తేదీలోపు ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. 2019 ఆగస్టులోనే అధికరణం రద్దయి, రెండు కేంద్రపాలితప్రాంతాలుగా ఆవిర్భవించాయని, పరిస్థితులు చక్కబడుతున్నక్రమంలో అక్కడ ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం ఆదేశించింది. ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఎదుట కేంద్రం తన వాదనలు వినిపించింది. న్యాయపరమైన వ్యవస్థపరిధిలోనే నిర్ణయాలు తీసుకున్నామని, జమ్మూకాశ్మీర్‌జనజీవన స్రవంతిలో కలవాలని, ఉగ్రవాద నిర్మూలనద్వారా శాంతి వాతావరణం కల్పించేందుకే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2019లో పిడిపి బిజెపి కూటమి సంకీర్ణ ప్రభుత్వం రద్దయిన తర్వాతనే జమ్మూకాశ్మీర్‌కు నిర్దేశించిన 370వ అధికరణాన్ని కేంద్రం రద్దుచేసింది.

**హక్కుల ఉల్లంఘనపైనా దర్యాప్తు జరగాలి**

370వ అధికరణం రద్దు అంశంపై రాజ్యాంగ ధర్మాసనం మొత్తంమూడు తీర్పులు వెలువరించింది. చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ గవాయి, జస్టిస్‌సూర్యకాంత్‌లు కలిసి ఒక తీర్పు వెలువరించగా, జస్టిస్ సంజయ్‌కిషన్‌కౌల్,జస్టిస్ సంజీవ్ ఖన్నా మరో రెండుతీర్పులు వెలువరించారు. జస్టిస్ కౌల్ తన తీర్పును వెలువరిస్తూ జమ్మూకాశ్మీర్‌లో చోటుచేసుకున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై దర్యాప్తు జరగాలన్నారు. ఇందుకోసం ఒక కమిటీని ఏర్పాటుచేయాలని 1980 నుంచి జమ్మూకాశ్మీర్‌లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలు, హింసాత్మక ఘటనలపై ఈ కమిషన్ దర్యాప్తు చేయాలని ఆదేశించారు.

కాగా ఆగస్టు ఐదు 2019న జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370వ అధికరణం కేంద్రం రద్దుచేసింది. రెండు కేంద్రపాలితప్రాంతాలుగా విభజించింది. అసెంబ్లీతోకూడిన జమ్మూకాశ్మీర్ కేంద్రపాలితప్రాంతం, అసెంబ్లీ లేని కేంద్ర పాలితప్రాంతం లడక్‌ను ఏర్పాటుచేసింది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆరాష్ట్రానికి చెందిన పలు పార్టీలు సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలుచేశాయి. వాటిపై సుప్రీం చీఫ్‌జస్టిస్ చంద్రచూడ నేతృత్వంలోని ఐదుగురుసభ్యుల ధర్మాసనం ఈ ఏడాది ఆగస్టునుంచి సుదీర్ఘ విచారణచేసింది. సెప్టెంబరు ఐదున తీర్పు రిజర్వులో ఉంచి తాజాగా సోమవారం తన తీర్పును వెలువరించింది.

# మోహన్ యాదవ్

≫ స్థానం నుంచి శుక్లా దాదాపు 21 వేల మెజారిటీతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు. వచ్చే యేడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ అధిష్ఠానం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఈ నెల 3న వెలువడిన ఎన్నికల ఫలితాల్లో మూడు రాష్ట్రాలను గెలుచుకున్న బిజెపికి ముగ్గురు సిఎంల ఎంపికలో ఇద్దరిని ఎంపిక చేసి నియమించడంతో ఉత్కంఠకు తెరపడినట్టయింది. కాగా, ఆదివారమే విష్ణుదియో సాయిను చత్తీస్‌గఢ్‌కు ముఖ్యమంత్రిగా పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం విదితమే. గత నెలలో అయిదు రాష్ట్రాల అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో ప్రస్తుతం రాజస్థాన్‌కు మాత్రమే ఇంకా సిఎం ఎంపిక జరగలేదు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గెలిచి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేయగా, మిజోరంలో జోరం పీపుల్స్ మూవ్‌మెంట్ (జడ్‌పిఎం)కు చెందిన లాల్డుహోమా అఖండ మెజారిటీతో గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. కాగా, మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగాగెలిచిన మోహన్‌యాదవ్ (58)ను శివరాజ్‌సింగ్ చౌహాన్‌వారసుడిగా నియ మించారు. శివరాజ్‌సింగ్‌చౌహాన్ విస్తృతమైన రాజకీయ మార్గాన్ని దాటుకుని మోహన్‌యాదవ్ సిఎంగా నియమితులయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణం చేయబోతున్న యాదవ్ రాజకీయ ప్రస్థానం 2013లో ఎన్నికలో ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో మొదలైంది. అలాగే 2018లో జరిగిన ఎన్నికల్లోనూ మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచారు. ఈసారి ఉజ్జయిని దక్షిణ నియోజకర్గంలో తన సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతన్‌ప్రేమ్‌నారాయణ్‌యాదవ్‌పై 12,941 ఓట్ల మెజార్టీతో గెలిచారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:11/12/23

DAY - SINGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 561800
2nd Prize Rs.7000/- 39295
3rd Prize Rs.3500/-
14388 23559 35655 53416 56654
67528 80414 87420 97831 97849
4th Prize Rs.200/-
0829 2899 4276 7004 7022 8575 8691
8716 9503 9534
5th Prize Rs.100/-
1128 1925 2382 3616 4327 4462 4852
7453 8417 9180
6th Prize Rs.50/-
0095 1648 3529 5266 6244 7396 9099
0127 1727 3553 5316 6261 7438 9338
0280 1768 3626 5327 6404 7498 9476
0635 1794 3679 5398 6486 7702 9521
0841 1862 3935 5402 6490 7789 9524
0865 1943 4217 5522 6521 7852 9561
0866 2204 4228 5577 6533 8050 9638
1083 2299 4238 5632 6598 8080 9690
1155 2543 4247 5684 6656 8083 9721
1188 2676 4358 5693 6726 8105 9891
1220 2750 4385 5725 6789 8511
1319 2885 4408 6009 6931 8512
1422 3064 4444 6130 7007 8771
1432 3171 4729 6139 7080 8857
1492 3366 5120 6194 7349 8981

DAY - KUIL SERIES Dr No:217
1st Prize Rs.100000/- 943799
2nd Prize Rs.7000/- 21165
3rd Prize Rs.3500/-
00735 21206 44436 47917 53851
58918 59020 78410 93231 97703
4th Prize Rs.200/-
4706 4850 5055 5212 6908 7433 7874
8359 8613 9313
5th Prize Rs.100/-
0457 1810 4375 5174 6683 7477 7717
7760 9664 9920
6th Prize Rs.50/-
0040 0863 2373 3694 5523 6943 8049
0130 1286 2444 3737 5533 6982 8053
0148 1389 2523 3781 5623 7070 8185
0278 1554 2614 3802 5657 7098 8532
0304 1738 2628 4103 5713 7125 8568
0396 1768 2736 4474 5957 7173 8871
0421 1993 2777 4481 5970 7403 8894
0430 2025 3016 4484 6073 7617 9010
0592 2076 3156 4490 6129 7626 9622
0605 2134 3170 4491 6417 7627 9864
0640 2189 3185 4772 6611 7684
0690 2195 3379 4778 6744 7766
0710 2266 3413 5124 6758 7773
0744 2319 3510 5371 6863 7776
0837 2350 3691 5426 6885 7938

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:11/12/23

DAY - ROSA SERIES Dr No:217
1st Prize Rs.100000/- 441228
2nd Prize Rs.7000/- 48575
3rd Prize Rs.3500/-
14712 16948 25571 27435 28139
28530 56658 71255 86834 99348
4th Prize Rs.200/-
1496 2631 3539 5296 5536 8549 8630
9421 9474 9611
5th Prize Rs.100/-
0301 1928 3937 4074 5859 6613 7255
8645 9678 9859
6th Prize Rs.50/-
0075 1707 3444 4427 6056 7668 9417
0202 1773 3446 4569 6116 7887 9418
0303 2102 3554 4596 6187 8374 9669
0383 2124 3570 4822 6390 8499 9693
0482 2313 3626 4951 6519 8611 9708
0652 2358 3628 4975 6675 8680 9738
0788 2426 3858 5079 6781 8763 9770
0925 2577 3869 5130 6830 8799 9801
1040 2784 3893 5260 6930 8894 9943
1120 2897 4078 5496 6936 8960 9950
1220 2951 4100 5585 6945 9073
1241 3028 4148 5615 7060 9117
1261 3164 4157 5645 7192 9244
1539 3171 4183 5948 7217 9295
1657 3413 4326 6021 7388 9364

DAY - DEAR SERIES Dr No:217
1st Prize Rs.100000/- 255671
2nd Prize Rs.7000/- 32335
3rd Prize Rs.3500/-
32068 33860 39152 40831 41723
44458 52753 82917 85336 93098
4th Prize Rs.200/-
2018 2023 4051 4375 6221 6679 8824
9087 9449 9545
5th Prize Rs.100/-
3408 3597 4068 4410 5137 5432 7091
8826 9112 9366
6th Prize Rs.50/-
0077 1800 3428 5435 6930 8184 9292
0371 1838 3468 5483 7129 8288 9298
0377 2059 3534 5589 7317 8299 9299
0388 2109 3579 5610 7386 8311 9495
0514 2200 3823 5995 7441 8397 9566
0646 2459 3963 6026 7490 8496 9604
0709 2647 3965 6076 7525 8502 9756
0983 2659 4214 6161 7614 8530 9809
1027 2873 4220 6217 7652 8713 9926
1222 2914 4259 6256 7662 8831 9984
1286 2939 4266 6315 7960 8895
1352 3016 4367 6670 8094 8998
1561 3039 4578 6797 8095 9128
1696 3299 4582 6817 8114 9141
1700 3409 4708 6876 8126 9248

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - THANGAM SERIES Dr No:217
1st Prize Rs.100000/- 368242
2nd Prize Rs.7000/- 42262
3rd Prize Rs.3500/-
14167 32716 43189 54971 64123
64401 72011 92059 93577 98964
4th Prize Rs.200/-
1196 2741 6374 7283 8048 8165 8507
8739 9069 9816
5th Prize Rs.100/-
2381 3651 3659 4009 4447 4670 6661
7372 7933 8412
6th Prize Rs.50/-
0055 1743 3064 4548 5406 7065 8887
0082 1774 3093 4599 5474 7142 8985
0286 1935 3163 4605 5524 7380 9077
0365 1967 3172 4623 5607 7404 9195
0426 1999 3440 4625 5687 7825 9257
0893 2007 3551 4626 5688 8083 9352
0917 2024 3585 4804 5852 8116 9464
0954 2075 3618 5020 6236 8192 9524
0995 2142 3846 5056 6394 8429 9823
1201 2326 3902 5061 6481 8501 9939
1499 2358 3905 5083 6651 8606
1574 2401 4150 5290 6660 8730
1617 2416 4255 5317 6725 8767
1643 2502 4375 5319 6733 8768
1682 2933 4446 5385 7053 8875

DAY - VAIRAM SERIES Dr No:76
1st Prize Rs.50000/- 126575
2nd Prize Rs.7000/- 50403
3rd Prize Rs.3500/-
04613 07293 10641 19235 33884
36789 61796 67719 85991 94497
4th Prize Rs.200/-
0432 0787 2875 3042 3230 4038 4536
7098 8703 9577
5th Prize Rs.100/-
0874 1371 1919 2305 2544 3974 6945
7287 9178 9909
6th Prize Rs.50/-
0209 2080 3424 4931 6306 7916 8875
0239 2104 3425 5019 6332 7921 9002
0309 2134 3451 5031 6460 8002 9183
0371 2180 3572 5255 6523 8010 9231
0453 2252 3751 5310 6677 8075 9246
0631 2396 3806 5420 6679 8116 9520
1079 2549 3875 5422 6741 8172 9567
1106 2607 4083 5482 7073 8177 9568
1177 2749 4120 5774 7281 8214 9625
1366 2973 4208 5823 7368 8237 9814
1514 3006 4223 5894 7377 8460
1588 3015 4280 5953 7409 8604
1885 3098 4299 6038 7600 8776
1992 3122 4670 6120 7730 8807
2006 3397 4914 6209 7776 8840

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:11/12/23

DAY - NALLANERAM SERIES Dr No:217
1st Prize Rs.50000/- 217334
2nd Prize Rs.7000/- 65472
3rd Prize Rs.3500/-
05142 12693 39528 43815 66049
66314 72382 82419 85750 97550
4th Prize Rs.200/-
0028 3034 5158 5989 6361 6961 7219
7645 8514 9578
5th Prize Rs.100/-
0150 0477 1078 1429 1785 2400 3502
5744 5954 9285
6th Prize Rs.50/-
0238 1775 3225 4793 6053 7667 8760
0278 1897 3341 4817 6404 7738 8765
0344 2278 3365 4823 6485 7766 8893
0422 2314 3473 5025 6564 7809 9063
0562 2337 3680 5053 6565 7850 9453
0595 2363 3809 5114 6793 7861 9523
0745 2387 4057 5151 6905 7885 9555
0932 2738 4075 5292 7034 7991 9624
0969 2742 4136 5526 7231 8101 9657
1042 2793 4195 5602 7234 8343 9943
1146 2824 4493 5704 7436 8420
1323 2867 4543 5782 7443 8454
1358 2889 4568 5936 7460 8559
1570 2951 4618 6009 7503 8593
1612 3058 4672 6045 7520 8629

DAY - MANI SERIES Dr No:76
1st Prize Rs.50000/- 672710
2nd Prize Rs.7000/- 82899
3rd Prize Rs.3500/-
07977 08026 20095 20432 43403
64865 83434 94952 96042 98487
4th Prize Rs.200/-
1634 2278 2452 3691 4003 5615 6757
7415 8813 9216
5th Prize Rs.100/-
0639 1034 1633 2173 3252 6205 6464
7390 7954 9732
6th Prize Rs.50/-
0090 1364 3441 4863 6738 7914 9089
0145 1461 3548 4918 6796 8028 9190
0329 1543 3561 5071 6804 8068 9287
0486 1960 3590 5166 6872 8267 9480
0561 2268 3822 5225 6957 8315 9595
0600 2282 3855 5247 7020 8545 9597
0820 2345 3915 5375 7033 8604 9687
0896 2559 3947 5577 7084 8680 9769
0921 2662 4062 5589 7187 8795 9883
0934 2766 4177 5744 7205 8898 9973
0982 3084 4530 5951 7379 8901
1086 3098 4555 6003 7618 8955
1090 3273 4712 6199 7673 8997
1197 3308 4809 6291 7875 9029
1273 3309 4826 6690 7881 9041

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:11/12/23

DAY - KUMARAN SERIES Dr No:217
1st Prize Rs.50000/- 867142
2nd Prize Rs.7000/- 85907
3rd Prize Rs.3500/-
25097 27836 46094 46427 48245
54926 65409 76495 87004 87799
4th Prize Rs.200/-
0211 0513 1875 3379 3422 4150 4216
6007 7154 7471
5th Prize Rs.100/-
0408 0844 1411 2299 5032 5070 5414
6838 9340 9691
6th Prize Rs.50/-
0190 1772 3468 5330 6364 7806 9254
0290 1810 3472 5332 6383 7857 9332
0482 1835 3535 5359 6392 7866 9362
0622 2019 3651 5444 6606 7913 9473
0758 2302 3929 5544 6640 8093 9503
0859 2470 3978 5751 6961 8286 9586
0959 2539 3999 5808 7059 8312 9634
1132 2542 4012 5895 7082 8361 9642
1138 2688 4178 6000 7120 8647 9668
1195 2830 4276 6044 7167 8753 9919
1247 3002 4468 6066 7361 8870
1338 3123 4789 6068 7392 9016
1363 3129 4977 6097 7595 9110
1645 3305 5139 6165 7640 9132
1653 3355 5241 6325 7708 9215

DAY - VISHNU SERIES Dr No:217
1st Prize Rs.50000/- 743249
2nd Prize Rs.7000/- 37711
3rd Prize Rs.3500/-
08458 17613 18423 69062 71051
79611 81202 84919 90258 96204
4th Prize Rs.200/-
0042 2462 2998 3628 5964 6076 6982
7324 8899 9304
5th Prize Rs.100/-
0146 2200 3091 4330 6126 6724 6999
7636 8456 8642
6th Prize Rs.50/-
0068 1383 2218 3848 4974 6902 8649
0129 1387 2322 3974 5054 6941 8803
0136 1617 2391 3991 5349 7220 8833
0175 1691 2453 4021 5396 7448 9013
0250 1807 2670 4102 5437 7536 9115
0432 1861 2783 4114 5610 7655 9215
0488 1882 2850 4341 5691 7748 9337
0534 1917 2912 4356 5785 7755 9638
0558 1972 2934 4376 6050 7884 9642
0670 1988 3012 4542 6329 8089 9871
0671 2045 3496 4680 6351 8199
0708 2047 3506 4781 6361 8286
1000 2130 3638 4782 6428 8321
1043 2131 3643 4815 6565 8619
1309 2201 3717 4838 6574 8623

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:11/12/23

DAY - SWARNALAXMI SERIES Dr No:217
1st Prize Rs.50000/- 351105
2nd Prize Rs.7000/- 73892
3rd Prize Rs.3500/-
16375 16890 27487 27768 49589
51975 62632 73246 84559 95733
4th Prize Rs.200/-
0551 2075 2148 4057 4444 6583 7001
7093 7358 9425
5th Prize Rs.100/-
2685 3210 3411 4079 4614 5927 6124
6243 7483 9535
6th Prize Rs.50/-
0140 2333 3140 4441 5734 7361 8899
0209 2364 3207 4551 5784 7380 8952
0390 2417 3236 4599 6035 7494 9230
0823 2429 3471 4604 6172 7520 9273
0998 2430 3491 4801 6313 7702 9314
1022 2558 3722 4919 6742 7885 9389
1132 2572 3729 5048 6780 7931 9473
1698 2604 3746 5068 6803 7967 9654
1821 2683 3752 5176 6852 8101 9700
1833 2699 3775 5190 6914 8108 9713
1931 2762 3871 5220 6935 8217
1962 2763 3899 5278 7043 8291
2021 3032 3973 5369 7208 8355
2131 3035 4023 5544 7281 8511
2133 3096 4064 5672 7305 8713

DAY - LION SERIES Dr No:76
1st Prize Rs.50000/- 761169
2nd Prize Rs.7000/- 61640
3rd Prize Rs.3500/-
15861 26725 37411 48504 59106
61458 72341 83405 83964 94922
4th Prize Rs.200/-
1447 1719 2009 2822 4079 4511 6085
7729 7950 9891
5th Prize Rs.100/-
0021 2799 6499 6840 6919 7022 8016
8850 9349 9735
6th Prize Rs.50/-
0175 2409 3846 5252 6603 8138 9009
0260 2694 3860 5341 6696 8139 9125
0422 2797 3922 5655 6809 8190 9147
0529 2967 3984 5663 6848 8372 9248
0681 2995 4098 5711 6950 8411 9328
0686 3052 4313 5776 7027 8461 9384
0714 3136 4400 5806 7166 8531 9621
0836 3269 4708 5919 7218 8653 9690
0892 3459 4811 5969 7269 8674 9769
1012 3518 4815 6018 7319 8718 9857
1668 3767 4840 6400 7799 8721
1767 3777 4955 6417 7894 8784
2017 3812 4966 6446 7973 8839
2049 3823 5053 6478 8109 8898
2085 3837 5135 6555 8110 9002



మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఆర్కే రాజీనామా

≫ మనస్తాపానికి గురై ఆర్కే రాజీనామా చేసినట్లు సమాచారం. అయితే రాజీనామా అనంతరం ఆర్కే మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పదవికి, వైకాంగ్రెస్ పార్టీకి తాను రాజీనామా చేసానన్నారు. స్పీకరు కార్యాలయంలో ఆ లేఖను అందజేసానని తెలిపారు.దీన్ని ఆమోదించాలని స్పీకర్‌కు కోరినట్లు తెలిపారు. త్వరలోనే తన రాజీనామాకు గల కారణాలను తెలియజేస్తానన్నారు. 1995 నుంచి రాజకీయాల్లో ఉన్నానన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో వైఎస్సార్ కోసం పనిచేసానన్నారు. 2004లో కాంగ్రెస్ నుంచి సత్తుపల్లి సీటు ఆశించానన్నారు,కాంగ్రెస్ అధిష్టానం ఇవ్వలేదన్నారు.2009లో పెదకూరపాడు సీటు ఆశించాను.అది దక్కలేదన్నారు.రెండుసార్లు సీటు రాకపోయినా కాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు. ఇప్పటి వరకు ఇసిఎం జగన్, వైకాంగ్రెస్ కోసం పనిచేసానన్నారు.కేవలం వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేసినట్లు ఆర్కే వెల్లడించారు

**ఆర్కే రాజీనామా లేఖను ఇంకా చూడలేదు: స్పీకరు తమ్మినేని**

ఆళ్ళ రామకృష్ణారెడ్డి శాసనసభ్యత్వానికి చేసిన రాజీనామా తమ కార్యాలయానికి చేరిందని శాసన సభా స్పీకరు తమ్మినేని సీతారామ్ తెలిపారు. ఆయన అంశాన్ని పరిశీలించాల్సి ఉందన్నారు. ఆయనతో వ్యక్తిగతంగాను మాట్లాడాల్సి ఉందన్నారు. ఆపై రాజీనామా లేఖ సరైన ఫార్మట్‌ల ఉందా?లేదా! అన్నది పరిశీలించాలన్నారు.ఆ తరువాతనే నిర్ణయం తీసుకుంటామని స్పీకరు తెలిపారు.అసంతృప్తితో ఆర్కే రాజీనామా చేసారన్న విషయాన్ని ఆయన ఖండించారు.ఆయన అసంతృప్తితో ఉంటే ఎందుకు సిఎం జగన్‌తో సన్నిహితంగా ఉంటారన్నారు.

# ప్రతిధ్వనించే తీర్పు

≫ హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రజల ఐక్యత, ఆశలు, పురోగతిని ప్రతిధ్వనించే చారిత్రక తీర్పు అని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దుపై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకం. 2019 ఆగస్టు 5న భారత పార్లమెంట్ తీసుకున్న నిర్ణయాన్ని కోర్టు రాజ్యాంగబద్ధంగా సమర్థించింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ సోదర సోదరీమణుల ఆశలు, ఐక్యత, పురోగతిని ప్రతిధ్వనించే ప్రకటన ఇది. భారతీయులుగా మనమెంతో గర్వపడే ఐక్యతను కోర్టు మరోసారి బలపరిచింది. జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ ప్రజల కలలను నెరవేర్చేందుకు మేం నిబద్ధతతో ఉన్నాం. ఆర్టికల్ 370తో నష్టపోయిన వారందరికీ అభివృద్ధి ఫలాలను అందిస్తాం. ఈ రోజు తీర్పు కేవలం చట్టపరమైనది మాత్రమే కాదు. రానున్న తరాలకు ఇదో ఆశాకిరణం. ఉజ్వల భవిష్యత్తుకు వాగ్దానం. బలమైన ఐక్యభారతాన్ని నిర్మించాలనే మన సంకల్పానికి నిదర్శనం అని మోడీ ఆనందం వ్యక్తం చేశారు.

ఆర్టికల్ 370 రద్దు పూర్తిగా రాజ్యాంగబద్ధమేనని సుప్రీంకోర్టు తీర్పు స్పష్టం చేసింది. ఆర్టికల్ 370 రద్దు తర్వాత పేదలు, అణగారిన వర్గాల హక్కులను పునరుద్ధరించగలిగాం. వేర్పాటువాదం, రాళ్లు రువ్వే ఘటనలు ఇక గతమే.దేశ ఐక్యత, సమగ్రత నేడు మరింత బలపడిందని కేంద్ర హోంమంత్రి మిత్‌షా అన్నారు.

# దేవన్‌రెడ్డి కూడా రాజీనామా

≫ నేత, సినీహీరో పవన్ కల్యాణ్‌ను భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర రాజకీయాలనే తిరగరాసిన నేతగా ఎమ్మెల్యే నాగిరెడ్డి గుర్తింపు పొందారు. వాస్తవానికి నాగిరెడ్డికి మంత్రి పదవి కూడా ఇస్తారని అప్పట్లో పెద్ద టాక్. మంత్రిపదవి ఇవ్వకపోయినా పార్టీకి విధేయులుగా తిప్పల కుటుంబం ప్రస్థానం నడుస్తుంది.అటువంటి చరిత్ర, రాజకీయ అనుభవం గల్గిన ఎమ్మెల్యే తనయుడు రానున్న ఎన్నికలలో గెలుపు గుర్రం అయిన తిప్పల దేవన్‌రెడ్డిని చేజార్చుకోవడంతో పార్టీకి పెద్ద షాక్ తగిలినట్లయింది.

# వైకుంఠద్వార దర్శనం

≫ టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం కార్యాచరణ రూపొందించారు. ఇప్పటికే తిరుమల ఆలయం పరిసరాల్లో శుభ్రంచేసి గేట్లను ముస్తాబు చేస్తు న్నారు. వైకుంఠద్వార దర్శనాలను ఈ ఏడాది కూడా ప్రముఖులకు హారతి లేని లఘు దర్శనం అమలుచేసి తదనంతరం భక్తులకు మహాలఘు దర్శనం చేయించేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో సామాన్యభక్తులకు పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనం 2.25లక్షలు టిక్కెట్లు, శ్రీవాణి విఐపి బ్రేక్ దర్శనాలను రోజుకు 2వేల టిక్కెట్లు పదిరోజులకు 20వేల టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. భక్తులు శ్రీవాణి ట్రస్ట్‌కు 10వేల రూపాయలువిరాళమిచ్చినా 300 రూపాయలు దర్శన టిక్కెట్లు కొనుగోలుచేయాల్సి ఉంటుంది.

**23న స్వర్ణరథం, 24న చక్రస్నానం:**

పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవి సమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. కాగా 24వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్కరిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్స వం జరిపిస్తారు.

**22నుండి ఆఫ్‌లైన్‌లో టైమ్‌స్లాట్ టోకెన్లు:**

డిసెంబర్ 23వ తేదీ నుండి 2024 జనవరి 1వతేదీ వరకు వైకుంఠద్వారదర్శనం కల్పించేందుకు సామాన్యభక్తులకు వీలుగా తిరుపతి,తిరుమలలో 9కేంద్రాలలో 94 కౌంటర్లలో డిసెంబర్ 22వతేదీ నుండి 10రోజుల వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు రోజుకు 50వేల లెక్కన 4.25లక్షలు విడుదల చేస్తారు.తిరుపతి,తిరుమల పరిసరాల భక్తులతో బాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు ఆధార్‌కార్డుతో క్యూలైన్లలో నిలబడితే టోకెన్లు తీసుకునేలా ఏర్పాట్లు చేశారు.

**ఆ పదిరోజులు సిఫార్సులకు చెక్:**

శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రమైన మోక్షమార్గం వైకుంఠద్వారం తెరచి ఉంచే పదిరోజులు పాటు సిఫార్సు లేఖలు స్వీకరించడం లేదని టిటిడి ప్రకటించింది. తదనుగుణంగా సామాన్యభక్తులకు టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నారు. అంతేగాక టిక్కెట్,టోకెన్లు లేని భక్తులను ఆలయంలోపలకు అనుమతించరు.

# మళ్లీ 'అన్న క్యాంటిన్లు'!

≫ అవకాశం కల్పించాలని సీనియర్ ఆర్‌ఎంపీలకు జీవిత భీమా, ఆరోగ్య భీమా, పెన్షన్ సదుపాయం కల్పించాలని, కరోనా సమయంలో మృతిచెందిన ఆర్‌ఎంపిల కుటుంబాలకు పరిహారం ఇప్పించాలని కోరారు. లోకేష్ స్పందిస్తూ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వైద్య, ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసిందని కరోనా సమయంలో ఆర్‌ఎంపీ వైద్యులు సేవలందిస్తూ చనిపోవడం బాధాకరమని టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యేక మెడికల్ బోర్డు ఏర్పాటు చేసి ఆర్‌ఎంపిలను కమ్యూనిటీ మెడిక్స్‌గా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని వైద్య, నిపుణులు ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్స్‌గా తీసుకునే అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

**యువనేత లోకేష్‌కు విద్యార్థుల అపూర్వ స్వాగతం**

తుని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద యువనేత లోకేష్‌కు వందలాది మంది విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. యువనేతకు సంఘీభావం తెలియజేస్తూ ... సెల్ఫీ కోసం విద్యార్థినీ విద్యార్థులు పోటీపడ్డారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యువనేత లోకేష్ అడిగి తెల్సుకున్నారు. మా ప్రాంతంలో పరిశ్రమలు స్థాపించి ఇక్కడే ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు కోరారు. చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాబోయే ప్రజాస్వామ్యం పరిశ్రమల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని చెప్పిన యువనేత టిడిపి- జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఉద్యోగాల కోసం పొరుగు రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి న అవసరం ఉండదని లోకేష్ భరోసా ఇచ్చారు.

## వారం - వర్జ్యం

12-12-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
అమావాస్య తె.5.01, అనూరాధ ఉ.11.56,
వ.సా.5.20-6.53, దు.ఉ.8.40-9.25,
2) రా.10.43-12.39
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** నిష్ణాతుల నుండి సలహాలను తీసుకుంటారు. ప్రకటనలు లాభిస్తాయి.

**వృషభం:** విద్యా, వైద్యరంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అధిక ధన వ్యయం చేస్తారు.

**మిథునం:** మీ శక్తి సామర్థ్యాలకు తగినటువంటి అవకాశాలు కలిసి వస్తాయి. విందు, వినోదాలు.

**కర్కాటకం:** నూతనమైన ఫైనాన్షియల్ స్కీమ్స్‌లో సభ్యత్వాన్ని తీసుకుంటారు. దైవదర్శనం.

**సింహం:** మనస్సులోని భావాలను మిత్ర వర్గంతో పంచుకుంటారు. గృహాలంకరణకు ప్రాముఖ్యతనిస్తారు.

**కన్య:** భూమి, గృహసంబంధమైన విషయాలు సానుకూల పడతాయి. వ్యాపార దక్షతను కనబరుస్తారు.

**తుల:** ఖర్చులు అధికంగా ఉంటాయి. వ్యాపార విస్తరణకు సమాయత్తమవుతారు.

**వృశ్చికం:** మీ ఆలోచనలు చురుగ్గా సాగుతాయి. సంగీత, సాహిత్యాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభవార్తలను అందుకుంటారు. రాజకీయ పరపతిని పెంచుకుంటారు.

**మకరం:** ఇతర భాషలలో ప్రావీణ్యతను సాధించాలని నిర్ణయించుకుంటారు.

**కుంభం:** నూతన ఉద్యోగ ప్రయత్నాలలో సానుకూల ఫలితాలు సాధిస్తారు. వస్తు లాభం.

**మీనం:** అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించడంలో సఫలమవుతారు. ధనలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విజయనగరం జిల్లాలో 18న ముగియనున్న లోకేష్ పాదయాత్ర

### 20న బహిరంగ సభ

### పాల్గొననున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్, బాలకృష్ణ

**విజయనగరం,డిసెంబర్11 ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయనగరం జిల్లాలో ముగియనుందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు చెప్పారు. ఈనెల 18వ తేదీన పాదయాత్ర ముగియనుందని, ఒక రోజు విరామం తర్వాత ఈనెల 20వ తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. లోకేష్ పాదయాత్ర ముగింపు సందర్భంగా నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లకు సంబంధించి భోగాపురం మండలంలోని పోలిపల్లిలో ఆయన ఈరోజు లాంఛనంగా భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర ముగింపు, అనంతరం నిర్వహించే బహిరంగ సభకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. సోమవారం ఉత్తరాంధ్రాలో ప్రవేశించిన లోకేష్ పాదయాత్ర ఈనెల 18వ తేదీతో ముగుస్తుందన్నారు. నిజానికి పాదయాత్ర శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో ముగియాల్సి ఉందని, అయితే సమయాభావం వల్ల విజయనగరం జిల్లా భోగాపురంలో ముగించాల్సి వస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని యువతీ యువకులను మోసం చేసి, దగా చేసి జగన్ అధికారంలోకి వచ్చారని దుయ్యబట్టారు. ప్రతీ ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ ఇస్తానన్న జగన్ మాటలు నమ్మిన యువత ఆశలన్నీ జగన్ అడియాశలు చేశారని విమర్శించారు. ఈ తరుణంలో యువతలో స్ఫూర్తినిచ్చేందుకు లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర చేపట్టారన్నారు. యువగళం ప్రారంభించిన తొలి రోజుల్లో పాదయాత్రను వైసీపీ హేళన చేసిందని, అయితే ప్రజల నుంచి లభించిన అనూహ్యమైన స్పందన చూసి అడుగడుగునా ఆటంకాలు సృష్టించిందని, అనేక ఇబ్బందులు పెట్టిందని అచ్చెన్నాయుడు విమర్శించారు. యువగళం పాదయాత్రలో లోకేష్ ఆచరణ సాధ్యమైన హామీలనే ఇస్తూ అన్ని వర్గాల వారికీ భరోసా కల్పించారన్నారు. ఇది చూడలేక వైసీపీ ప్రభుత్వం తమ పార్టీ అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టించిందని ఆరోపించారు. తదనుగుణంగా లోకేష్ పాదయాత్రకు బ్రేక్ పడిందన్నారు. యువగళం ముగింపు సభ విశాఖలోని ఏయూ ప్రాంగణంలో నిర్వహిద్దామని తొలుత నిర్ణయించామని, ఇందుకు ఏయూ ఉన్నతాధికారులు కూడా సానుకూలంగానే స్పందించారని చెప్పారు. కానీ ఆ తర్వాత ఉన్నత స్థాయిలో వత్తిడులు రావడంతో ఆర్గానిక్ డే పేరిట ఏయూలో సభ నిర్వహించేందుకు అనుమతి నిరాకరించారని, ఇలాంటిది ఇంతకు మునుపెన్నడూ లేదని ఆయన ఆక్షేపించారు. ఈ నేపథ్యంలో విజయనగరం జిల్లా భోగాపురం మండలంలోని పోలిపల్లి గ్రామంలో ఈనెల 20 వ తేదీన సుమారు ఐదు లక్షల మందితో లోకేష్ యువగళం పాదయాత్ర ముగింపు సభ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సభలో చంద్రబాబు నాయుడుతో పాటు జనసేనాని పవన్ కళ్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పాల్గొంటారని చెప్పారు. ఈ సభకు సంబంధించి బస్సులు ఇవ్వాలని ఇప్పటికే ఆర్టీసీ అధికారులను కోరామని, ఒకవేళ ఇప్పటికే వెంటిలేటర్ మీదున్న వైసీపీ ప్రభుత్వం చెప్పిన మాటలు విని నిరాకరిస్తే మాత్రం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అచ్చెన్నాయుడు ఈ సందర్భంగా హెచ్చరించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, కిమిడి కళా వెంకటరావుతో పాటు పార్టీ నాయకులు బండారు సత్యనారాయణ మూర్తి, కోండ్రు మురళి, కిమిడి నాగార్జున తదితరులు కూడా పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.



సోమవారం పోలేపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అచ్చెన్నాయుడు

**అమరావతి: సలహా కమిటీ:** సీనియర్ నేతలు యనమల రామ కృష్ణుడు, అశోకగజపతిరాజు, అయ్యన్న పాత్రుడు, కళా వెంకట్రావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, కావలి ప్రతిభా భారవతి ఉన్నారు. సమ న్వయ కమిటీలో కింజరాపు అచ్చెన్నాయుడు, దామర్ల సత్య, రవికుమార్, మంతెన సత్యనా రాయణ రాజు, రాంగో పాల్‌రెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ ఉన్నారు. మీడియా కమిటీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడి జనార్ధన్, బివి వెంకట్రా యుడు, ఆలూరి రమేష్, సభా ప్రాంగణ కమిటీలో నిమ్మకాయల చినరాజప్ప, పల్లా శ్రీనివాసరావు, బండారుసత్యనారాయణ, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ, గణబాబు, భరత్, కూన రవికుమార్, ఫుడ్ అండ్ వాటర్ కమిటీలో అయ్యన్నపాత్రుడు, దేవినేని ఉమ, పీలా గోవింద్, కెఎస్ఎన్ఎస్ రాజు, జ్యోతుల నెహ్రూ, వసతి కమిటీలో గంటా శ్రీనివాసరావు, బుద్దా వెంకన్న, దీపక్‌రెడ్డి, గండి బాబ్జి, వీరంకి గురుమూర్తి, వాసు , పార్కింగ్ కమిటీలో రామరాజు (ఉండి ఎమ్మెల్యే), చిం తమనేని ప్రభాకర్, వెలగపూడి రామకృష్ణ, నజీర్, వేదిక నిర్వహణ కమిటీలో నిమ్మల రామానాయుడు, దీపక్‌రెడ్డి, రవినాయుడు, వలంటీర్స్ కోఆర్డినేషన్ కమిటీలో గణబాబు, రాంగోపాల్‌రెడ్డి, ప్రణవ్ గోపాల్, బ్రహ్మం చౌదరి, రవాణా కమిటీలో ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్సీ వేసాద చిరంజీవి, ఆర్థిక వనరుల కమిటీలో అనగాని సత్యప్రసాద్, ప్రత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డి, మెటీరియల్ కమిటీలో శ్రీకాంత్ (పార్టీ కార్యాలయం), మలిశెట్టి వెంకటేశ్వర్లు, విశాఖ బ్రాండింగ్ కమిటీలో వెలగపూడి రామకృష్ణ, గణబాబు, గండి బాబ్జీ, మాస్టర్ ఆఫ్ సెర్మనీలో కింజరాపు అచ్చెన్నాయుడు, పయ్యా వుల కేశవ్, ఎంఎస్ రాజును పార్టీ అధిష్ఠానం నియమించింది.

# నార్మల్ రూట్‌లోనే హంపీ ఎక్స్‌ప్రెస్

**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 11 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండే హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఇకపై నార్మల్ రూట్ లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతీ రైల్వే, బెంగుళూరు డివిజన్ పరిధిలోని సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి)-బాసంపల్లే రైల్వే స్టేషన్ల మధ్య జరుగుతున్న రైల్వే భద్రతా పరమైన పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే అనేక రైళ్లను రైల్వే శాఖ ఈ నెల 08 శుక్రవారం నుంచి 2024 ఫిబ్రవరి 08 వరకు రద్దు చేయడంతోపాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా, ఇంకొన్ని రైళ్లను దారిమళ్లించి నడుపుతున్న విషయం పాఠకులకు విధితమే. ఇందులో భాగంగా, హుబ్లీ-హైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను కూడా రెండు మాసాలపాటు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలతోపాటు, రైల్వే యంత్రాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోనే అవకాశాలున్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని అంశాలను పరిశీలించిన నైరుతీ రైల్వే అధికార యంత్రాంగం హంపీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను జనరల్ రూటులోనే నడపాలని రైల్వే వర్గాలు ఎట్టకేలకు నిర్ణయం తీసుకున్నారు. ఈ నేపథ్యంలో హుబ్లీ-మైసూర్-హుబ్లీ మధ్య తిరిగే నెంబర్ 16591/92 హంపి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను యధావిధిగా నార్మల్ రూట్‌లోనే నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు వెల్లడించాయి.



# టిడిపి జాతీయ కార్యాలయంలో 'యువగళం' విజయోత్సవం



లోకేష్ 'యువగళం' 3వేల కి.మీ పాదయాత్ర విజయోత్సవ వేడుకలో పార్టీసీనియర్ నేతలు

**అమరావతి, డిసెంబర్ 11,ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధికార ప్రతినిధి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్ర సోమవారం 3వేల కిలోమీటర్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఇక్కడి పార్టీ జాతీయ కార్యాయంలో విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ శ్రవణ్ కిలారు ఆధ్వర్యంలో భారీకేక్‌ను కట్ చేసి వేడుక జరిపారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, మండలి మాజీ చైర్మన్ షరీఫ్, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి, మీడియా కోఆర్డినే టర్ దారపనేని నరేంద్ర, పార్టీనాయకులు బొద్దు లూరి వెంకటేశ్వరరావు, కట్ట జనార్ధన్, పంతగాని నరసింహ ప్రసాద్, దారు నాయక్, పాతర్ల రమేష్, హాసన్‌రావు, దేవినేని శంర్ నాయుడు, తెలుగు యువత సభ్యులు గద్దిసుశీల్ ,పెద్ది శరత్, బండి సాయి, కందెల శివరామ్, వర్ధన్, బసవయ్య, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మనోహార్ అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు



**అమరావతి, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహార్‌తోపాటు జనసేన నాయకులను విశాఖలో అరెస్టు చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. విశాఖలో అత్యంత రద్దీగా ఉండే టైకూన్ జంక్షన్‌ను వైకాపా నేతలు స్వప్రయోజనాల కోసం మూసేసి ప్రజలను ఇబ్బంది పెట్టటం దుర్మార్గం అని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న ప్రతిపక్ష నేతలపై పోలీసులు దౌర్జన్యం చేయటం సరికాదన్నారు. వైకాపా నేతల ఆస్తులకు వాస్తుదోషం ఉందంటూ ప్రజా రహదారిని మూసివేయటం వైకాపా అరాచకాలకు అద్దం పడుతోందన్నారు. నాలుగున్నరేళ్లలో కొత్తగా ఒక్కరహదారి నిర్మించకుండా ఉన్న రహదారులను వాస్తు పేరుతో మూసేస్తారా? అని ప్రశించారు. కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా దారిమళ్లించి అక్రమాలకు పాల్పడతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో అసలు రూల్ ఆఫ్ లా' అమలవు తుందా? అని ప్రశ్నించారు. ప్రజాప్రయోజనాల కోసం ఉపాయోగించాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని, వెంటనే టైకూన్ జంక్షన్‌ను తెరిచి రహదారిని పునరుద్ధరించాలని, అరెస్టు చేసిన జనసేన నేతలను వెంటనే విడిచిపెట్టాలని టిడిపి డిమాండ్ చేస్తోందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

**మనోహార్ అరెస్టును ఖండిస్తున్నాం: లోకేష్**

ప్రజాసమస్యలపై శాంతియుతంగా విశాఖలో నిరసన తెలుపుతున్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహార్, జనసేన నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. నిరసన తెలిపే హక్కు కూడ లేకుండా చేసిన నియంత పాలనకు చరమగీతం పాడుదామని ఆయన పిలుపునిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డివిజన్ 11 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రంలోని శబరిమలైలో వెలసిన శ్రీ అయ్యప్ప స్వాముల వారి దర్శనార్థం తెలుగు రాష్ట్రాల నుంచి భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ మరికొన్ని ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**కాచిగూడ-కొల్లాం-కాచిగూడ ప్రత్యేక రైళ్లు :** కాచిగూడ నుంచి కొల్లాం వ ఎళ్లే నెంబర్ 07109 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లోప్రతి సోమవారం రాత్రి 11:45 గంటలకు కాచిగూడ నుంచి బయల్దేరి, బుధవారం త ఎల్లవారుజామున 5:30 గంటలకు కొల్లాం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి కాచిగూడకు బయల్దేరే నెంబర్ 07110 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 20, 27, జనవరి 03, 10, 17 తేదీల్లో ప్రతి బుధవారం ఉదయం 10:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, గురువారం మధ్యాహ్నం 03 :45 గంటలకు కాచిగడ చేరుకుంటుంది. మార్గ మద్యంలో ఈ రైళ్లు ఉందానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి రోడ్, శ్రీరాం నగర్, గద్వాల, కర్నూలు, డోన్, గుత్తి, తాడిపర్తఇ, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, పాకాల, చిత్తూరు, కాట్పాడి, జోలార్ పేట్, సేలం, ఈరోడ్, తిరుప్పూర్, పోదనూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం టౌన్, కొట్టయాం, చెంగనశేరి, తిరువళ్ల, చెంగనూరు, మవళికెర, కన్యాకులం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# లాండ్ టైట్లింగ్ చట్టంపై హైకోర్టులో సవాల్ చేస్తాం

### బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు

**విజయవాడ,డిసెంబరు 11,ప్రభాతవార్త:** ప్రభుత్వం ఈ మధ్య ప్రవేశపెట్టిన ఎపి లాండ్ టైట్లింగ్ చట్టం చెల్లుబాటుపై హైకోర్టులో రిట్ పిటీషన్‌ను దాఖలుచేస్తామని రాష్ట్రబార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు తెలిపారు. ఈ చట్టం గురించి సుదీర్ఘంగా బార్ కౌన్సిల్‌లో చర్చించామని, ఇది ప్రజా ప్రయోజనాలకు ప్రత్యేకించి పేద, ఆర్థికంగా బలహీన వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉందన్నారు. కాబట్టి దానిని రద్దుచేయడానికి చర్యలు తీసుకోవాలని సిఎంకు విజ్ఞప్తి చేయాలని బార్ కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించిందని ఆయన తెలిపారు. ఇదేఅంశంపై న్యాయవాదులు తమ విధులను బహిష్కరిస్తున్నట్లు తెలియవచ్చిందని, విధులను బహిష్కరించకుండా ప్రత్యామ్నాయమార్గాలలో తెలియ చేయాలని ఆయనఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# పడవల ద్వారా గట్టుకు చేరుతున్న వరి

### వరి చేలల్లోనే పడవలు

### వర్షం లేకపోయినా తగ్గని నీరు

### మళ్లీ తుఫాను ముప్పుతో ఆందోళన

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ:** కాయకష్టం చేసి అప్పులు తెచ్చి పండించిన వరి మిచౌంగ్ తుఫానుతో నీట మునిగింది. తుఫాను వెళ్ళాక వర్షం తగ్గిపోయింది. గత నాలుగు రోజుల నుండి వర్షం లేదు. కానీ చేలల్లో నీరు మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పల్లాలు మెరకలు అనే తేడా లేకుండా వరి చేలపై నీరు అలాగే నిలిచి వుంది. తుఫానుకు నేలకు వరిగిన వరి దాదాపు అన్నీ చోట్ల మొక్కలు వచ్చింది. దీంతో రైతులు వాటిని వదులుకున్నారు. మరో వైపు దాళ్వా ఆకు కోసం వేసిన నారుమడులు నామరూపాల్లేకుండా పోయాయి. నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి, ఆచంట, పెనుగొండ, పోడూరు, వీరవాసరం మండలాల్లో అత్యధికంగా వరికి చేటుకల్గింది. మిగతా మండలాల్లో నష్టం పాక్షికంగా వుంది. మునిగిన చేలల్లో నుండి వరిని కోసి పడవల్లో తెచ్చుకుంటున్నారు అది కూడా కుళ్ళిపోకుండా కనీసం 50 శాతం చేలల్లో రైతులు కుటుంబ సభ్యులతో వెళ్ళి సొంతంగా కోత కోసుకుని వరిని గట్టుకు తెచ్చుకుని రోడ్డు పొడవున ఆరబెట్టుకుంటున్నారు. నరసాపురం, పాలకొల్లు, భీమవరం, పోడూరు, ఆచంట మండలాల్లో ఈ దృశ్యాలు ఎక్కువగా కనబడుతున్నాయి. రంగుమారిన మొక్కలు వచ్చిన ధాన్యాన్ని కొంటామని తేమ శాతాన్నీ పరిగణలోకి తీసుకోమని ప్రభుత్వ అధికారులు నేతలు చెబుతున్నా అది క్షేత్ర స్థాయిలో అమలు జరుగుటలేదని రైతులు ఆలోచిస్తున్నారు. తుఫాను నాలుగు రోజులు ముమ్మరంగా వరి క్షేత్రాలలో తిరిగిన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆ తర్వాత మొఖం చాటేసారు. తిరిగి అధికారులు ఆడుదాం ఆంధ్రా, జగనన్నకు చెబుదాం కార్యక్రమాలకు నిమగ్న మైపోయారు. రైతుల కష్టాలను పట్టించుకోవడం లేదు. ఇంతవరకు గ్రామాల్లో నష్టపోయిన రైతుల లెక్కలను నమోదు చేయలేదు. ఈ పరిస్థితిపై పూర్తిగా నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగు మారిన ధాన్యానికి సంచులు ఇవ్వాలని మొక్క వచ్చిన తడిచిన ధాన్యాన్ని ఏ రేటుకు కొనేది. ఏ ప్రాంత రైతులు ఏ మిల్లుకు తరలించాలి అనేది ఏరియా వారిగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. రైతుల పరిస్థితులపై సర్వే జరిపి ఎకరాకు ఏ మేరకు సహాయం అందించేది వెంటనే ప్రకటించాలని కోరుతున్నారు. ఈ నెలలో రెండో తుఫాను మీదపడేలోగా ధాన్యం ఏ పరిస్థితులో వున్నా ముందుగా మిల్లుల్లో దించుకుని రశీదులు ఇచ్చేలా చూడాలని కోరుతున్నారు.



సరిపల్లిలో పడవలో నుండి కోసిన వరిని దించుతున్న రైతులు, రంగు మారిన ధాన్యాన్ని వబ్బిడి చేస్తున్న రైతు

# తెలుగు రాష్ట్రాల్లో కార్తీక శోభ: నదుల్లో పుణ్యస్నానాలు..శివాలయాల్లో ప్రత్యేక పూజలు

**నందిగామ, డిసెంబరు11 ప్రభాతవార్త ప్రతినిధి :** కార్తీక మాసం చివరి సోమవారం కావడంతో వేకువ జామునే శైవాలయాలు, నదీ తీరాలు దీప శోభతో వెల్లివిరి సాయి. దాదాపు అన్నిన ప్రముఖ పుణ్య క్షేత్రాల్లోని శివాలయాలు కిటకిలాడాయి. వేకువ జాము నుంచే గోదావరి, కృష్ణా నదుల్లో పుణ్య స్నానాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరం, విజయవాడ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, తదితర ప్రాంతాల్లో భక్తుల రద్దీ నెల కొంది. నదుల్లో పుణ్యస్నానాల అనంతరం మహిళలు దీపాలు వెలిగించి పూజలు నిర్వహించారు. రాజమహేంద్రవరంలో పుష్కరఘాట్, కోటిలింగాలఘాట్‌కు వేకువజాము నుంచే భక్తులు తరలి వచ్చి శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఇక కృష్ణానదిలో అయితే నది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాలనుంచి విజయవాడ వరకు దాదాపు మూడు, నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉండే పర వ్వతశ్రేణులపై వెంచేసియున్న ప్రాచీన శివాలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. గుడిమెట్ల, రామన్నపేట, కాసరబాదా, ముక్త్యాల్లో శివాలయాల్లో భక్తులు నదుల్లో పుణ్యస్నానాల అనంతరం ప్రత్యేక పూజల చేసారు. ఇక ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలన్నింటిలోను మహిళా భక్తులు వేకువ జామునే ఆలయానికి తరలివెళ్ళి ఆయా ఆలయాల ప్రాంగణాల్లో దీపారాధనలు చేసారు. పలు జిల్లాల్లోని పట్టణాల్లోని శైవాలయాల్లో జ్వాలతోరణం, కోటి లింగార్చాన కార్యక్రమాలు నిర్వహించారు. పలు పట్ట ణాలు, నగరాల్లో అద్భుతంగా లక్షదీపార్చన



# తిరుమల సమాచారం



## భక్తిమార్గంతోనే ముక్తి: విద్యాదీశ తీర్థస్వామి

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం భగవంతుని నామస్మరణ చేయడంతోనే ప్రజలు ముక్తికి చేరువవుతారని ఉడిపి పాలిమర్ మఠం మఠాధిపతి విద్యాదీశ తీర్థస్వామి తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం విద్యాదీశతీర్థస్వామి శిష్యులతో కలసి దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన స్వామివారికి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఇఒ ధర్మారెడ్డి ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## భక్తులసేవలో తరించండి

### అసౌకర్యం లేకుండా స్వామిదర్శనం చేయించాలి

### చెన్నై ఎల్ఎసి సభ్యుడు రాధాకృష్ణకు ఛైర్మన్ భూమన హితవు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నైనగరంలోని శ్రీవేంకటేశ్వర స్వామిఆలయంలో భక్తులకు స్వామివారి దర్శనం సంతృప్తికరంగా చేయించాలని, భక్తుల సేవలో స్థానిక సలహామండలి సేవలందించాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హితవు చేశారు. చెన్నై స్థానిక ఆలయ సలహామండలి సభ్యుడిగా నియమితులైన రాధాకృష్ణ సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. ఇక్కడ ఛైర్మన్ నివాసంలో నియామకపత్రం అందుకున్నారు.



## 17నుండి పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పారాయణం

### సుప్రభాతసేవ రద్దు

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజూ తెల్లవారుజామున వైఖానస ఆగమోక్తంగా నిద్రనుండి మేల్కొలిపేందుకు నిర్వహించే సుప్రభాతసేవ ధనుర్మాసం ఆరంభంతో రద్దవుతుంది. సుప్రభాతం స్థానంలో పవిత్రమైన ధనుర్మాసంలో గోదాదేవి తిరుప్పావై పాశురాళ్ళ ప్రవచనంతో ఆలయ అర్చకులు, జీయంగార్లు మేల్కొలపడం ఆనవాయితీ. ఈనెల 16వతేదీ వరకు వెంకన్న ఆలయంలో సుప్రభాతసేవ నిర్వహిస్తారు. 17వతేదీ నుండి ధనుర్మాసం ఆరంభం కానుండటంతో తిరుప్పావై ప్రవచనాలు చేయనున్నారు. నెలరోజులపాటు రోజుకో తిరుప్పావై ప్రవచనంతో స్వామివారిని మేల్కొలపనున్నారు. ఉదయం గంటల నుండి 8గంటల వరకు తిరుప్పావై పాశురాలను పారాయణం చేస్తారు. 2024 జనవరి 14వరకు తిరుమలేశుని ఆలయంలో తిరుప్పావై ప్రవచనాలు పారాయణం చేస్తారు. తిరుమలలోని పెద్దజీయంగారి మఠంలో తిరుప్పావై పాశురాల పారాయణం నిర్వహించి, భక్తులందరూ పఠించేలా ఎస్వీబిసిలో ప్రత్యక్షప్రసారం చేస్తారు.



## భక్తులకు నాణ్యమైన లడ్డూలు

### టిటిడి దిట్టం ప్రకారమే ముడిపదార్థాలు వినియోగం

**తిరుమల,డిసెంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** కోట్లాదిమంది భక్తుల ఇష్టదైవమ్ కొండల రాయుడు దర్శనం తరువాత అంతే పవిత్రంగా భావించే లడ్డూప్రసాదాలు నాణ్యతగా, రుచికరంగా తయారీకి తిరుమల తిరుపతి దేవస్థానం దృష్టి సారిస్తోంది. లడ్డూల నాణ్యతపై ఇప్పటికే భక్తుల నుండి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ప్రసాదాల తయారీ పోటులో వైష్ణవ బ్రాహ్మణులు ఎంతో భక్తితో, పవిత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. టిటిడి నిర్ణయించిన దిట్టం ప్రకారమే లడ్డూలు తయారుచేస్తున్నారు.

లడ్డూతయారీలో కీలకమైన బూంది తయారు పోటులో వినియోగిస్తున్న పదార్థాలను తనిఖీ చేస్తున్నారు. కలకండ, ఎండుద్రాక్ష, యాలకులు, జీడిపప్పు వినియోగం దిట్టం ప్రకరామే ఉండేలా పర్యవేక్షిస్తున్నారు. ప్రతిరోజూ 4లక్షల వరకు లడ్డూలు విక్రయాలు జరుగుతున్నాయి. లడ్డూ ప్రసాదాల కోసం భక్తులు నుంచి డిమాండ్ ఏర్పడుతోంది. సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు అవసరమవుతున్నాయి. భక్తుల రద్దీ లక్షమంది పైగాచేరిన రోజుల్లో సరాసరి 80వేలమందికి పైగా 90వేలమంది భక్తులకు స్వామివారి దర్శనం చేయించిన రోజుల్లో ఒక్కో భక్తునికి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం టిటిడి అమలుచేస్తున్న విధానంలో గోవిందుని దర్శనం చేసుకున్న ప్రతి భక్తునికి ఒక ఉచిత లడ్డూ అందిస్తున్నారు. ఇలా రోజుకు సరాసరి 70వేల వరకు లడ్డూలు సరిపోతున్నాయి. ఇక మిగిలిన 3.30లక్షల లడ్డూలనే భక్తులకు విక్రయించాల్సి వస్తోంది. ఇందులో టిటిడి ఉద్యోగులు, విఐపి బ్రేక్ దర్శనాలకు వచ్చే ప్రముఖులు, ఇతరత్రా శాఖల సిబ్బంది కూడా లడ్డూలు అవసరాలకోసం కోనుగోలుచేస్తుంటారు. ఈ నేపథ్యంలో వెంకన్న లడ్డూప్రసాదాలను భక్తులకు కోరినన్ని అందించేందుకు ప్రత్యామ్నాయంపై టిటిడి అధికారులు కూడా దృష్టి పెట్టారు. ప్రతినెలా కోటి లడ్డూలఅమ్మకాలు జరుగు తున్నాయి. తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపాయలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కళ్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 3వేల వరకు ,వడలు 2వేల వరకు తయారుచేస్తున్నారు.

వార్త

ఇతరుల మాటలను శ్రద్ధగా వినేవారు ప్రతిచోటా తమ పలుకుబడిని పెంచుకుంటారు.

-విల్సన్ మైజ్నర్

# అమలుకాని చట్టాలతో అభాసుపాలు!


జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసం ఉంది. అంతేకాదు జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసం కాదు.ప్రజారోగ్యంపై దాడిచేస్తున్న విషజ్వరాలు,గుండె, కేన్సర్, తదితర ప్రాణాంతక జబ్బులతో దేశవ్యాప్తంగా కోట్లాదిమంది అల్లాడుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తుండగా కోట్లాది మంది ఆస్పత్రుల పాలవుతున్నారు. అయితే అందరికీ ఆరోగ్యం అనేది ఇప్పటికీ అందుబాటులోకి రాలేదనే చెప్పొచ్చు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చించినా,వెచ్చిస్తున్నా ఇంకా లక్ష్యానికి కనుచూపుమేరలో కూడా చేరుకోలేదు. మొన్న కరోనా రక్కసి విజృంభణతో దేశంలో కోట్లాదిమంది ఎంతటి ఇబ్బందులకు గురయ్యారో, మనవైద్య ఆరోగ్య వ్యవస్థ డొల్లతనం తేటతెల్లమైంది. ఆ అనుభవాల దృష్టితోనైనా పాలకులు వైద్యరంగానికి అవసరం మేరకు నిధులు కేటాయించడం లేదు. ఇప్పటికీ అవసరం మేరకు సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ అందుబాటులోకి తీసుకురాలేదనేది వాస్తవం.వైద్యం సంగతి దేవుడెరుగు కనీసం వ్యాధులు సోకకుండా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో కూడా పాలకవర్గాలు విఫలమవుతున్నాయి. సాధారణ ప్రజల కన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించేవారు, మద్యం సేవించేవారు ఇలాంటి వ్యాధులకు అధికశాతం గురవుతున్నారని ఎన్నో అధ్యయనాలు వెల్లడించాయి. ముఖ్యంగా మద్యం కంటే ధూమపానంతోనే అధికశాతం ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. కేవలం పొగతాగడం వల్ల యేటా దాదాపు ఎనభై లక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది.పొగతాగేవారే కాదు. వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చినవారు కూడా అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగా మరో ఇరవై లక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. దీనికితోడు పొగాకు, దాని ఉత్పత్తులు ఏ రూపంలో తీసుకున్నా ఊపిరితిత్తుల కేన్సర్ వంటిరోగాలు విజృంభించిపోతున్నాయి. ప్రజల అనారోగ్యానికి కారణమైన ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటి నుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితం అవుతున్నాయి. అలాని పొగాకు ఉత్పత్తుల నిషేధం విషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసే ముందు ఇలాంటి విషయాలు సమగ్రమైన అధ్యయనం చేసి చట్టాలవల్ల ఎవరికి నష్టం? మరెవరికి ఉపయోగం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిశీలించి చట్టం చేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వం ఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు.అసలు ఈచట్టంపై సమగ్ర అధ్యయనం, పరిశీలన అనంతరమే విడుదల చేశారా?అనే విషయంలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.భారతదేశంలోనే కాదు ప్రపంచ వ్యాప్తంగా ధూమపానం సమస్యపెరిగిపోతున్నది.దాదాపు 130కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నట్లు అంచనా. భారతదేశానికి సంబంధించి ఇరవై కోట్ల మందికిపైగా పొగాకుఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలుతాగేవారే ఎక్కువమంది ఉన్నారు.బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై,ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయస్సులోనే ఇది ఆరంభంకావడం ఆందోళన కలిగించే అంశం.ఒక్క భారత్‌లోనే మరోపదేళ్ల నాటికి యేటా ఇరవైఐదు లక్షల మందికి పైగా ఈ వ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.సిగరెట్ పొగలో నాలుగువేల ఐదు వందల ప్రమాదకరమైన విషవాయువులున్నాయని గుర్తించారు.ఇవిఅనేక రోగాలకు కారణాలవుతున్నాయి. వీటన్నింటిని దృష్టిలోఉంచుకొని కేంద్రప్రభుత్వం ఏనాడో పొగాను పారద్రోలేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఆ మేరకు ఆదేశాలు కూడా ఇచ్చింది. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గూర్చి పట్టించుకోలేదు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది.జీవనోపాధి కోల్పోతున్నామనిఅప్పట్లోనే ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. వాస్తవంగా చూసినా బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో,పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేనివాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాదిమంది గిరిజన కుటుంబాలకు బీడీఆకు సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లోఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీవినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురుతిరగడం, బీడీ ఆకుల కాంట్రాక్టర్లు మరికొందరు రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా విరమించుకోవాల్సి వచ్చింది.దీనికితోడు పొగాకుపై ఆధారపడి లక్షలాదిమంది రైతులు సాగుచేస్తున్నారు. ఈ కుటుంబాలను వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. ఇలా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎన్నో కుటుంబాలు ఆధారపడ్డాయి.ముందుగా వారికి ప్రత్యామ్నాయం చూపించాలి. అవేమీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే ప్రయోజనంఉండదు.అమలుచేయలేని,ఆచరణసాధ్యంకానీ చట్టాలుచేస్తే నవ్వులపాలవుతారు.

మానవత్వం విజయం పొందాలంటే, సాత్వికశక్తి అవసరం.



బాబాసాహెబ్

మన అదృష్ట. దురదృష్టాలకు తరచు కారణమయ్యేది మన మాటలు.



సర్.డబ్ల్యు.ర్యాలీ

## ప్రజావాక్కు



### ప్రజాదర్బార్ ప్రారంభం

తెలంగాణ రాష్ట్రంలో ప్రజాదర్బార్ జరపడం శుభపరిణామం.కానీరాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమం నామమాత్రంగా జరుగుతున్నది. ఫిర్యాదులు ఇవ్వడానికి ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం కూడాఉంది. కానీ అధికారులు పట్టించుకోవడం లేదు. నెలలు గడిచినా ఫిర్యాదులు చూడడం లేదు.కావున కొత్తగా వచ్చినప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కారం చూపిస్తే, ప్రజలు ప్రజాదర్బార్‌కి హైదరాబాద్ రావాల్సినపని ఉండదు. ఉదాహరణకు కేంద్ర ప్రభుత్వం 'పిజిపోర్టల్.గవర్నమెంట్.ఇన్'చాలా బాగుంది ఫిర్యాదులు ఇవ్వడానికి, పరిష్కారం కూడా 30 రోజులలో వస్తుంది. ఈ విధంగా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారం డెవలప్ చేయాలి.

-సునీల్ కుర్రే, భూపాలపల్లిజిల్లా

### కేన్సర్ మందుల్లో కూడా కల్తీలేనా!

అనేకరకాల రోగాలతో కార్పొరేట్ వైద్యం చేయించుకునే స్తోమత లేకఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండగా, కొంత మంది మాత్రమే ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను ఉపయోగించుకొని ఒడ్డున పడుతున్నారు. మనిషికి ప్రాణం కన్నా విలువైనది మరేదీఉండదు. ముఖ్యంగా కేన్సర్ బారిన పడిన వ్యక్తులు కేన్సర్‌వ్యాధి వచ్చిందని తెలియగానే మృత్యు ముఖంలోనికి వెళ్లినట్లే ఆందోళన చెందుతున్నారు. ట్రీట్‌మెంట్ భరించలేక కృంగిపోయేవారు ట్రీట్‌మెంట్ చేయించవద్దని బతిమిలాడుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా ధనార్జకోసం మానవత్వాన్ని మరుగుపరచి రాక్షసుల్లా నకిలీ మందులు తయారు చేయడం, వాటిని దళారుల ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశపెట్టడం దారుణం.ఒక్క హైదరాబాద్‌లోనే నాలుగు కోట్ల రూపాయల విలువైన కేన్సర్ డూప్లికేట్ మందులు పట్టుబడితే దేశవ్యా ప్తంగా ఈ దందా ఎంతగా విస్తరించి ఉంటుందో.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### బడులకు ఫ్రీ కరెంట్

తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ చర్యలతో భాగంగా గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఫ్రీగా కరెంట్ ఇవ్వాలని నిర్ణయించడం హర్షణీయం. ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపచేస్తే ఇంకా బాగుంటుంది.

-శాగ శ్రీనివాస్, చిన్న పెండ్యాల, జనగామ జిల్లా

### ఎంపీ బహిష్కరణ

తృణమూల్ ఎంపి మొహువా మొయిత్రీని లోక్‌సభ అనైతిక వర్తనం,ధిక్కారంప్రాతిపదికన బహిష్కరించింది. అధికార పక్షం ఇది తనచర్యకు సరైనశిక్షగా భావిస్తుండగా,ప్రతిపక్షాలు తమపై దాడిగా భావిస్తున్నాయి.అయితే ఈవిషయంలో జరిగిన నేరాని కన్నా శిక్ష మరీకఠినం అనిపిస్తుంది. ఆమె పాల్పడిన లేదా చేసినట్టుఆరోపించబడ్డ పార్లమెంటు నిబంధనల అతిక్రమణలు రెండు.అందులో మొదటిదిపార్లమెంట్ ధిక్కార చర్యలు. రెండోది సభ్యులుగా అనైతికవర్తనం.ప్రశ్నలు సంధించడానికి ఉపయోగించాల్సిన తనవ్యక్తిగత ఖాతాపాస్ వర్డ్ ఇతరుల చేతిలో పెట్టడం. ఆ చర్య ద్వారా లోక్‌సభ గౌరవం కోల్పోయే అవకాశం ఉన్నందున ధిక్కారచర్యగా నేరారోపణ. అలా చేయడం మామూలేనంటూ, అయినా అది ధిక్కారచర్యగా నిబంధనల్లో రాసి లేదన్నది ఆమె వాదన. ఇక రెండోది ఒక కంపెనీ వారి నుండి డబ్బులు తీసుకొని,వారి ప్రత్యర్థి కంపెనీపై లోక్‌సభలో ప్రశ్నలు గుప్పించడం ద్వారా నైతికంగా ప్రవర్తించడం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి

భారతదేశానికిస్వాతంత్య్రంవచ్చి 76సంవత్సరాలు పూర్తి అయినది. వికలాంగుల చట్టం 2016 వచ్చి ఏడు సంవత్సరాలు పూర్తి అయినది. గ్రామపంచాయతీ నుండి పార్ల మెంటు స్థాయి వరకు వికలాంగులు ఓటు వేసే యంత్రాలుగానే మిగిలిపోయారు.కానీ ప్రజాప్రతినిధులుగా ప్రజాసేవ చేసేవారుగా మారడానికిగాను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి. వికలాంగులు శారీరకంగా వివిధ రకాలైన వైకల్యం కలిగి ఉన్నారు. కానీ వివిధ రంగాల్లో ప్రతిభ కృషి పట్టుదల నైపుణ్యం కలిగిన వికలాంగులు కూడా ఉన్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### మనుషులలో మార్పు రావాలి

ఈగోమనిషిని నిలువునా దహించి వేస్తోంది. అహంను, అడ్డుపెట్టుకొని ఎన్నో యుద్ధాలు జరిగాయి. కారణం లేకుండా ఇంకా జరుగుతూనే ఉన్నాయి. ఒక మెట్టుదిగరు, ఒక మెట్టు ఎక్కరు. పంతానికే పెద్దపీట వేస్తూ ముందుకు దూకుతారు. తరువాత పరిణామాలగురించి పట్టించుకోరు. ప్రపంచమంతా వ్యాపించిన ఈగోను మానవుడు అదుపులో పెట్టుకుంటే శాంతికి మారుపేరుగా గుర్తింపు పొందగలడు.

-ఆర్.వెంకటేష్ చరణ్, బెంగళూరు

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# తెలంగాణలో 'మహాలక్ష్మి' సిరులిస్తుందా?

**సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది.**

డి.జె.మోహన్‌రావు

వ్యవసాయ కార్యకలాపాలు క్షీణిస్తున్నందున గ్రామీణ మహిళలకు ఉద్యోగ అవకాశాల కొరత కొనసాగుతోంది. నిరుపేద ప్రజలలో సాధారణమైన కుటుంబంలో ఆర్థికసంక్షోభం ఉంటే మహిళలే మొదట ప్రభావితమవుతారు. తెలంగాణలో మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణం అనేదిచాలా ఉపయుక్తకరమైన ఆలోచన. చాలా మంది అనుకుంటున్నట్లు అది ఓట్లకోసం ప్రవేశపెట్టిన పథకంకాదు. ఈపథకం వలన మహిళల సాధికారత పెరుగుతుంది.ఫేర్-ఫ్రీ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అనేది అమాయక భావన కాదు.దాని అమలుకు సంబంధించి అనేకట్రయల్స్, ప్రయోగాలు నిర్వహించబడ్డాయి. ప్రపంచ దేశాలలో మొట్టమొదటి సారిగా అన్ని ప్రజారవాణాను ఉచితంగాఉపయోగించే విధానాన్ని 29ఫిబ్రవరి2020న లక్సెంబర్గ్ దేశం ప్రవేశపెట్టింది. తరువాత మాల్టా దేశం 1అక్టోబరు 2022న ప్రవేశపెట్టింది. 4,20,000కంటే ఎక్కువమంది జనాభాకలిగిన ఎస్టోనియా దేశ రాజధాని టాలిన్ నగరంలో, అలాగే అనేక మధ్యస్థ జనాభా కలిగిన యూరోపియన్ నగరాలలో, ప్రపంచంలోని అనేక చిన్న పట్టణాలు తమ ప్రజారవాణా నెట్‌వర్క్‌లను జీరో-ఫేర్‌గా మార్చుకున్నాయి. బెల్జియంలోని హాసెల్ట్ నగరంలో 1997లో ఛార్జీలు రద్దు చేయబడ్డాయి.అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో 14గ్రామీణ రవాణా వ్యవస్థలు 2020 సంవత్సరంలో శాశ్వతంగా జీరో-ఫేర్ విధానాన్ని అవలంభిస్తున్నాయి. ఇక్కడ సెప్టెంబర్ 2022 నుండి చాలా లోకల్, అంతరనగర రవాణా వ్యవస్థలలో 18యేళ్ల లేదాఅంతకంటే తక్కువ వయస్సుగల ప్రయాణీకులకు ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించబడింది. ఇక మనదేశంలో చూస్తే మహిళలకు ఉచితబస్సుప్రయాణాలకోసం పథకాన్ని 3జూన్ 2019న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రారంభించారు. దీని కింద ప్రభుత్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బస్సులలో మహిళలకు ఉచితప్రయాణాన్ని అమలుచేసింది. 2021న తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా బేసిక్ ఫేర్ ప్రభుత్వబస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రకటించారు. కర్ణాటక రాష్ట్రంలో (నాన్ ఎ.సి ప్రభుత్వ బస్సుల్లో) విద్యార్థులు, మహిళలతోపాటు ట్రాన్స్జెండర్‌లకు ఉచిత బస్సుప్రయాణాన్ని అందించేశక్తి అని పిలువబడే పథకం జూన్ 11,2023న ప్రారంభించబడింది.ఈ ప్రకటనను మహిళా జనాభాలోని విస్తారమైనవర్గాలు సంతోషంతో స్వాగతించాయి.దీనివలన అనేక ఉపయోగాలున్నాయి. వ్యక్తిగత వాహనాలు లేని మహిళలు,తక్కువ సామాజిక, ఆర్థిక నేపథ్యాలకు చెందిన మహిళలు ఎక్కువగా వారి నివాసానికి దగ్గరగా ఉన్న ప్రదేశాలలో ఉద్యోగాలు చేయవలసి వస్తుంది. ఇదివారికి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాల సంఖ్య పరిమితం చేస్తుంది.ఛార్జీల రహితబస్సు ప్రయాణాన్ని అందించడం వల్ల మహిళలుఇంటికి దూరంగా ఉన్న ఉద్యోగాలను కూడా చేసేందుకు వీలు కల్పిస్తుంది. శ్రామికశక్తి భాగస్వామ్యాన్ని మెరుగుపరుస్తుంది. కుటుంబంపై ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. బస్సులలో నగరాలలో మహిళలు ఉపాధికొరకు వెళ్లడం వలన ఇంతకుముందు వారు పొందుతున్న వేతనాలకంటే ఎక్కువ సంపాదించుకోగలుగుతారు. ప్రస్తుతం తమ సంపాదనలో కొంత భాగాన్ని బస్ ఛార్జీల కోసం వెచ్చిస్తున్న మహిళలు ఆదా చేసుకోగలుగు




తారు. దీనిని విద్య లేదా ఆరోగ్య సంరక్షణ వంటి ఇతర ప్రాథమికఖర్చులకు దానిని ఉపయోగించుకుంటారు. ఇంతకు ముందు తమపని ప్రదేశానికివెళ్లి తిరిగి వచ్చే మహిళలు ఇప్పుడు బస్సులో ప్రయాణించడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చు.ఛార్జీరహిత బస్సు ప్రయాణం ఈ మహిళలు ఎంచుకంటే వారి సమయాన్ని మరింత ఉత్పాదకంగా గడపడానికి శక్తినిస్తుంది. నగరాలలోని కళాశాలల సొంత బస్సుల ఛార్జీలమోత భరించలేక కేవలం దగ్గర్లో ఉన్న కారణాన్న బోధనలో నాణ్యతా ప్రమాణలు లేకపోయినా కొన్ని కళాశాలలో బాలికలు తమవిద్యను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు వీరు ఉచితప్రయాణం వలన నగరాలలో నాణ్యత కలిగిన విద్యను అభ్యసించగలుగుతారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన అనేకమంది మహిళలు వారి తక్కువ ఆదాయం కారణంగా నాణ్యమైన వైద్యసేవలను పొందలేకపోతున్నారు. తనిఖీలు, అపాయింట్‌మెంట్‌ల కోసం క్రమం తప్పకుండా ఒక నగరం నుండి మరొక నగరానికి ప్రయాణించేటప్పుడు అయ్యేఖర్చులు ఎక్కువగా ఉంటున్నాయి.కాబట్టి ఈ పథకం ప్రయాణానికి అయ్యే ఖర్చు లేకపోవడం వలన నాణ్యమైన చికిత్సలను పొందడానికి పట్టణాలకు పోవచ్చు. ఇది వారి ఆరోగ్యం, మెరుగైన స్థితిని పొందవచ్చు. ఢిల్లీలో ఛార్జీలు లేని బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత,ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించడం కంటే ప్రభుత్వబస్సుల్లో ప్రయాణించడం సురక్షితంగా మారిందని,మహిళా ప్రయాణీకులసంఖ్య పెరగడంతో సాధారణ వేధింపుల సంఘటనలు తగ్గాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎక్కువ మంది మహిళలతో ఉన్నప్పుడు సుఖంగా భద్రత ఉంటుంది. ఇది మహిళలకు ఎక్కువ భద్రతకు దారి తీస్తుంది. వ్యక్తిగత వాహనాలతో పోల్చితే బస్సుప్రయాణం పర్యావరణానికి అనుకూలంగా మారుతుంది. తక్కువ ఇంధనంతో ఎక్కువ ప్రయాణీకులు వారి గమ్యాన్ని చేరుకోవచ్చు.కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడతాయి.సుమారుగా 50 మంది వ్యక్తిగత వాహనాలలో వెళ్లేవారు ఒక బస్సులో వెళ్లగలరు. రోడ్లపై ట్రాఫిక్ తగ్గుతుంది. మహిళలు షాపింగ్ చేయడానికి ఆసక్తి చూపుతారు. డబ్బులుపెట్టి రవాణాచేసే మహిళల ఆలోచనా విధానంలో కూడా మార్పు వస్తుంది. సాధారణ బస్సుల్లో రద్దీఎక్కువగా ఉండే సమయంలో ఎ.సి బస్సుల్లో వెళ్లడానికి ఆసక్తి చూపుతారు. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్ర జి.డి.పి కూడా పెరుగుతుంది. కొంత మంది రాజకీయాలు చేయాలని ఈపథకాన్ని విఫలయత్నం చేయడానికి రకరకాల కుయుక్తులు పన్నుతారు. పరిష్కారాలు వాళ్లని తలదన్నే విధంగా ఉండాలి. బస్సు సర్వీసుల సమయపాలన, ఫ్రీక్వెన్సీ మెరుగుపరచాలి. మహిళలు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టును ఉపయోగించకుండా సిగ్గుపడటానికి మరొక కారణం అధికరద్దీ. రద్దీ తరచుగా లైంగిక వేధింపులకు సహాయపడే పరిస్థితిని సృష్టిస్తుంది.దీనికి పరిష్కారంగా అప్పుడప్పుడు బస్సులలో మఫ్టీలో మహిళా పోలీసులు ప్రయాణించాలి. దీనికోసం ఒక ప్రత్యేకమైన స్క్వాడ్ను ఏర్పాటు చేయాలి. చివరి స్టాప్ వచ్చేంత వరకూ మహిళల భద్రతకు భరోసా కల్పించాలి.బస్‌డ్రైవర్లు,కండక్టర్లు,సెక్యూరిటీగార్డులు, టికెట్ కలెక్టర్లు, మొదలైన ఫ్రంట్‌లైన్ పాత్రల్లో ఎక్కువ మంది మహిళలను నియమించడం ద్వారా మహిళల భద్రతను మెరుగుపరచవచ్చు. ప్రయాణించే మహిళలు వాళ్ల ఫీడ్ బ్యాక్, వారు ఎదుర్కొన్న సమస్యలు పరిష్కరించడానికి ఒక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి. పరిశోధనాత్మకంగా, ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని సమీక్షించి, అవసరమైన దగ్గర మార్పులు చేర్పులు చేపట్టాలి. జనాదరణ పొందిన ఈపథకం మహిళలు, ట్రాన్స్‌జండర్లకు ఉచిత బస్సుప్రయాణం రాజకీయ జిమ్మిక్ కాదని, ఇది మహిళా సాధికారతకు దారితీసే మొదటి అడుగు అని నమ్మకం కలిగించాలి. అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలం. •

# ఎస్సీవర్గీకరణపై కేంద్రం హామీ అమలయ్యేనా?

బూర్గుల నాగేందర్

ఎస్సీ,ఎబిసిడి వర్గీకరణ పోరాటం మొదలై మూడు దశాబ్దాలు అవుతుంది. ఉమ్మడి తెలంగాణ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 1994లో 20 మంది మాదిగ యువకులతో వ్యవస్థాపక అధ్యక్షులుగా మందకృష్ణ మాదిగ నాయకత్వన ఎమ్మార్పీఎస్ ఉద్యమం పురుడు పోసుకుంది. తూర్పున పొడుస్తున్న సూర్యునివలె మాదిగ పల్లెలకు, అణగారిన వర్గాల పల్లెల్లో వెలుగులు నింపడానికి రాజ్యాంగపరంగా రావలసిన హక్కులు సాధించుకునే దిశగా మాదిగ డప్పుపై చిర్రా చిటికెన పుల్లతో దరువేస్తూ దండోరా మోగిస్తూ దళిత ఉద్యమం తనప్రస్తానాన్ని ప్రారంభించింది. మూడు దశాబ్దాలుగా తెలుగు రాష్ట్రాలే కాక దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో ఉన్న ఎస్సీలను కూడగట్టుకొని ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ లక్ష్యంగా దేశవ్యాప్తంగా అనేక రాజకీయపార్టీల మద్దతును కూడగడుతూ పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ చట్టం చేసేలా పోరాటాలు కొనసాగిస్తుంది. ఎమ్మార్పీఎస్ ఉద్యమం శక్తివంతమైన ఉద్యమంగా గ్రహించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పాలకులు తమ పబ్బం గడుపుకున్నారే తప్ప దళితుల మధ్య ఉన్న చిన్న సమస్యను పరిష్కరించలేకపోయారు.ఈ పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారు. సామాజిక న్యాయం కోసం జరుగుతున్న ఎమ్మార్పీఎస్ పోరాటం జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకు అంత అనే నినాదంతో ముందుకు సాగుతుంది. 2011జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ జనాభా 1,38,78,078 ఉండగా వీరిలో మాదిగలు 67,02,609 మందికాక మాలలు 55,70,244 మంది ఉన్నారు. అంటే మాలల కంటే మాదిగలు ఉమ్మడి రాష్ట్రంలో 11లక్షల మంది ఎక్కువగా ఉన్నారనేది అక్షర సత్యం. అయితే ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటాలను పరిగణనలోకి తీసుకున్న పాలకులు 1997లో న్యాయమూర్తి రామచంద్రరాజు నేతృత్వంలోని కమిషన్ ఎస్సీలను వర్గీకరించాలని సిఫార్సు చేసింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో 15శాతం ఎస్సీ కోటాను విభజిస్తూ జీవోను విడుదల చేసింది.'ఎ' గ్రూపులో రెల్లి దానిఅనుబంధ కులాలుసహా మొత్తం 12కులాలను కలుపుతూ వారికి ఒకశాతం కోట ఇవ్వగా, 'బి' గ్రూపులో మాదిగ దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ ఏడుశాతం కోటాలను కేటాయించింది. 'సి' గ్రూపులో మాల దానిఉపకులాలు 25కులాలను చేరుస్తూ ఆరు శాతం కోటా కేటాయించగా 'డి'గ్రూపులో అది ఆంధ్రులతో పాటు నాలుగు కులాలనుచేర్చి ఒకశాతం కోటాను నిర్ణయించారు. దీనిపై అప్పట్లో మాలమహానాడు కోర్టుకు వెళ్లింది. ఈ జీవో రాష్ట్రప్రభుత్వ అధికార పరిమితికి మించిందని,రాజ్యాంగ విరుద్ధమైనదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆనాడు ప్రకటించింది. ఆ తర్వాత రెండువేల సంవత్సరంలో తిరిగి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అప్పటి ఎపి ప్రభుత్వం రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్రపతి కె.ఆర్ నారాయణన్ ఆమోదంతో అమల్లోకి వచ్చింది.అప్పట్లోనే ఎస్సీలను ఎబిసిడి గ్రూపులుగా వర్గీకరిస్తూ జనాభా నిష్పత్తి ప్రకారం ఆ కులాలకు కోటాలను నిర్ణయించారు. కానీ 2004 నవంబరులో సుప్రీంకోర్టు ఆ అంశాన్ని కొట్టివేయడంతో మళ్లీ మొదటికొచ్చింది. 2004సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్గీకరణ విషయంపై ఒత్తిడి పెరిగి రాజ్యాంగ సవరణ కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేయించారు. దీనికి ప్రతిస్పందనగా ఆనాడు సామాజిక న్యాయం, సాధికారిక మంత్రిత్వశాఖ ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2008లో మంత్రి మీరా కుమార్‌కు కమిషన్ నివేదిక సమర్పించింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 సవరించాలని ఆర్టికల్ 3వ క్లాజును చేర్చడం ద్వారా రాష్ట్ర అసెంబ్లీలు ఏకగ్రీవ తీర్మానం చేసినపక్షంలో కులాల వర్గీకరణను పార్లమెంటు ఆమోదించవచ్చని ఉషామెహ్రా కమిషన్‌సిఫారసు చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం ఉషామెహ్రా కమిషన్ నివేదికను సీరియస్‌గా తీసుకోకపోవడంతో పరిష్కారానికి నోచుకోలేదు. అనంతరం 2014ఎన్నికలప్పుడు తాము అధికారంలోకివస్తే 100రోజుల్లోనే ఎస్సీవర్గీకణ చేస్తామని బిజెపి ఇచ్చిన హామీ హామీగానే మిగిలిపోయింది.వర్గీకరణ విషయంలోఅప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన ఫలితం లేకుండాపోయింది. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలకు ముందే హైదరాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరై వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేందుకు కమిటీని వేస్తున్నామని ప్రకటించి ఎస్సీ కులాల్లో ఆశలు రేపారు.తాను ఎమ్మార్పీఎస్‌కు నాయకత్వం వహిస్తున్న కృష్ణ మాదిగ సహచరుడిగా వర్గీకరణ ఉద్యమంలో పాలుపంచుకుంటానని ప్రసంగించిన ప్రధానిమాటలు మరింతఆసక్తినిరేపాయి. జరుగుతున్న శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనైనా ప్రధాని హామీమాట నిలుపుకుంటారా?ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు కేంద్రం తీసు కుంటున్న విధానాలపై ఎస్సీకులాల ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. •

# సైబర్ నేరాలను అధిగమించడం ఎలా?

మోటె చిరంజీవి

రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. సాంకేతికత పెరుగుదలతోపాటు సైబర్ నేరాలు పెరుగుతున్నాయి. గతంలో డబ్బులు దోచుకుని వెళ్లేవారు. ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాల ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారు. మన దైనందిన జీవితంలో ఉదయం నుంచి రాత్రి వరకూ ఆన్‌లైన్ ద్వారా చెల్లింపులు ఇప్పుడు మామూలయ్యాయి. టికెట్లు, వస్తువుల కొనుగోళ్లు, బిల్లులు చెల్లింపులకు ఆన్‌లైన్ మార్గమే శరణ్యమనేంతగా ఆధారపడుతున్నారు. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు మాటువేసి అమాయకులను లూటీ చేయడం పెరిగింది. ఏదో ఒక రకంగా మభ్యపెట్టి నగదు దోచేస్తున్నారు. విద్యావంతులు కూడా వీరివలలో పడుతున్నారు. అలా పోయిన డబ్బు పోలీసులకు, బ్యాంకులకు, ఫిర్యాదు చేస్తే 100 శాతం తిరిగి వస్తుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుకే సైబర్ నేరాలకు గురికాకుండా జాగ్రత్తపడడమే ఉత్తమమైన మార్గం. సైబర్ నేరాల్లో దేశంలోనే తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఆర్థిక నేరాల్లోనూ రాష్ట్రం ముందుందని జాతీయ నేరాల నమోదు సంస్థ నివేదిక విడుదల చేసింది. 2022 లో దేశంలో నమోదైన నేరాలకు సంబంధించిన నివేదికను ఎన్‌సిఆర్‌బి వెల్లడించింది. తెలంగాణతోసహా మొత్తం 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నేరాల రేటు జాతీయ సగటు 66.4శాతం కంటే ఎక్కువగా నమోదైందని తెలిసింది. వీటిలో ఢిల్లీ అగ్రస్థానంలో ఉండగా హర్యానా, 118.7శాతం,తెలంగాణ 117 శాతం, రాజస్థాన్ 115.1 శాతం,ఒడిశా 103శాతం, ఆంధ్రప్రదేశ్ 96.2శాతం, అండమాన్,నికోబార్ 93.7శాతంతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అదే విధంగా కేరళ 82శాతం,అసోం 81శాతం, మధ్యప్రదేశ్ 78.8శాతం, ఉత్తరాఖండ్ 77శాతం, మహారాష్ట్ర 75.1 శాతం,పశ్చిమబెంగాల్ 71.8 శాతంలో ఉన్నాయి. భారత దేశంలో సైబర్ నేరాలు ఏవిధంగా విజృంభిస్తున్నాయో అధికారిక గణాంకాలే వెల్లడిచేస్తున్నాయి. జాతీయ నేర గణాంకసంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో) గణాంకాల ప్రకారం 2011లో ఐటియాక్ట్ కింద 1791 సైబర్ నేర కేసులు నమోదైతే, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. ఒక్క యేడాదిలోనే 60శాతం పెరుగుదల నమోదైంది. 2008లో దేశవ్యాప్తంగా 288 సైబర్ నేరాలు నమోదైతే, 2009లో 420, 2010లో 966, 2011లో 1791, 2012లో 2876 కేసులు నమోదయ్యాయి. అంటే సైబర్ నేరాల తీవ్రత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని స్పష్టమవుతోంది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ సెక్షన్)



ప్రకారం2011లో 422 సైబర్ నేరాలునమోదైతే, 2012లో 601 సైబర్ నేరకేసులు నమోదయ్యాయి. అంటే ఒక్క యేడాది వ్యవధిలో 42.4శాతం పెరుగుదల నమోదయిందంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. డబ్బు వ్యవహారాలు ఆన్‌లైన్ అయ్యేకొద్దీ, ఆర్థిక నేరాలు తీవ్రమవుతున్నాయి.ఆర్‌బిఐ నివేదిక ప్రకారం 2021-22లో రూ.60,414 కోట్ల మేర సైబర్ మోసాలు చోటుచేసుకున్నాయి. సైబర్ మోసగాళ్ల వల్ల డబ్బు కోల్పోయిన 75 శాతం మంది బాధితులకు ఆ సొమ్ము తిరిగి రావడం లేదు. లోకల్ సర్కిల్స్ అనే సంస్థ సైబర్ నేరాల బాధితులను మూడేళ్ల పాటు సర్వే చేయగా, వారిలో 74శాతం మందికి ఇప్పటికీ డబ్బు వాపస్ కాలేదని తెలిసింది.33శాతం మంది తమ బ్యాంక్ అకౌంట్, డెబిట్ లేదా క్రెడిట్‌కార్డు పాస్‌వర్డ్స్, ఆధార్, పాన్‌కార్డు నంబర్లను కంప్యూటర్‌లో దాచుకున్నారు. 11శాతం మంది ఈ వివరాలు అన్నింటిని మొబైల్‌లో భద్రపరుచుకున్నట్లు చెప్పారు. దీంతో సులభంగా వంచకులు, హ్యాకర్ల చేతికి అందడంతో వంచనకు గురవుతున్నారు. సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సైబర్ దాడుల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ మౌలిక సదుపాయాలను పరిరక్షించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం జాతీయ ఇంటర్నెట్ భద్రత వికాసం 2013ను రూపొందించి విడుదల చేసింది. తద్వారా సైబర్ భద్రత విధానం కలిగిన కొద్దిదేశాల్లో ఒకటిగా భారత్ నిలిచింది. నూతన విధానం కింద 14 సరికొత్త అంశాలను లక్ష్యాలుగా ప్రకటించింది.దేశ ఇంటర్నెట్ అస్థిరతను,ఆర్థిక అస్థిరతతో సమానంగా భావిస్తున్నట్లు పేర్కొంది.ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కొన్ని లక్షల మంది ఇంటర్నెట్ భద్రతా నిపుణులతో కూడిన సమర్థ సిబ్బంది వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించింది.సాంకేతికశిక్షణ, సామర్థ్య నిపుణులతో ఈ లక్ష్యాన్ని సాధించాలని నిర్దేశించింది. సైబర్ భద్రతకు సంబంధించిన అన్ని వ్యవహారాలను ఒక జాతీయ నోడల్ ఏజెన్సీతో కలిసి సమన్వయం చేసుకుంటూ ఈ యంత్రాంగాలు పనిచేయాల్సి ఉంటుంది.సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రభుత్వం గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్‌లలో విస్తృతంగా అవగాహన కల్పిస్తుంది. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వారు వెంటనే టోల్‌ఫ్రీ 1930 నెంబర్‌కు కాల్ చేసి, వివరాలు తెలియచేస్తే 24 గంటల్లో డబ్బు తిరిగి ఇచ్చే అవకాశం ఉందని పోలీసులు వివరిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలి. అప్పుడే న్యాయం జరుగుతుంది. గుర్తుతెలియని వ్యక్తులు పంపిని లింక్‌లను ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయొద్దు.అవసరం లేని సమయంలో ఇంటర్నెట్‌ను ఆఫ్ చేసి పెట్టుకోవడం మంచిది. సామాజి మాధ్యమాల్లో వ్యక్తిగత సమాచారాన్ని అప్‌లోడ్ చేయకపోవడమే మంచిది. గోప్యత పాటించాలి. •

## ఉపాధ్యాయుడి ఆత్మహత్యా యత్నానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

**-విలేఖరుల సమావేశంలో సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున**

ఉరవకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బి.మల్లేష్ ఆత్మహ త్యా యత్నానికి ప్రభుత్వ మే బాధ్యత వహించాలని సీపీఐ తాలుకా కార్యదర్శి జె.మల్లికార్జున అన్నారు. పట్టణంలోని స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పార్టీ ఉరవకొండ, వజ్రకరూరు మండలాల కార్యదర్శులు తలారి మల్లికార్జున, డి.సుల్తాన్‌తో కలిసి మాట్లాడారు. వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపీఎస్‌ను అమలు చేయకుండా మోసం చేశాడని, నెల నెలా సక్రమంగా జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నాడన్న ఆవేదనతో ఉపాధ్యాయుడు ఆత్మహత్యకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని వాపోయారు. అంతే కాకుండా న్యాయమైన డిమాండ్ల సాధనకై ఆందోళనలు చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులపై కక్షపూరితంగా వ్యవహరించి కేసులు పెడుతోందని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఈ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆత్మహత్యలు సమస్యలను పరిష్కారం కాదని హక్కుల సాధనకు పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయుడు మల్లేష్‌కు ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

## పంచాయతీ ఆస్తులను విక్రయించిన ప్రజాప్రతినిధిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**-జిల్లా కేంద్రంలో జరిగిన స్పందనలో విన్నవించిన వార్డు సభ్యుడు పి.నిరంజన్‌గౌడ్**

ఉరవకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కు విన్నవిస్తున్న దృశ్యం

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీకు చెందిన విలువైన పబ్లిక్ పర్పస్ స్థలాలను విక్రయించిన ప్రజాప్రతినిధిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని పంచాయతీ 17వ వార్డు సభ్యుడు పి.నిర ంజన్‌గౌడ్ కోరారు. జిల్లా కేంద్రం అనంతపురంలో జరిగిన స్పందన కార్యక్రమంలో సోమవారం ఆయన జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌కు ఈ మేరకు వివిధ అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి.నిరంజన్‌గౌడ్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణంలోని సర్వే నంబర్ 598/బి ఎల్‌పీ నంబర్ 153/88లో ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం 50 లక్షల రూపాయలు విలువచేసే పబ్లిక్ పర్పస్ స్థలాన్ని ఉప సర్పంచ్ వన్నప్ప అక్రమంగా విక్రయించాడన్నారు. మోసపోయిన బాధితుడు 01-04-2023న ఆయనపై 420 కేసు పెట్టగా 49/2023న ఎఫ్ఐఆర్ నమోదు అయిందన్నారు. పంచాయతీ స్థలం అన్యాక్రాంతం అవుతున్నా పంచాయతీ కార్యదర్శి, డీపీఓ ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ విషయాన్ని తాను పంచాయతీ సాధారణ సమావేశాల్లో ప్రస్తావించి అర్జీల రూపంలో విన్నవించినప్పటికీ పట్టించుకోకపోవడంతో డీపీఓ, కలెక్టర్‌కు స్పందన కార్యక్రమం ద్వారా విన్నవించడం జరిగిందని అయినా నేటికీ ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. అంతే కాకుండా ఉప సర్పంచ్ 2020-21 సంవత్సరానికి సంబంధించి సీల్డ్ కవర్ టెండర్లలో పాల్గొని 3.10 లక్షల రూపాయలకు గొర్రెలు, మేకల మార్కెట్ నుండి సుంకం వసూళు టెండర్ దక్కించుకొని టెండర్ డిపాజిట్ 1.5 లక్షలు తప్ప మిగిలిన 1.6 లక్షల రూపాయలు ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. అయినా అధికారులు పట్టించుకోవడంలేదని జేసీకు వివరించడం జరిగిందని పి.నిరంజన్‌గౌడ్ విలేఖరులకు తెలిపారు.

## ఆర్డిటీ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన

కంబదూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం




సమావేశంలో పాల్గొన్న దృశ్యం

మండలం కదిరిదేవరపల్లి గ్రామంలో సోమవారం ఆర్డిటీ సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, బాలల హక్కులు, లైంగిక వేధింపులపై వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన ఐసిడిఎస్ నవజ అక్కమ్మ మాట్లాడుతూ ప్రధానంగా బాలల పట్ల వివక్షత, బాల్య వివాహాలు, బాలలపై లైంగాక వేధింపులు పెరుగుతున్న ఈ రోజుల్లో బాలలను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. అడపిల్లకు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహాలు చేయాలని తెలియజేశారు. బాల్య వివాహాల చట్టం 2006 ప్రకారం బల్య వివాహాలు చేయడం నేరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటీ టిమ్ లీడర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ, హెల్త్ సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం శ్రీలత, ఎంఎల్‌హెచ్‌పి గాయత్రి, ప్రధానోపాధ్యాయుడు పరమేశ్వరప్ప, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా మద్దెమ్మ, నాగమ్మ దేవి దేవాలయంలో లక్ష దీపోత్సవ వేడుకలు

అమరాపురం,డిసెంబర్ 11,ప్రభాతవార్త:



లక్ష దీపోత్సవ దృశ్యం

మండల పరిధిలోని దేవగానిపల్లి గ్రామంలో వెలసిన పురాతన చరిత్ర కలిగిన మద్దెమ్మ నాగమ్మ దేవి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా లక్ష దీపోత్సవ వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవతామూర్తులకు తెల్లవారుజామున అభిషేకం, అర్చనలు, విశేష పూజా కార్యక్రమాలను అలయ కమిటీ సభ్యుల సమక్షంలో అలయ అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం మహిళలు దేవాలయ ప్రాంగణంలో లక్షదీపోత్సవ వేడుకల్లో పాల్గొని అమ్మవారికి దీపాలు వెలిగించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు మంజునాథ్, హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఎస్‌టి ధృవీకరణ పత్రాలపై విచారణ చేయాలి

పుట్టపర్తి టౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త



నకిలీ ఎస్‌టి ధృవీకరణ పత్రాల మంజూరుపై చిన్నారులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

కొంత మంది ఎస్‌సి, ఎస్‌టి నకిలీ ధృవీకరణ పత్రాలు పొందారని వాటిపై జిల్లా అధికారులు విచారణ చేపట్టాలని ఎపి ఎరుకుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎరుకుల శంకరయ్య డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు డిఆర్‌ఓ కొండయ్యకు వినతిపత్రం సమర్పించారు. మా భవిష్యత్తు కాపాడండి, నకిలీ ఎస్‌టి ధృవపత్రాలను నిర్మూలించాలని చిన్నారులతో నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, హిందూపురం ప్రాంతంలో తూముకుంట చెక్‌పోస్టు సమీపంలో ఉన్న నకిలీ ఎరుకుల కుటుంబాలకు ఇచ్చిన ఎరుకుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నకిలీ ధృవకరణ పత్రాలను పంపిణీ చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ ఏసులు నమోదు చేయాలన్నారు. పగటి వేషగాళ్ళు అనే కుటుంబాలు తప్పుడు ఎరుకుల కుల ధృవీకరణ పత్రాలు పూర్తీ స్థాయిలో విచారణ చేస్తే వాస్తవాలు బయటపడతాయన్నారు. ఎస్‌టికి సంబంధించిన భాష కాని, ఇతర సాంప్రదాయాలు కానీ తెలియని వీరికి అక్కడి విఆర్‌ఓ ద్వాఆర తహశీల్దార్ ధృవీకరణ పత్రాలు అందజేశారని, జిల్లా అధికారులు సమగ్రంగా విచారణ చేస్తే ఎస్‌టిలు కాని వారికి ఎస్‌టి ధృవీకరణ పత్రాలు ఎలా ఇచ్చారనేది బయటపడుతుందన్నారు. ఇప్పటికైనా వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఎపి ఎరుకుల సంఘాల తరఫున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

### అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షకు మద్దతు

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట అగ్రిగోల్డ్ బాధితుల సత్యాగ్రహ దీక్షకు అఖిలపక్షనాయకులతో కలసి సామకోటి ఆదినారాయణ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 8 లక్షల మంది ఏజెంట్ల మనోవేదన, 7 రాష్ట్రాలను కుదిపేస్తున్న కుంభకోణం, అధిక వడ్డీ ఆశ చూపి చిరుజీవుల నుండి డిపాజిట్లు సేకరించి నిండాముంచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వేలకోట్లు వసూళ్ళు చేసి ఆస్తులను కొనుగోలు చేశారని, వాటిని అమ్మివేసి బాధితులను కష్టాల నుండి గట్టెంక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలు పైసా పైసా కూడబెట్టిన సొమ్మును 1995 నుండి అగ్రిగోల్డ్ సంస్థలో డిపాజిల్ చేశారని, కనుక అగ్రిగోల్డ్ బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుల తరఫున పోరాడడానికి తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బొగ్గరం శ్రీనివాసులు, కొత్తచెరువు మండల అధ్యక్షులు పూలశివప్రసాద్, ఆర్.మారుతి, పవన్‌కళ్యాణ్, సిపిఐ పార్టీ నాయకులు బాళ్ళ అంజి, జిల్లా అధ్యక్షులు శబరీఖాన్, లక్ష్మిరెడ్డి, శీన, గౌస్, నాగేంద్ర పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర 3 వేల కిలో మీటర్లు పూర్తయిన సందర్భంగా సంబరాలు

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 11, ప్రభాతవార్త



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న తెదెపా నాయకులు

టిడిపి ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3000 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా టిడిపి నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. సోమవారం పట్టణంలోని సత్తెమ్మ గుడి సర్కిల్‌లో జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సామకోటి మాట్లాడుతూ, ఆశయానికి ప్రతి రూపంగా చంద్రన్న పోరాట స్ఫూర్తికి నిలువుటద్దంగా చిన్న వయస్సులోనే రాజకీయ పెద్దల ఆశీస్సులతో దూసుకెళుతున్న నారాలోకేష్ త్వరలో యువగళం పాదయాత్ర పూర్తీ చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రజలతో కలసి అడుగులో అడుగు వేస్తూ తన పాదయాత్రను 3 వేల కిలోమీటర్లు దిగ్విజయంగా పూర్తీ చేశారన్నారు. అందుకు తాము శుభాకాంక్షలు తెలుపుతున్నామని, ఈ వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. అవినీతికి అంతే లేకుండా పోతోందని, ఎవరికి చిక్కిన సొమ్ము వారు దోచుకుంటున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని కుట్రలుచేసిన 2004 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అమ్మినేటి కేశవనాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఆవుల సుబ్రమణ్యం, బిసి నాయకులు దయ్యాల ఉమాపతి, నారాయణప్ప, మైనారిటీ నాయకులు కొల్లాయప్ప తదితర నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఐదు లక్షల వైయస్సార్ బీమా పంపిణీ

అమరాపురం,డిసెంబర్ 11,ప్రభాతవార్త:




బీమా వివరాలు అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం సచివాల యం-1 పరిధిలో జంపక్క అనే మహిళ రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై చికిత్స పోందుతూ మృతి చెందింది. ఈ విషయం అమరాపురం సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ శివన్నకు భర్త తిమ్మప్ప సమాచారం అందించారు. తక్షణం మృతురాలు వివరాలు అన్లైన్ ద్వారా నమోదు చేయడంతో తక్షణ సహాయంగా 10 వేలుల ఇవ్వడంతో పాటు వామిని అయినా మృతిరాలు భర్తకు ప్రభుత్వం మంజూరు చేసిన వైయాస్సార్ బీమా డిబిటి ద్వారా అతని ఖాతాకు ఐదు లక్షలు జమ అయినట్లు వెల్ఫేర్ అసిస్టెంట్ తెలిపారు. ఈ సందర్భంగా వైయాస్సార్ బీమాకు సంబంధించిన వివరాలను మృతురాలి భర్తకు అందజేశారు.

## అనారోగ్యంతో అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి

కంబదూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:



మృతి చెందిన ఆగ్రిగోల్డ్ ఏజెంట్

మండల కేంద్రానికి చెందిన వరలక్ష్మి (46) అనే మహిళ అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. ఈమే అగ్రిగోల్డ్ ఏజెంట్‌గా 5 సంవత్సరాల పాటు పని చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే అగ్రిగోల్డ్ సంస్థ మూతపడడంతో ఆమె అప్పులు తీర్చలేక బతుకు తెరువు కోసం బెంగళూరుకు వలస వెళ్లినట్లు తెలుస్తోంది. చాలా రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## బిజెపి మండల కన్వీనర్‌గా ఉమేష్ స్వామి

గుడిబండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



బిజెపి మండల అధ్యక్షులు ఉమేష్

గుడిబండ బిజెపి మండల కన్వీనర్‌గా ఫళారం గ్రామానికి చెందిన ఉమేష్‌స్వామి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకం బిజెపి మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శేఖర్‌స్వామి, మడకశిర కన్వీనర్ హనుమంతరాయప్ప, కో కన్వీనర్ బసవరాజుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, బిజెపి పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.

## అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచు కరుణాకర్‌గౌడ్

గుడిబండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న సర్పంచు కరుణాకర్‌గౌడ్

మండల కేంద్రంలోని స్థానిక సర్పంచు కరుణాకర్‌గౌడ్ దంపతులు అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటి ఆవరణంలో అయ్యప్ప మాలధారులతో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం అయ్యప్పస్వామి మాలదారులు భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్వాములకు, భక్తులకు సర్పంచు కరుణాకర్‌గౌడ్ అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు శ్రీనాథ్, సర్పంచు జగదాంబ కిష్టప్ప, యువరాజ్, గుడ్డదహళ్లి నాగరాజు, తిమ్మప్ప, డాక్టర్ లోకేష్, నరసింహామూర్తి, పుట్టరాజు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-నియోజకవర్గ టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు**

అమరాపురం,డిసెంబర్ 11,ప్రభాతవార్త:



టిడిపి నాయకులు గ్యారెంటీ కార్డులు అందజేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో టిడిపి పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్ తెలిపారు. మండల కేంద్రమైన అమరాపురం నందు సోమవారం 13వ బూత్‌లో ఇంటింటికి వెళ్లి బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి కార్డులను అందజేశారు. టిడిపి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడం జరుగుతుందని బాబు సూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ అడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఏడాదికి ప్రతి ఇంటికి 3 ఉచిత సిలెండర్లు, నిరుద్యోగ యువతి, యువకులకు 3వేల రూపాయలు ఇచ్చేటటువంటీ కార్యక్రమం సంపాదన సృష్టించి పేదలకు ఈ పథకాలు వరమని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉచితంగా జిల్లా అంతట ప్రయాణం చేసే సౌకర్యన్ని టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టడం జరుగుతుంది. కావున ప్రజలందరూ టిడిపి పార్టీని అదరించి, మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వర, తెలుగు యువత అధ్యక్షులు ఎం.ఎం.నాగరాజు, మండల బీసిసెల్ కార్యదర్శి ఈరలింగగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంచారజాతులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలంటూ డిమాండ్

బళ్లారి, డిసెంబర్11, ప్రభాతవార్త;



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సంచారజాతుల అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కె.రవీంద్రశెట్టి

రాష్ట్రంలో లక్షలాది సంఖ్యలో జనాభా కలిగి ఉన్న సంచార(అలేమారి) జాతులకు చెందిన ప్రజలకు విద్య, వసతి, నివేషణాలు తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని కర్ణాటక సంచార జాతుల అభివృద్ధి సంస్థ మాజీ అధ్యక్షుడు కె.రవీంద్రశెట్టి డిమాండ్ చేశారు. నగరంలోని ప్రభుత్వ అతిథిగృహంలో సోమవారం ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో ఆయన మాట్లాడారు. సంచారజాతుల జాబితాలో 46 ఉప కులాలు ఉన్నాయి. ఓబీసీ-1 అలేమారీ, ఉప అలేమారి జాబితాలో ఉన్న ప్రజలకు ఉండేందుకు చోటు లేకపోవడంతో సంచారజాతుల ప్రజలు వారు నివసించేచోట ఊరి శివారులో డేరాలు, టెంట్లు వేసుకొని దశాబ్దాల తరబడి అత్యంత దుర్భరంగా జీవనం గడుపుతున్నారని పేర్కొన్నారు. వసతి, నివేషణాలు, విద్య, వైద్య తదితర మౌలిక సౌకర్యాలకు దూరంగా ఉన్న తమవర్గం ప్రజలకు సమాజం ముఖ్యవాహినిలోకి తీసుకురావడం ద్వారా స్వాభిమానంతో బతుకు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేష సౌలభ్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సంచారజాతుల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి వారి కనీస అవసరాలు, సౌకర్యాల కొరత గురించి వారి డిమాండ్లుగా ఉన్న పిల్లల విద్యా వ్యవస్థ వసతిరహితులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయా జిల్లాల్లో అలేమారి సముదాయభవనం, శ్మశానవాటికకు ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి కేటాయించాలని అలేమారి అభివృద్ధి సంస్థచే లభించే రుణాల సౌలభ్యం, రైతుల నీరావరికి గంగాకళ్యాణ యోజన, సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు ఆర్థిక యోజన, సంచారజాతుల పిల్లలకు ఉన్నత విద్యాభ్యాసానికి విద్యా రుణాలు ఇవ్వాలని, పారిశ్రామిక శిక్షణ కల్పించి, ఉపాధి కల్పించాలన్నారు. అలాగే సంచారజాతులు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు సంబంధించి పక్కా పట్టాలు మంజూరు చేయాలని కోరారు. తాను సంస్థ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో రాష్ట్రంలోని ప్రతి జిల్లా, తాలూకా, గ్రామాలను సందర్శించి సంచారజాతుల ప్రజల స్థితిగతులు, సమస్యలు అధ్యయనం చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ గ్రామాలకు వెళ్లి మహిళల అలంకరణ వస్తువులు, గ్యాస్ స్టౌవ్‌ల రిపేరీ, జిప్‌ల వ్యాపారం, తాళాల రిపేరీ, గొర్రెలు, మేకలు, పశువుల పెంపకం, చేపల వలలు తయారుచేయడంలాంటి అనేక వృత్తులు చేసుకుంటూ చాలీచాలని కూలీతో బతుకుభారంగా గడుపుతున్నారని, తక్షణమే రాష్ట్రంలోని 75 లక్షల మంది జనసంఖ్య గల సంచారజాతుల ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేయాలని రవీంద్రశెట్టి డిమాండ్ చేశారు. ఈ సందర్భంలో బళ్లారి మహానగరపాలికె సభా నాయకుడు, యాదవ సముదాయం ప్రముఖుడు పి.గాదెప్ప, న్యాయవాది వెంకటేష్‌యాదవ్ తదితర సమాజం ప్రముఖులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం వెంకటేష్‌కు షోకాజు నోటీస్ జారీ

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ఇటీవల అనంతపురంలోని శ్రీపొట్టి శ్రీరాములు నగర పాలక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని హెచ్‌ఎం వెంకటేష వాతలుపడేలా కొట్టారు. ఈ ఘటనకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాగే పత్రికల్లో కూడా కథనాలు రావడం జరిగింది. ఇందుకు డిఇఓ స్పందించి డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావును విచారణకు ఆదేశించారు. డిఇఓ ఆదేశాల మేరకు డిప్యూయి డీఈఓ విచారణ చేసి గత వారంలో నివేదికను జిల్లా విద్యాశాఖ కార్యాలయంకు పంపించడం జరిగింది. ఆ నివేదిక ఆధారంగా డిఇఓ వి.నాగరాజు సో మవారం హెచ్‌కంకు షోకాజ్ నోటీసు జారీ చేశారు. గడువులోపు హెచ్‌ఎం ఇచ్చే వివరణను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటామని డిఇఓ తెలిపారు.

## అమృత్‌భారత్ స్టేషన్ కింద బళ్లారి రైల్వేస్టేషన్ అభివృద్ధి

**- రూ.16 కోట్ల వ్యయంతో జరుగుతున్న పనులు..... రైల్వే అధికారులచే పరిశీలన**

బళ్లారి, డిసెంబర్11, ప్రభాతవార్త;



బళ్లారి రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న రైల్వే అధికారులు, స్టేషన్ కన్సల్టేటివ్ సమితి సభ్యులు

కేంద్ర ప్రభుత్వం దేశంలోని పలు రైలే ్వస్టేషన్‌ల అభివృద్ధికి కార్యాచరణ రూపొందించి ఆ మేరకు నిధులు విడుదల చేయడం జరిగింది. బళ్లారి నగరంలోని రైలే ్వస్టేషన్ అభివృద్ధికై అమృత్‌భారత్ స్టేషన్ యోజన కింద రూ.16 కోట్ల వ్యయంతో జరుగుతున్న పనులను రైలే ్వ అధికారులు, స్టేషన్ కన్సల్టేటివ్ సమితి సభ్యులు సంయుక్తంగా సందర్శించి సోమవారం పరిశీలన జరిపారు. ఇదే సందర్భంలో ప్రగతి పరిశీలన సభ పాల్గొన్నారు. బళ్లారి జిల్లా చేంబర్ ఆఫ్ కామర్స్ సంస్థ ప్రతినిధి, స్టేషన్ కన్సల్టేటివ్ సమితి సభ్యుడిగా సభలో పాల్గొన్న టి.శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ బళ్లారి రైలే ్వస్టేషన్‌లో ప్రస్తుతం ఉన్న 3 ప్లాట్ ఫాంలు, పురుషుల, మహిళల వెయిటింగ్ రూమ్‌లు అంతర్జాతీయ స్థాయిలో ఆధునీకరించడం జరుగుతుందన్నారు. బళ్లారి రైలే ్వస్టేషన్‌లో ప్రీ పెయిడ్ ఆటో స్టాండ్ ప్రారంభించే విషయమై సభలో చర్చించినట్లు, ప్లాట్ ఫాం-1లో ప్రయాణికులకు అనుకూలంగా ఉండేలా ఎక్స్‌లేటర్ వ్యవస్థ కల్పించినట్లు, అదనంగా మరో 2 ఎక్స్‌లేటర్‌లను నిర్మించాలని సభలో తీర్మానించినట్లు పేర్కొన్నారు. జనరల్ టికెట్ కౌంటర్‌కు సమీపంలో కార్ పార్కింగ్ వ్యవస్థ చేసేందుకు సభలో నిర్ణయించినట్లు తెలిపిన ఆయన, స్పాట్ రిజర్వేషన్, హంపీ, అమరావతి ఎక్స్‌ప్రెస్ రైళ్ల సీటు రిజర్వేషన్ చార్ట్‌లు సిద్ధమైన అనంతరం కూడా సీట్లు మిగిలి ఉన్న పక్షంలో రైలు బళ్లారి రైలే ్వ స్టేషన్‌కు వచ్చే ముందు రిజర్వేషన్ టికెట్ పొందే సౌలభ్యాన్ని కల్పించినట్లు, ప్రయాణికులు ఈ సౌలభ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సభలో స్టేషన్ మేనేజర్ నాగేశ్‌బాబుశర్మ, రైలే ్వస్టేషన్ కమర్షియల్ అధికారి ఎస్.హొన్నూరుస్వామి, స్టేషన్ హెల్త్ ఆఫీసర్ షరీఫ్, చేంబర్ సంస్థ ప్రతినిధి, సమితి సభ్యులు జె.రాజేష్, స్టేషన్ కన్సల్టేటివ్ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎంపీ ఇంట్లో రూ.335 కోట్లు స్వాధీనం

**- బళ్లారిలో బీజేపీ ప్రతిఘటన**



నగరంలో ప్రతిఘటన చేస్తున్న బీజేపీ కార్యకర్తలు

బళ్లారి, డిసెంబర్11, ప్రభాతవార్త;

ఆదాయపన్ను శాఖ అధికారుల సోదాలో కాంగ్రెస్ ఎంపీ ధీరజ్‌ప్రసాద్‌సాహూ నివాసంలో సుమారు రూ.335 కోట్లు స్వాధీన పరుచుకున్న ఘటనపై నిరసిస్తూ అక్రమంగా నిల్వ చేసుకున్న కాంగ్రెస్ నాయకుల చర్యను ఖండిస్తూ బీజేపీ పార్టీ కార్యకర్తలు నగరంలో ప్రతిఘటన చేపట్టారు. స్థానిక రాయలసర్కిల్ ప్రాంతంలో ఉదయం 11 గంటల సమయంలో బీజేపీ కార్యకర్తలు నిరసన ప్రదర్శన జరుపుతూ కాంగ్రెస్ నాయకుల, ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో అక్రమంగా డబ్బు పోగు చేసుకోవడం వారి అవినీతికి నిదర్శనమని నినాదాలు చేశారు. అక్రమ ఆర్థిక లావాదేవీలకు పాల్పడుతున్న కాంగ్రెస్‌కు చెందిన నాయకుల చర్యలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపి కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడు ధీరజ్‌ప్రసాద్‌సాహూ ఇంట్లో ఐటీ అధికారులు దాడులు నిర్వహించి రూ.250 కోట్లు నగదుతో పాటు బంగారు నగలు, ఆభరణాలు, ఇతర ఆదాయానికి మించి ఆస్తులకు సంబంధించిన పత్రాలతో కలిపి రూ.335 కోట్లు స్వాధీనం చేసుకోవడం దేశంలోనే అతిపెద్ద అక్రమ నగదు కుంభకోణంగా ఉన్నదని, దీనిపై సమగ్ర తనిఖీకై ఈ.డీ.కి అప్పగించాలని డిమాండ్ చేశారు. ప్రతిఘటనలో బీజేపీ నాయకులు గుత్తిగనూరు విరుపాక్షగౌడ, బీజేపీ రాష్ట్ర రైతుమోర్చా కార్యదర్శి గురులింగన్నగౌడ, అనిల్‌నాయుడు, పాలికె సభ్యులు కె.హనుమంతప్ప, హనుమంత గుడిగంటి, జిల్లా కార్యదర్శి అలివేలమ్మ, జిల్లా మహిళామోర్చా అధ్యక్షులు సుగుణ, బళ్లారి నగర అధ్యక్షుడు కె.బి.వెంకటేశ్వర్, మోహన్, అంజిని, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ అదృశ్యం

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



శ్రీదేవి ఫైల్‌ఫోటో

మతి స్థిమితం లేని మహిళ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. సోమవారం సిఐ నారాయణరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. మున్సిపల్ పరిధిలోని నాగిరెడ్డిపల్లిలో నివారం ఉంటున్న మతిస్థిమితం లేని చింత శ్రీదేవి (29) ఈ నెల 9న ఉదయం ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి ఇంటికి రాలేదన్నారు. తండ్రి జయకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహిళ మిస్సింగ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.



చోరీకి గురైన షాపు

**చోరీ కేసు నమోదు :** మున్సిపాలిటీలోని రాయచోటి రోడ్డులో ఉన్న పైపుల షాపులో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ఇనుప రేకులు పగలగొట్టి రూ.లక్ష 60 వేలు తీసుకుపోయినట్లు షాపు యజమాని షమీవుల్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ నారాయణరెడ్డి తెలిపారు.

**వరుడు వధువును వివాహం చేసుకోనని మోసంపై కేసు నమోదు :** నిశ్చితార్థం అనంతరం వరుడు వధువును పెళ్లి చేసుకోనని మోసం చేసిన విషయంపై కేసు నమోదు చేసినట్లు సిఐ నారాయణరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు కదిరి మున్సిపల్ పరిధిలోని కుటాగుల ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న లలితమ్మ వైఫ్ ఆఫ్ జోసెఫ్ పెద్ద కుమార్తె శిరీష అనంతపురం టౌన్‌లోని ఆదర్శ నగర్‌లో నివాసం ఉంటున్న శ్రీకాంత్ గత నెల 28న పెద్దల సమక్షంలో నిశ్చితార్థం జరిగిందన్నారు. ఇరువురి పెద్దల సమక్షంలో ఉంగరాలు మార్చుకున్నారని, ఈ నెల 15వ తేదిన వివాహానికి నిర్ణయించినట్లు తెలిపారు. శ్రీకాంత్ తనకు శిరీషతో పెళ్లి ఇష్టం లేదని ఆయన తెలిపినట్లు తెలిపారన్నారు. ఆయనను తనకిచ్చి వివాహం చేస్తే చంపేస్తానని బెదిరించారని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీటింగ్‌కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిఐ తెలిపారు.

## బూదగవి రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**-కార్తీక చివరి సోమవారం కావడంతో కిటకిటలాడిన ఆలయం**



ప్రత్యేకాలంకరణలో రామలింగస్వామి మూలవిరాట్

ఉరవకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని బూదగవి గ్రామంలో వెలసిన రాష్ట్రంలోనే రెండవదిగా చెప్పబడే సూర్యనారాయణస్వామి ఆలయంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం కార్తీక శుద్ధ చతుర్ధశి చివరి సోమవారం స్వామివారికి విశేష పూజలు కొనసాగాయి. ఉదయం స్వామివారికి రుద్రాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజలు కొనసాగాయి. గ్రామంలో జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయ కమిటీ వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఆత్మహత్యా యత్నం చేసిన ఉపాధ్యాయుడు మల్లేష్‌కు పరామర్శల వెల్లువ

**-త్వరగా కొలుకోవాలని ఆకాంక్షించిన వివిధ పార్టీల నాయకులు**

ఉరవకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త





ఉపాధ్యాయుడు బి.మల్లేష్‌ను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి,జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ





పరామర్శిస్తున్న టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు, పాల్తూరు ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం తదితరులు

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సీపీఎస్ రద్దు చేయడం లేదని, ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలేదంటూ తీవ్ర మనస్థాపానికి గురై ఆత్మహత్యా యత్నంచేసి అనంతపురం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ సెకండరీ గ్రేడ్ టీచర్ బి.మల్లేష్‌కు పరామర్శల వెల్లువ కొనసాగుతోంది. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సోమవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి ఉపాధ్యాయుడు మల్లేష్‌ను పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావుతో ఆరా తీసి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆదివారం రాత్రి టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ఉపాధ్యాయుడు మల్లేష్‌ను పరామర్శించగా సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, పాల్తూరు గ్రామంలోని ఉపాధ్యాయుడు పనిచేస్తున్న ఎంపీయూపీ పాఠశాల హెచ్‌ఎం నారాయణస్వామి, సామాజిక కార్యకర్త పాల్తూరు ఆనందరాజు, డీజీహెచ్‌ఎస్‌ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, లత్తవరం మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ తదితరులు పరామర్శించి ఆయన ఆరోగ్యంపై ఆరా తీశారు. మల్లేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు రేషన్‌కార్డు లబ్దిదారుల ధర్నా

**-3 నెలలుగా రేషన్ అందడంలేదని ఆగ్రహించిన 3, 10వ వార్డుల మహిళలు**

ఉరవకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



తహశీల్దార్ శ్రీధరమూర్తి ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్న లబ్దిదారులు

గడిచిన 3 నెలల కాలంగా తమకు బియ్యం, ఇతర నిత్యవసర వస్తువులను ఎఫ్‌పీ షాపు డీలర్లు పంపిణీ చేయడంలేదంటూ పట్టణంలోని 3, 10వ వార్డులకు చెందిన రేషన్‌కార్డు లబ్దిదారులైన మహిళలు సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డిల ఆధ్వర్యంలో కార్యాలయం ప్రధాన ద్వారం ముందు బైటాయించి న్యాయం చేయాలంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డుల లబ్దిదారులైన బాధిత మహిళలు తహశీల్దార్ జి.శ్రీధరమూర్తి ముందు తమ గోడు వెల్లబోసుకున్నారు. తాము ఎండీయూ వాహనాలవద్దకు వెళ్లినా పట్టించుకోవడంలేదని మా గోడు ఎవరితో చెప్పుకోవాలో అర్థం కావడంలేదని వాపోయారు. తాము రెక్కాడితేగాని డొక్కాడని సామాన్య పేద కుటుంబాలకు చెందిన వారమని తాము ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్నే తింటున్నామన్నారు. రేషన్ బియ్యం అందకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రతినెలా నిత్యవసర సరకులు స క్రమంగా పంపిణీ జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన తహశీల్దార్ మాట్లాడుతూ సీఎస్‌డీటీతో మాట్లాడి ఆయా డీలర్లతో సమావేశం నిర్వహించి అందరికీ రేషన్ సక్రమంగా సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

## ఘనంగా పడిపూజ కార్యక్రమం

అగళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



మండల పరిధిలోని ఎంఎం పాళ్యం గ్రామంలో అయ్యప్పస్వాములు పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామితోపాటు విఘ్నేశ్వరుడు, సుబ్రహ్మణ్య స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. అయ్యప్పస్వామి ప్రత్యేకత ఏమిటంటే 18 మెట్లు కావున 18 మెట్లను అరటి బోదలతో తయారు చేసి వాటిని రంగురంగు పూలతో అలంకరించారు. రథం ద్వారా అలంకరించిన విగ్రహాలను పుర వీధుల గుండా తిప్పారు. అనంతరం భజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వాములపై భక్తి గీతాలను భజన రూపంలో నృత్యం చేస్తూ పాడినపాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పడిపూజ, మంగళ హారతి అనంతరం అయ్యప్పస్వాములు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## పావగడలో విశ్వమానవ హక్కుల దినోత్సవం

పావగడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పావగడ తహశీల్దార్ కార్యాలయంలో ఆదివారం తహశీల్దార్ వరదరాజు అధ్యక్షత వహించి విశ్వ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వరదరాజు మాట్లాడుతూ.. రాజ్యాంగంలో పొందుపరచిన తమ హక్కులను కొంత మంది దుర్వినియోగం చేసుకుంటున్నారని తన అభిప్రాయాన్ని వ్యవహరించారు. తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ విద్య, ఆరోగ్య హక్కులను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ప్రతి మనిషజ కలిగి ఉన్న హక్కులను ఈ సందర్భంగా ఆయన వివరించారు. లాయర్ దివ్య మాట్లాడుతూ.. మనిషి మనిషిగా ప్రవర్తించాలీని సామాజిక బాధ్యతను, భద్రతను కాపాడాలని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఎస్సైస గురునాథ్, బిఆర్సి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రు ఆధ్వర్యంలో పల్లె వాసులతో సంవాద కార్యక్రమం

**- తాలూకాలోని వైయస్ హొసెకోటె హోబిళి**

పావగడ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



పల్లె వాసులతో సంవాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు

మరదాసహళ్లి గ్రామంలో సోమవారం ఆమ్‌ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రు ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పల్లె వాసులతో పంచాయితీ కట్ట సంవాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మరదాసన హళ్లి మహిళలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ గృహలక్ష్మి యోజనలోని 2000 రూపాయలు సరిగా రాలేదని వారి దృష్టికి తీసుకొచ్చారు. ఇంకా రోడ్లు సరిగా లేవని పాఠశాలల్లో కూడా ఉపాధ్యాయులు కొరత ఉందని 10 కెజిల బియ్యం ఇస్తామని ఇవ్వలేదని రెండు కెజిల రాగులు ఇస్తే వాటిలో సగభాగం దుమ్ము, ధూళి ఉంటుందని వారి దృష్టికి తెచ్చారు. ఇంకా అనేక సమస్యలను వారితో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా చంద్రు మాట్లాడుతూ.. ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే విద్యా వంతులు కావాలని ప్రజలకు ఉన్నత విద్యను అందించాలన్నారు. ప్రజలకు విద్య, వైద్యం, ఉచితంగా ఇవ్వాలన్నారు. అప్పుడే ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలపడతారన్న అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు. కానీ ప్రైవేటు విద్యా సంస్థలు ఆసుపత్రులు రాజకీయ నాయకులవే ఉండడంతో ప్రభుత్వ విద్యా సంస్థలకు ఆసుపత్రులకు ప్రాధాన్యత ఇవ్వలేదని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు కనీసవసతులు కూడా లేవన్నారు. ఈ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంఘటనా కార్యదర్శి రామాంజినప్ప మాట్లాడుతూ.. తాలూకాలో అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయిందని లంచం ఇవ్వనిదే ఏ ప్రభుత్వ కార్యాలయంలో కూడా అధికారులు పనిచేయరని విమర్శించారు. ఎన్నో సంవత్సరాల నుంచి కొంత మంది అధికారులు ఇక్కడే ఉండి అవినీతికి పాల్పడుతున్నారని వారిని వెంటనే బదిలీ చేయాల్సిన అవసరం ఉందన్నారు. తాలూకాలోని అనేక గ్రామాలలోని పాఠశాలలు పాడుబడిపోయాయని వాటిని మరమ్మత్తు చేయించాలన్న ఆలోచన కూడా ఇక్కడ ప్రజా ప్రతినిధులకు లేదని ఉపాధ్యాయుల కొరత కూడా ఉందన్నారు. వీట ంటిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్తామన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంఘటన కార్యదర్శి బిటి నాగన్న, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుశలస్వామి, తుమకూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు సయ్యద్‌భాను, తాలూకా అధ్యక్షుడు గోపాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ నాయకులతో సిఐ సురేష్ సమావేశం

పావగడ, డిసెంబర్11 ప్రభాతవార్త



సమావేశంలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు

పావగడ పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీల సమస్యలపై దళిత సంఘాల నాయకులతో సమావేశం పావగడ పట్టణ పోలీస్‌స్టేషన్ ఆదివారం ఎస్సీ, ఎస్టీ సమస్యలపై దళిత సంఘాల నాయకులతో సిఐ సురేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తాలూకాలో అనే గ్రామాలలో పాఠశాలల సమీపంలోనే అక్రమంగా మద్యం అమ్ముతున్నారని, దళిత కాలనీలలో కూడా అక్రమ మద్యం కొనసాగుతున్నట్లు పోలీసుల దృష్టికి తీసుకొచ్చారు. వీటిని అరికట్టాలని కోరారు. కళాశాలల వద్ద పోకిరిలతో విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పోలీస్‌స్టేషన్‌లో మధ్య వర్తుల హవా ఎక్కువైందని వీటిని అరికట్టాలని కోరారు. ఇంకా అనేక సమస్యలను సిఐ సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా డిజెఎస్ నారాయణప్ప, సికె పుర హనుమంతరాయ, కన్నమేడి కృష్ణమూర్తి, పాత లింగప్ప, హమాలీరామాంజి, కంప్యూటర్ నాగరాజు, మద్దిలేటప్ప తదితరులు ఉన్నారు.

## ఘనంగా కార్తిక దీపోత్సవాలు

అగళి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



శంకరేశ్వరస్వామికి దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అగళి శంకరేశ్వర స్వామి ఆలయంలో చివరి కార్తిక సోమవారం సందర్భంగా స్వామికి భక్తులు కార్తిక దీపాలను వెలిగించారు. ఆలయం లోపల, బయట కార్తిక దీపాలతో వెలుగులు నింపారు. ముఖ్యంగా మహిళలు దీపం వెలిగించడంతోపాటు దీపాన్ని కుంకుమ, పసుపులతో అలంకరించారు. ఉసిరి కాయలతో కార్తిక దీపాలను వెలిగిస్తే ఐశ్వర్యం సిద్దిస్తుందని మహిళల విశ్వాసం. తెల్లవారుజామునుంచే దేవాలీయంలో కార్తిక దీపాలను వెలిగించారు. స్వామి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో, పత్రాలను వెలిగించారు. మధూడి వీరభద్రస్వామి దేవాలయంలో కూడా చివరి కార్తిక సోమవారం సందర్భంగా ఆలయం లోపల కార్తికదీపాలను వెలిగించారు. స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. అదేవిధంగా కొమరేపల్లి, అగళిఆంజినేయస్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వర స్వామి ఆలీయంలో కూడా కార్తిక దీపాలను వెలిగించారు. కార్తిక మాసం శివునికి ప్రీతి క రమైన మాసం. ఈ మాసంలో తెల్లవారు జామున చన్నీటి స్నానం ఆచరించి దేవాలయాల్లో కార్తిక దీపాలను వెలిగిస్తే అంతా మ ంచే జరుగుతుందని శివుడంటే శుభకరమని,మంగళకరమని, అందుకే కార్తిక మాసంలో దీపాలు అభివృద్ధికి సంతోషానికి సుఖానికి చిహ్నాం కావున కార్తిక దీపాలకు అంత ప్రాసిస్త ్ం ఉంది. మహా మంగళ హారతి అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణ చేశారు.

## యువగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు పూర్తి కావడం పట్ల గుత్తిలో సంబరాలు



ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సమావేశమైన దృశ్యం

గుత్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యవగళం పాదయాత్ర 3 వేల కిలోమీటర్లు పూర్తి అయిన సందర్భంగా గుత్తిలో సోమవారం టిడిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నాయి. ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఆయన విగ్రహానికి టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, గుంతకల్లు పార్టీ పట్టణ కన్వీనర్ బండార్ ఆనంద్‌లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాదయాత్రలో నారా లోకేష్‌కు వస్తున్న జనాదరణతో వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సంసిద్ధులయ్యారని వారు పేర్కొన్నారు. అనంతరం గుత్తిఆర్‌ఎస్‌లోని సూరసింగనపల్లి కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్య క్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. తేదేపా ప్రకటించిన మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు అందచేసి టిడిపిని గెలిపించాలని వారు కోరారు. ఈ కార్య క్రమంలో తెలుగుయువత కన్వీనర్ కరిడికొండ సధాకర్‌నాయుడు, మాజీ సర్పంచు సుంకన్నయాదవ్, మాజీ ఎంపిటిసి సంజప్ప, నాయకులు జగదీష్, అన్వర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు ఆత్మహత్య యత్నం శోచనీయం

**- జగన్‌మోహన్‌రెడ్డి అనాలోచిత చర్యల వల్ల రోడ్డున పడ్డ ఉద్యోగ ఉపాధ్యాయులు - శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి**

పెనుకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



బికె.పార్థసారధి (ఫైల్‌ఫోటో)

ఉపాధ్యాయుడు లోకేష్ ఆత్మహత్యయత్నం చేయడం శోచనీయమని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారధి అన్నారు. సోమవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో సిపిఎస్ రద్దు చేసి, ఓపిఎస్ అమలు చేస్తామని, ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్‌సి, డిఎలు సకాలంలో ఇస్తామని హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ కుటుంబ సభ్యులు వైసిపికి ఓట్లు వేసి గెలిపించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి సిపిఎస్ రద్దు చేయకుండా ఉద్యోగులను, ఉపాధ్యాయులను మోసం చేశారని ఆయన విమర్శించారు. జగన్ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి సిపిఎస్ రద్దు విషయం మీద జగన్‌కి అవగాహన లేదని, అది అంత సులభం కాదు అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనంతపురం జిల్లా, ఉరవకొండకు చెందిన ఉపాధ్యాయుడు మల్లేష్ పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నం చేయడం చాలా బాధాకరం అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు చేస్తున్న మోసాన్ని భరించలేక ఆత్మహత్య చేసుకుంటున్నట్లు, తన చావుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కారణం అని ఒక లేఖ రాయడం ఉద్యోగులు ఉపాధ్యాయులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పట్ల ఉన్న వ్యతిరేకత స్పష్టం అవుతోందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అనాలోచిత చర్య వల్ల ఉద్యోగుల, ఉపాధ్యాయుల కుటుంబాలు రో డ్డున పడ్డారని ఆయన వివరించారు.

## మాట తప్పాడు.. మడమ తిప్పాడు.. హామీలు ఎగ్గొట్టాడు

**- ఉపాధ్యాయులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి క ఆరణం జగన్**

**- టిడిపి రాష్ట్ర కార్య నిర్వహక కార్యదర్శి సవిత**

**- యువగళం పాదయాత్ర 3వేల కి.మీ చేయడంతో సంబరాలు**

పెనుకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



సంబరాలు జరుపుకుంటున్న టిడిపి శ్రేణులు



మాట్లాడుతున్న సవిత

మాట తప్పాడు.. మడమ తిప్పాడు.. హామీలు ఎగ్గొట్టాడు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఎద్దేవా చేశారు. నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు దాటడంతో సవిత ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వం సృష్టించిన అడ్డంకులను అధిగమిస్తూ ప్రజలే సైన్యంగా యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు మైలురాయి చేరుకోవడం ఆనందదాయకమన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీలో వణుకు పుడుతోందని ఆమె మండి పడ్డారు. ఉపాధ్యాయులు ఇబ్బందులతో ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితికి జగన్‌రెడ్డి తీసుకొచ్చారని ధ్వజమెత్తారు. నా చావుకు సీఎం జగనే కారణమంటూ లేఖ రాసి మల్లేష్ ఆత్మహత్యయత్నం చేసుకోవడం శోచనీయమన్నారు. సీపీఎస్ రద్దు, టీచర్లకు జీతాలు సరిగా ఇవ్వకుండా వేదిస్తున్నారంటూ మల్లేష్ లేఖ రాసి ఆత్మహత్య యత్నం చేయడం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మరని ఆమె దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉరవకొండ, వెలిగొండ గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

**-కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించిన అధికారులు**

ఉరవకొండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ఉరవకొండ పట్టణంతో పాటు మండల పరిధిలోని వెలిగొండ గ్రామాల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొనసాగింది. గ్రామాల సర్పంచులు మీనుగ లలిత, వీరాంజినేయులు అధ్యక్షతన జరిగిన గ్రామ సభల్లో ఎంపీడీఓ, మండల నోడల్ అధికారి యం.డి.అమృత్‌రాజ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్య క్రమాల గూర్చి ప్రజలకు వివరించారు. ఆయా పథకాల ద్వారా ఎంతమంది లబ్దిపొందారో వివరించి లబ్దిపొందని వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్నాయని ప్రతినెలా బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఏదైనా కారణంచేత పథకాల ద్వారా లబ్దిచేకూరని వారు ఉంటే వారి వివరాలను నమోదు చేసుకొని వారికి లబ్ది చేకూరేలా చేస్తామన్నారు. ఈ సంద్బంగా వికసిత్ భారత్ కేంద్ర పథకాలను ప్రత్యేక ప్రచార రథంలోని ఎల్‌ఈడీ ద్వారా ప్రదర్శించి ప్రతీజ్ఞ చేయించారు. గర్భవతులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఈఓఆర్డీ పి.చంద్రమౌళి, వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏఈ శ్రీనివాసులు, మండల వ్యవసాయాధికారి జి.శుభకర్, వైకేపీ ఏపీఎం శివయ్య, ఉపాధిహామీ ఏపీఓ విమల, మండల విద్యాధికారి-2 రమాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌రాజమ్మ, రాకెట్లపీహెచ్‌సీవైద్యాధికారి వెంకటేష్‌నాయక్, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి బి.కోదండరామిరెడ్డి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దేశ సుస్థిరతకు యువతే ప్రధానం

గుత్తి, డిసెంబర్ 11 ప్రభాతవార్త



విద్యార్థులు హాజరైన దృశ్యం

భారత దేశం స్వాతంత్ర్యం సాధించి వంద సంవత్సరాలు పూర్తి కావస్తున్న తరుణంలో దేశంలో ఆర్థికాభివృద్ధి, సామాజిక పురోగతి, సుస్థిరతకు యువతే ప్రధానమని ప్రధాని నరేంద్రమోడి వీడియోకాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. స్థానిక గుత్తి శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం వాయిస్ ఆఫ్ యూత్ కార్య క్రమంలో భాగంగా విక్షిత్ భారత్ 2047 కార్యక్రమంలో భాగంగా ఆయన అధ్యాపకులు, విద్యార్థులతో సంభాషించారు. దేశవ్యాప్తంగా పలు యూనివర్సిటీలు, కళాశాలల్లో ఏక సమయంలో ఈ కార యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన లక్ష్యసాధనలో యువత ప్రాధాన్యత వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వికె పద్మావతి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, పాల్గొన్నారు.

## బియ్యం పంపిణీలో నష్టపోతున్న డీలర్లు

**- పట్టించుకోని అధికారులు**

గుడిబండ, డిసెంబర్ 11 ప్రభాతవార్త



తక్కువగా ఉన్న బియ్యం బస్తా

ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఉచిత బియ్యం పంపిణీ వ్యవస్థలో డీలర్లుచాలా ఇబ్బందులకు గురవుతున్నారు. స్టాక్ పాయింట్ల నుంచి డీలర్లకు అందుతున్న బియ్యం బస్తాలలో నుండి దాదాపు ఒక బస్తాకు 2 నుంచి 4 కెజిల వరకు తక్కువగా బియ్యం వస్తున్నాయని అందువల్ల నెలకు 6 నుంచి 7 క్వింటాళ్ల వరకు బియ్యం తక్కువగా వస్తోందని దీంతో బయటి మార్కెట్‌లలో బియ్యంకొనుగోలు చేసి లబ్దిదారులకు పంపిణీ చేస్తున్నామని కావున సంబంధిత శాఖ అధికారులు చొరవ తీసుకుని డీలర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయంపై గుడిబండ మండల పరిధిలోని కెఎన్ పల్లి గ్రామంలోని డీలర్‌కుమార్ మాట్లాడుతూ.. స్టాక్ పాయింట్ల నుంచి డీలర్లకు అందుతున్న బియ్యం సరఫరాలో వ్యత్యాసం ఉందని ఈ సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారని తెలిపారు. మరి ఉన్నతాధికారులు ఈ విషయంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాలి.

## నేటి నుంచి పోస్టల్ సిబ్బంది నిరవదిక సమ్మె

తాడిమర్రి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఆల్ ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్, నేషనల్ యూనియన్ ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ సంయుక్త ఆధ్వర్యంలో నేటి నుంచి నిరవదిక సమ్మె చేస్తున్నట్లు జిడిఎస్ ఉద్యోగులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సమస్యలను కేంద్రప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సమ్మె చేస్తున్నట్లు జిడిఎస్ ఉద్యోగులు తెలిపారు. తమ సమస్యలు అయిన సివిల్ సర్వెంట్ హోదా ఇవ్వాలని, ప్రతి రోజు 8 గంటల పని ఇవ్వాలని తదితర డిమాండ్లను చేశారు. అలాగే 12/24/36 అదనపు సర్వీసు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని అలాగే ఉద్యోగులకు 5లక్షల ఇన్సురెన్స్, 5 లక్షల గ్రాడ్యూటీలు ఇ వ్వాలని, 180 రోజుల వరకు సెలవులను నగదుగా మార్చుకోవడానికి అవకాశం కల్పించాలని, కుటుంబ సభ్యులకు వైద్య సదుపాయం కల్పించాలని వారు కోరారు. కమిలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బంచింగ్ పద్దతిని అమలు చేయాలని కోరారు. జిడిఎస్ కాంట్రిబ్యూషన్ డిపార్ట్‌మెంట్ 10 శాతం కాంట్రిబ్యూషన్, ఇన్‌సెంటివ్ ఇవ్వాలని, కమిషన్ పద్దతినిరద్దు చేసి ఆర్‌టిఎల్‌ఐ, ఐటిబివి, టిఎల్‌ఐ, ఎన్‌ఆర్‌జిఎస్ స్కీముల్లో అన్ని రకాల సేవింగ్స్‌ను పనిభారంలోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వేతన కమిటీలో జిడిఎస్‌లకు అమలు కాని అంశాలను అమలు చేయాలని, టార్గెట్స్ మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేదింపులు ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది లక్ష్మినారాయణ, మరువపల్లి రామ్మోహన్‌రెడ్డి, వేణుగోపాల్, బాలఓబులు, నారాయణస్వామి, పక్కీరప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు న్యాయమైన పరిష్కారం చూపండి- డిఆర్ఓ

శ్రీసత్యసాయిజిల్లా, డిసెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:



స్పందనలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిఆర్ఓ కొండయ్య

జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాలకు విచ్చేసి తమ సమస్యలను అర్జీలుగా అందించే ప్రజల ఫిర్యాదులకు న్యాయమైన పరిష్కారం చూపాలని శ్రీసత్యసాయి జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజలకు 278 అర్జీలను డిఆర్ఓ కొండయ్యతో పాటు, గ్రామవార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమాట్, డిఆర్‌డి ఎపిడి నరసయ్య, సిపిఓ విజయ్‌కుమార్, జిల్లా అధికారులు స్వీకరించారు. ఆయా అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలని, అర్జీదారులు సంతృప్తి పడేలా నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు.

## లా నేస్తం ద్వారా యువ న్యాయ వాదులకు సాయం

పుట్టపర్తి, డిసెంబర్ 11, ప్రభాతవార్త



వైఎస్ఆర్ లానేస్తం ధృవపత్రాలను అందిస్తున్న దృశ్యం

నూతనంగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువ న్యాయవాదులకు లా నేస్తం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని గ్రామ, వార్డు సచివాలయాల కో ఆర్డినేటర్ శివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు వైఎస్ఆర్ లా నేస్తం పథకంను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ పథకం క్రింద జిల్లా వ్యాప్తంగా అర్హులైన 37 మంది న్యాయవాదులకు రెండవ విడతలో భాగంగా తొలిసారి ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున రూ.1,85,000లను జూనియర్ న్యాయవాదుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలకు చెందిన జూనియర్ న్యాయవాదులకు ఆయన లబ్ధిదారులకు మంజూరైన ధృవపత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ, న్యాయవాదుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని, గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని వైఎస్ఆర్ లా నేస్తం పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా కొత్తగా లా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన జూనియర్ లాయర్లు యేడాదికి రూ.60 వేల చొప్పున రెండు విడతలుగా చెల్లిస్తూ మూడేళ్ళకుగాను రూ.1,80,000లు స్టైఫండ్‌గా అందిస్తున్నారని, ఈ పథకాన్ని అర్హులైన జూనియర్ లాయర్లు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం అర్హులైన జూనియర్ న్యాయవాదులకు జులై 2023 నుండి డిసెంబర్ 2023 వరకు ఒక్కొక్కరికి రూ.30 వేల లబ్ధి చేకూరనున్నట్లు తెలియజేశారు.

## నేడు లక్ష దీపోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

అమరాపురం,డిసెంబర్ 11,ప్రభాతవార్త:

మండల సరిహద్దున ఉన్న పూజార మద్దన హళ్లీ శ్రీ సిద్దారుడ శివానంద మందిరంలో మంగళవారం జరిగే కార్తీక మాస లక్షదీపోత్స వేడుకలను విజయవంతం చేయాలని మాజీ ఎంపిపి మీనాక్షి రామిరెడ్డిలు కోరారు. ఈ కార్యక్రమాలు సద్గురు చిదానంద భారతి స్వామి, అభినవ సిద్దారుడ స్వామి, చిత్భానంద స్వామిల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మంగళవారం తెల్లవారుజాము నుండి పంచముఖి లింగం మరియు సిద్ధారుడ, శివానంద సద్గురు మూర్తులకు జలాభిషేకం, విశేషా అలంకరణలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

## - పోస్టర్లను ఆవిష్కరించిన సిపియం నాయకులు

ఒబుళదేవరచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త : ఈ నెల 15న విజయవాడలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా రక్షణ భేరి మహా ప్రదర్శన, బహిరంగ సభలను విజయవంతం చేయాలని సిపియం పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఆ పార్టీ సీనియర్ నాయకులు వివి రమణ, సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు, అధ్యక్షుడు కుళ్లాయప్ప, దేవాన్ష్ తదితరులు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రానికి ద్రోహం చేసిన మతోన్మాద బిజేపి ఓడించాలని, బిజేపికి కొమ్ముకాస్తున్న పార్టీలను వ్యతిరేకిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాలపై పోరాటం చేసే దిశగా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐకమత్యంతో ప్రజారక్షణ భేరి నిర్వహిస్తున్నామన్నారు. 15వ తేదీ ఉదయం 10 గంటలకు బిఆర్‌టిఎస్ రోడ్డు నుండి మహాప్రదర్శన ప్రారంభమై అనంతరం 11 గంటలకు యంబి స్టేడియంలో ప్రజారక్షణ భేరి బహిరంగ సభ నిర్వహిస్తు న్నామన్నారు. సిపియం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపియం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు ఈ కార్యక్ర మంలో పాల్గొంటు న్నారన్నా రు. కావున ప్రజలు, వామ పక్ష పార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రజారక్షణ భేరి కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు.



గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న సిపియం పార్టీ నాయకులు

## నాదెండ్ల మనోహర్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ తెలిపారు. సోమవారం జనసే న పార్టీ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశ ంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్నంలో నాదెండ్ల మనోహర్‌ను హోటల్ నుంచి బయటికి పోనివ్వకుండా పోలీసులు నిర్బంధించి అరెస్టు చేయడం సమంజసం కాదన్నారు. ఎంపి నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌కు వాస్తు ప్రకారం రో డ్డు ఉండకూడదని, ఫైవున్ జంక్షన్ రోడ్డు మూసి వేయడం దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నూతన రోడ్లు నిర్మించలేదని, ఉన్న రోడ్లను మూసివేస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎ న్నికల్లో వైకాపాను బంగాళా ఖాతంలో కలిపేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవికుమార్, రవీంద్రనాయక్, మహేష్, రవీంద్ర, చెక్కా రమణ, గంగరాజు, వంశీ, బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భైరవ ప్రసాద్

## తంగేడుకుంట పంచాయితీకి మహార్దశ

### - రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

ఒబుళదేవరచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త : మండల పరిధిలోని తంగేడుకుంట పంచాయితీకి మహార్థశ వరించినట్లు సర్పంచ్ అబీదాభాను పేర్కొన్నారు. సర్పంచ్ అబిదాభాను, ఎంపిటిసి రమణయ్య, వైసిపి నాయకులు భారతి సిమెంట్ రఫీలు శనివారం తంగేడుకుంటలో రూ కోటి 74 లక్షలతో మంజూరైన సిమెంట్ రోడ్డు పనులకు పూజా కార్య క్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పంచాయితీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో సిమె ంట్ రోడ్లు వేయనున్నామన్నారు. అంతే కాకుండా గ్రామాల్లో మౌళిక వసతులు వీధిలైట్లు ఏర్పాటు, తాగునీరు, డ్రైనేజి సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె తెలిపారు. సిమెంట్ రోడ్డు మంజూరుకు కృషి చేసిన వైసిపి నాయకులు ఎంపిటిసి రమణయ్య, రఫీకి గ్రామస్తులు, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో శాలువలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

## డివైఈఓను కలిసిన అపుస్మా నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

అనంతపురం డిప్యూటీ డీఈఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావును సోమవారం అపుస్మా జిల్లా అధ్యక్షులు కుసుమ పుల్లారెడ్డి ఆధ్వర్యంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తె లియజేశారు. అదే విధం గా ప్రైవేట్ స్కూల్స్ ఎదుర్కొం టున్న సమస్యలను డిప్యూటీ డీఈఓకు తెలియజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించడంతో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అపుస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, స్టేట్ కన్వీనర్ నాగరాజు,జిల్లా జనరల్ సెక్రెటరీ రవిశంకర్ ప్రసాద్, నాయకులు సూర్యనారాయణరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, నవతా నారాయణరెడ్డి, కూడేరు లోకనాథ్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.



డివైఈఓకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

## ఉపాధ్యాయుడు ఆత్మహత్యయత్నంపై ప్రభుత్వం నోరు విప్పాలి : సాకే హరి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

.ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలం కావడం వల్లనే ఉపాధ్యాయుడు ఆత్మ హత్యయత్నం చేశాడని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తెలిపారు. సోమవారం ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఉపాధ్యాయుడు మల్లేష్‌ను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పరామర్శించి సాకే హరి మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రభుత్వం అనేక హామీలు ఇవ్వడం వాటిని అమలు పరచడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా మల్లేష్ ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించడం జరిగిందన్నారు. అధికారంలోకి రావాలని తలంపుతోనే అబద్ధపు ప్రచార హామీలను నమ్మబలికిస్తూ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పాలన తీరు మార్చుకోకపోతే ఎన్నికల్లో పరాజయం తప్పదని హెచ్చరించారు.



ఉపాధ్యాయున్ని పరామర్శిస్తున్న సాకే హరి

## శివాలయాల్లో పోటెత్తిన భక్తులు

### - కార్తిక మాసం చివర సోమవారం కావడంతో కిటకిటలాడిన ఆలయాలు









అనంతపురం శివారులోని చెరువు కట్ట వద్ద ఉన్న కాశీ విశ్వేశ్వర ఆలయంలో కిటకిటలాడుతున్న భక్తులు

అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

కార్తిక మాసం చివరి సోమవారం, మాస శివరాత్రి కావడంతో శివాల యాల్లో భక్తులు పోటెత్తారు. సోమవారం ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు శివాలయాల్లో భక్తులు దర్శనం కోసం క్యూ కట్టారు. శివాలయాలతో పాటు ఇతర ఆలయాల్లో కూడా సోమవారం రోజు ప్రత్యేక పూజల్లో పాల్గొ నానరు. మహిళా భక్తులు భక్తి శ్రద్దలతో ఒత్తులు పెట్టి దీపాలు వెలిగించారు. అనంతపురం నగరంలోని ఫస్ట్ రోడ్డు శివాలయంతోపాటు, చెరువుకట్ట వద్ద ఉన్న కాశీ విశ్వేశ్వరస్వామి, పంపునూరులో ఉన్న సుబ్రహ మ్మణ్యేశ్వర స్వామి, ఆలయాల్లో భక్తులు భక్తి శ్రద్దలతో పాల్గొన్నారు. కార్తిక మాసం చివరి సోమ వారం రోజు మాస శివరాత్రి కూడా రావడంతో భక్తులు ఎక్కువ సంఖ్యలో పూజల్లో పాల్గొనానరు. అదే విధంగా అనంతపురం జిల్లాలోని వివిధ శివాల యాలతోపాటు ఇతర ఆలయాల్లో కూడా భక్తులు పూజల్లో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కరాటా పోటీలలో హరీష్ విద్యార్థుల ప్రతిభ

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

జాతీయ స్థాయి కరాటా పోటీలలో హరీష్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు కరాటే మాస్టర్లు తెలిపారు. ఆదివారం కర్ణాటక రాష్ట్రం గౌరిబిదనూరులో ఆర్గనైజర్ చంద్రశేఖర్, నేతాజీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో వైట్ బెల్ట్ కతాస్ విభాగంలో వేమన్, శివ, వినయ్, నాగచైతన్య, వంశీ, దీక్షిత్, గోల్డ్ మెడల్ సాధించారు. షమీర్, కార్తిక్, అస్లామ్, కాప్రితీస్, నజీస్, షాబాస్ సిల్వర్ మెడల్ సాధించారు. అమ్మాయిలు కతాస్ విభాగంలో షాలిని, జ్యోతిలు గోల్డ్‌మెడల్ సాధించగా లహరి సిల్వర్ మెడల్ సాధించినట్లు వారు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు కరస్పాండెంట్ కిరణ్ చేతులు మీదుగా దృవీకరణ పత్రాన్ని, మెడల్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ అక్బర్ అలీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం పనిదినాలను 200రోజులకు పెంచాలి

కదిరి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

గ్రామీణ ఉపాధిహామీ పథకం పని దినాలను 200 రోజులకు పెంచాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదరి ్శషానవాజ్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆర్డిఓ వంశీకృష్ణతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరువు నివారణ కొరకు ఉపాధిహామీ పనులను తక్షణమే ప్రారంభించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అష్రాఫ్, కదిరప్ప, నాగేంద్ర, మునికుమార్, పవన్‌కుమార్, ఉపేంద్ర, హైదర్‌వలి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.



ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## నాదెండ్ల మనోహర్ అరెస్ట్ అక్రమం

### - జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

అనంతపురం ఓల్డ్ టౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

విశాఖపట్టణంలో టైకూన్ సెంటర్ రోడ్డు మూసివేతను నిరసనగా జనసేనపార్టీ నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చిన క్రమంలో టైకూన్ సెంటర్‌కు వెళ్లేందుకు ప్రయతి ్నంచిన జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్‌ను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడం అక్రమమని జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య ఖండిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రతిపక్షనేతలపై పోలీసుల దౌర్జన్యం సరికాదన్నారు. వైసిపి నేతల ఆస్తులకు వాస్తుదోషం వుంటే ఏకంగా రోడ్డునే మూసివేస్తారా ఇది వైసిపి అరాచకాలు ఏ స్థాయిలో వున్నాయో అర్థమవుతోందన్నారు. రాష్ట్రంలో రూల్ ఆఫ్ లా అమలు కావడంలేదని ప్రజా ప్రయోజనాల కోసం ఉపయోగించాల్సిన చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కేటాయించిన నిధులను కూడా వైసిపి ప్రభుత్వం దారి మళ్లించి అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విశాఖపట్టణం టైకూన్ సెంటర్ రహదారిని పునరుద్దరించాలని, అరెస్ట్ చేసిన జనసేన నాయకులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న అంకె ఈశ్వరయ్య

## పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫాం పంపిణీ

ఒబుళదేవరచెరువు, నవంబర్ 11, ప్రభాతవార్త : మండల కేంద్రంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గ్రామ సచివాలయం వద్ద శనివారం పంచాయితీ సర్పంచ్ ముద్దలపల్లి గోవిందు, పంచాయితీ కార్యదర్శి రామలింగారెడ్డిలు యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు. పగడాలవారిపల్లికి చెందిన రెడ్డిపల్లి శ్యాంప్రసాద్‌రెడ్డి యూనిఫాంలను ఉచితంగా అందచేసి తన ఉదారతను చాటుకున్నాడని సర్పంచ్ గోవిందు ఈ సందర్భంగా తెలియచేశారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యయత్నం సరికాదు

### - ప్రభుత్వ వ్యతిరేక ఓటుతోనే పరిష్కారం
### - రాబోయే ఎన్నికల్లో జగన్ ఇడుపుల పాయకే పరిమితం - - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

.ప్రభుత్వ, ఉపాధ్యాయులకు తమకు ఏదైనా సమస్య ఉన్న ప్పుడు ఆత్మహత్య యత్నం సరికాదని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓ టుతోనే సమస్య పరిష్కారం అవుతు ందని సిపిఐ రాష్ట్రకార్యదర ్శి కె.రామకృష్ణ పేర్కొ న్నారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఆత్మహత్య యత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయ బోయ మల్లేష్‌ను సోమవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు సిపిఎస్‌నురద్దు చేస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత సిపిఎస్‌ను రద్దు చేయకుండా ప్రభుత్వ ఉపాధ్యాయుల ఉద్యోగులను తీవ్రంగా మోసం చేసిన సంగతి తెలిసిందే అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిలు సి.నారాయణస్వామి, నగర అధ్యక్షులు ఎస్.శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయున్ని పరామర్శిస్తున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

## ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు

యాడికి(తాడిపత్రి), డిసెంబరు11,ప్రభాతవార్తః ప్రభుత్వం మంజూరు చేసిన జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణం చేపట్టడంలో జరుగు తున్న జాప్యంపై లబ్ధిదారులు సోమవారం అధికారులను నిలదీశారు. ఎన్నికలు సమీపి స్తున్న వేళ ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు నిర్మిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణంలో మూడవ ఎంపికలో భాగంగా యాడికి-చందన రోడ్డులో 20 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. పిన్నేపల్లి రోడ్డులో నిర్మాణాలు సాగుతున్నా చందన రోడ్డులో ఇంకా నిర్మాణాలే ప్రారంభం కాకపోవడంపై అధికారుల ఎదుట లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనల ప్రకారం రూ. 35 వేలు చెల్లించినా పనులే ప్రారంభం కాలేదని వారు వాపోయారు. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న గుత్తేదారు పిన్నేపల్లి రోడ్డులో చేపట్టిన ఇళ్ల నిర్మాణాలతోనే తలమునకలవుతున్నట్లు, చందన రోడ్డులో నిర్మాణాలు ఇప్పట్లో పూర్తయ్యేలా కనిపించడం లేదని లబ్ధిదారులు నిర్ణయానికి రావడంతో అధికారులతో వాదనకు దిగారు. ఈఓఆర్డీ వెంకటేష్, హౌసింగ్ ఏఈ ప్రశాంతకుమార్‌లు లబ్ధిదారులతోనూ, నూతన గుత్తేదారు భోగాతి బ్రహ్మానందరెడ్డితో చర్చించి త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టి జనవరి నెలాఖరుకు పూర్తి చేసేలా నిర్ణయం తీసుకు న్నారు. దీంతో లబ్ధిదారులు సంతృప్తిగా వెనుదిరిగారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న అధికారులు, గుత్తేదారు..!

## రథోత్సవానికి హాజరైన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

యల్లనూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని 85 నిట్టూ రు గ్రామంలో కార్తీకమా సం నాల్గవ సోమవారం పురస్క రించుకుని రథోత్సవాన్ని ఘన ంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయనను యువనాయ కులు రవి శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మా నించి స్వాగతం పలికారు. అనంతరం ఆయ న పూజల్లో పాల్గొని శివున్ని దర్శించుకున్నారు. ఈ రథోత్సవంలో ఆయన వెంట కేశవరెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు వున్నారు.



హర్షవర్ధన్‌రెడ్డిని సన్మానించిన దృశ్యం

## కార్తీకవనభోజన కార్యక్రమానికి హాజరైన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరిం చుకుని సోమవారం తాడిపత్రి పట్టణంలోని శ్రీకృష్ణదేవ రాయల బలిజ కళ్యాణమం డపంలో బలిజ సంఘం ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్తీక మనభోజనోత్సవ కార్య క్రమానికి యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర ్భంగా ఆయనకు బలిజ సంఘం నాయకులు సాదరంగా స్వాగతం పలికారు. అనం తరం హర్షవర్ధన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు, పెద్దఎత్తున బలిజ కులస్తులు పాల్గొన్నారు.



కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## శివాలయాల్లో ప్రత్యేక పూజలు

యల్లనూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పాతపేట శ్రీబసవేశ్వరస్వామి ఆలయంతో పాటు కోటవీధిలోని శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం చివరి నాల్గవ సోమవారం పురస్కరించుకుని శివునికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహిం చారు. అధిక సంఖ్యలో భక్తులు ఆల యాలకు చేరుకుని శివున్ని దర్శిం చుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దృశ్యం

## గౌరీశంకర ఆలయంలో ప్రత్యేకపూజలు

యాడికి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

కార్తీకమాసం పురస్కరించుకుని సోమవారం మండల వ్యాప్తంగా భక్తులు ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా రాయలచెరువు గ్రామంలోని గౌరీశం కరాలయంలో స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, ఆకు పూజలు, బిందెసేవ, సహస్ర నామ కుంకుమార్చన, గౌరీశంకరుల కథ అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ కార ్యక్రమంలో అర్చకులు మఠం రుద్రయ్య, మఠం మల్లికార్జున, కిట్టుస్వామి, గోపిస్వామి, భక్తులు రామసుబ్బయ్య, నారాయణస్వామి, ఆదినారాయణ, వెంకటేష్, శ్రీనివా సులు, తదితరులు పాల్గొన్నారు.



గౌరీ శంకర ఆలయం లో పూజలు నిర్వ హించిన దృశ్యం

### టీచర్ బోయ మల్లేష్‌ను పరామర్శించిన ఆర్‌ఈఎఫ్ నాయకులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీచర్ బోయ మల్లేష్‌ను సోమవారం రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆర్‌ఈఎఫ్ రాష్ట్ర అద్యక్షులు హెచ్.రామచంద్ర, గౌరవాధ్యక్షులు వలిగొండ రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు సుధాకర్ పరామర్శించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పారు. మెరుగైన చికిత్స ఇవ్వమని డాక్టర్లకు సూచించారు.

## క్లస్టర్ ఏర్పాటు కడిగిన ముత్యంలా ఉండాలి..!

యాడికి(తాడిపత్రి), డిసెంబరు11, ప్రభాతవార్తః చేనేత కార్మికులు అధికంగా ఉన్న యాడికి పట్టణంలో క్లస్టరు ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో నూతన క్లస్టరు ఏర్పాటు కడిగిన ముత్యంలా ఉండాలని సీపీఐ నాయకులు రాముడు, బండారు రాఘవ పేర్కొన్నారు. గతంలో క్లస్టరు ఏర్పాటు పేరుతో కార్మికుల అభివృద్ధికి ఉపయోగపడాల్సిన నిధులను మింగేసిన కొందరు స్వార్థపరులకే నూతన క్లస్టరు ఏర్పాటు బాధ్యతలను అప్పగిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిని అడ్డుకోవాలని వారు స్పందనలో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడేలా క్లస్టరు ఏర్పాటు జరగాలనేది తమ ఉద్దేశమని, క్లస్టరు ఏర్పాటును తాము వ్యతిరేకించడం లేదని వారు పేర్కొన్నారు. గతంలో చోటు చేసుకున్న అవినీతి మరకలు ఈ నూతన క్లస్టరుకు అంటగూడదని వారు తెలిపారు. అలా కాదని గతంలో క్లస్టరు బాధ్యతలు నిర్వర్తించిన వారికే నూతన క్లస్టరు బాధ్యతలు కూడా అప్పగిస్తే కార్మికులతో కలసి ఉద్యమం చేపడతామని వారు పేర్కొన్నారు.



రెవెన్యూ అధికారికి వినతిపత్రమిస్తున్న సీపీఐ నాయకులు

## బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని తేరన్నపల్లి గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు అం కాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజం ్యయ్యారు. ఈ సందర్భంగా ఆ యన వికసిత్ భారత్ సంకల్పయాత్ర ఉద్దేశాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రంగారావు, సర్పంచు, బిజెపి ఉపాధ్యక్షులు శింగరి లక్ష్మినారాయణ, తాడిపత్రిరూరల్ అధ్యక్షులు రాంబాబు, వికసిత్ భారత్ సం కల్పయాత్ర ఇన్‌చార్జ్, బిజెవైఎం జిల్లా కోశాధికారి మహేష్, నాయకులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ ప్రజలు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు

## జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి - కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిరూరల్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డితోనే రాష్ట్రా భివృద్ధి సాధ్యమని యువ నాయకులు కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన మండల ంలోని కొట్టాలపల్లి, తిప్పారెడ్డి పల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్ధిని వివరించడంతో పాటు ప్రజల యోగక్షేమాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెలా ఫించన్లు సక్రమంగా అందుతున్నాయా అని వృద్ధులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న ఎన్నికల్లో మరోమారు వైసిపిని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

## నివాళులు అర్పించిన కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 11 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని శ్రీవాణి హైస్కూల్ కరస్పాం డెంట్ గంగాధర్ తండ్రి ఎంసి వీరయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు కేతిరెడ్డి హర్షవ ర్ధన్‌రెడ్డి వారి స్వగృహానికి చేరుకుని ఎంసి వీరయ్య భౌతికకాయంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.



నివాళులు అర్పిస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి

## నేటి నుండి పోస్టల్ సిబ్బంది నిరవధిక సమ్మె



నిరసన తెలుపుతున్న తపాలా సిబ్బంది

యాడికి, డిసెంబర్ 11 ప్రభాతవార్త

మండలంలోని యాడికి, రాయలచెరువు తలాపా కార్యా లయం సిబ్బందితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహించే తలాపా సిబ్బంది నేటి నుండి నిరవధిక సమ్మె నిర్వహించనున్నట్లు తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే ంత వరకు సమ్మె కొనసాగిస్తామని సోమవారం పోస్టల్ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. సివల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలని, 8 గంటల పని భారం కల్పించాలని, గ్రూప్ ఇన్సూ రెన్స్ 5 లక్షలకు పెంచాలని, కమలేష్ చంద్ర కమిటి సిఫారస్ మేరకు బంచింగ్ అమలు చేయాలని, టార్గెట్స్, మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని రకాల వేధింపులను ఆపివేయాలని, రెగ్యులర్ జిడిఎస్‌లు సెలవు పెట్టిన ప్పుడు పని భారంతో సంబంధం లేకుండా పబ్లి ట్యూట్లో అనుమ తించాలని తదితర డిమాండ్లతో సమ్మె నిర్వహిస్తామని పోస్టల్ సిబ్బంది రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాముడు, మహబూబ్‌బాష, మారుతిప్రసాద్, అరుణ్‌కుమార్, శ్రీనివాసులు, మణికంఠ, జ్యోతి, పుష్పలత, సుజాతదేవి, శ్రీలక్ష్మీ, తదితరులు తెలిపారు.

## జగన్‌రెడ్డి.. ఇప్పటికైనా మేలుకో..

### - ఉపాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి తెచ్చావ్..
### - ఆత్మహత్య యత్నం చేసిన మల్లేష్‌కు సునీత పరామర్శ

అనంతపురం, డిసెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో

పిల్లలకు చదువులు చెప్పి.. సమాజంలో గౌరవ ప్రదంగా బ్రతుకుతున్న ఉ పాధ్యాయుల్ని ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సీఎం జగన్‌రెడ్డి తీసుకొచ్చా డని మాజీ మ ంత్రి పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు చేయకుండా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న వేదింపులు తాళలేక ఆత్మహత్యయత్నం చేసిన ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌ను ఆమె పరామర్శి ంచారు. ప్రభుత్వాసుపత్రికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆత్మహత్య యత్నంకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పి.. వారికి 50వేలు ఆర్థిక సహాయం ప్రకటించగా ఆ సహాయాన్ని కూడా అందుకోకుండా బెదిరిం పులకు పాల్పడ్డారన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధ్యాయులంటే సమాజంలో ఒక గౌరవం ఉండేదని, కానీ జగన్ రెడ్డి వచ్చిన తర్వాత వారితో చేయరాని పనులు చేయిస్తూ అవమాన పరిచారన్నారు. మీరు మీ ఎమ్మెల్యేలు దోచుకు న్నట్టుగా సామాన్య, ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి ఉండదం టూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి మేల్కొని ఉద్యోగ, ఉపాధ్యా య సమస్యలు పరిష్కరి ంచాలన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇప్పుడున్న కష్టాలు చూసి కుంగిపోవద్దని, వచ్చేది తెలుగుదేశం ప్రభుత్వమని, మీ అందరికీ న్యాయం చేస్తామన్నారు.



ఉపాధ్యాయున్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహానమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫాటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్ల పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్ల పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్




**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్టర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహీదా ఈఅవార్డును సాధించింది.

# భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ




**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారధిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గస్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.


# సెలెక్టర్ కావడంకోసం అన్నిఫార్మాట్లకు గుడ్‌బై



**కరాచి:** వన్డేప్రపంచకప్‌లో పాకిస్థాన్‌క్రికెట్ జట్టు దారుణంగా పేలవ ప్రదర్శన ఇచినచంది. లీగ్‌స్టేజ్‌కే పరిమితం కావడంతో పాక్‌క్రికెట్ బోర్డు ప్రక్షాళనకు దిగింది. బాబర్ ఆజమ్ తన కెప్టెన్సీకి రాజీనామాచేసాడు. సెలక్షన్ కమిటీనికూడా పిసిబి మార్చేసింది. అయితే సెలక్షన్ కమిటీలోకి సభ్యుల ఎంపికపై సర్వత్రా విమర్శలు వచ్చాయి. ఫిక్సింగ్ ఆరోపణలతో శిక్ష అనుభవించిన మాజీ కెప్టెన్ సల్మాన్‌భట్‌ను తీసుకోవడం మాజీలకు నచ్చలేదు. తాజాగా ఒక ఆటగాడు సెలక్షన్ కమిటీలోకి వచ్చేందుకు అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. 38 ఏళ్ల అసద్ షాఫిక్ అన్ని ఫార్మాట్లక్రికెట్‌కు గుడ్‌బై చెప్పాడు. దీనితో ఆతడిని సెలక్టర్‌గా నియమించేందుకు పిసిబికి సులువయింది. మైదానంలోకి రావాలన్న ఆసక్తి తగ్గుతున్నదని, అంతర్జాతీయ క్రికెట్‌కు ఫిట్‌నెస్ కూడా ఉండాలి. దీనితో వీడ్కోలు పలకాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపాడు. జాతీయ జట్టు సెలక్టర్‌గా బాధ్యతలుచేపడుతుండటం ఆనందంగా ఉందని, కఠినమైన సవాళ్లను ఎదుర్కోనాల్సి వస్తున్నదని, వాటన్నింటికీ సిద్ధంగా ఉంటానని అసద్ చెప్పాడు. జట్టునుంచి 2020లో తప్పించిన తర్వాత దేశవాళీ క్రికెట్‌లో ఆడటం ఆపలేదు. జట్టులో అవకాశం వస్తుందన్న ఆశతో ఉన్నానని అన్నాడు. ఇప్పటికే నా వయసు 38 ఏళ్లని క్రికెట్‌నుంచి పక్కకు వైదొలగాలని ఇతరులనుంచి చెప్పించుకోవడంకంటే ఆనిర్ణయమే బెటర్ అనిపించింది. 2010లో స్పాట్ ఫిక్సింగ్ ఉదంతం పాక్‌క్రికెట్‌కు క్లిష్టమైన రోజులని అన్నాడు. మిస్బా నాయకత్వంలో పాక్‌క్రికెట్‌కు క్లీన్ ఇమేజ్ దక్కిందని గర్వంగా చెపుతానని అన్నాడు. అసద్ పాక్ తరపున 77 టెస్టులు, 60 వన్డేలు, 10 టి20లు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి ఆరువేలకుపైగా పరుగులు సాధించాడు.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్పనలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రోడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రోడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయించడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.




# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి.



ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్పటికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్‌టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిండాల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఒఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ ఏజెన్సీ' పేరు విలువ సోమవారం బిఎస్ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది. ఐపిఒ ఇష్యూ ధర రూ.32తో పోలిస్తే షేరు విలువ ఇప్పటి వరకు 165శాతం పెరగడం విశేషం. పిఎం కుసుమ్ పథకం కింద రుణాలిచ్చేందుకు ఐఆర్ఇడిఎ ప్రత్యేకంగా ఓరిటైల్ డివిజన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడమే ఈ ర్యాలీకి కారణంగా తెలుస్తోంది.

# డాలర్ల ట్రేడింగ్‌కు ఆర్‌బిఐ రెడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** దేశీ ఆర్థిక వ్యవస్థను నిర్వహించడంలో ఆర్‌బిఐ పాత్ర ఎనలేనిది. పలు ఆర్థిక సంస్థలను నియంత్రిస్తూ, ఇండియాను వృద్ధిపథంలో నడిపించడానికి అలుపెరుగని పోరాటం చేస్తుంది అనడంలో సందేహం లేదు. అయితే కొన్ని నిర్ణయాలు కఠినతరమైనా, క్లిష్ట పరిస్థితుల్లో తీసుకోక తప్పడం లేదు. స్వదేశీ సంస్థలను కంట్రోల్ చేయడమే కాకుండా విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్‌బిఐ నియంత్రిస్తూ ఉంటుంది. ఆర్థిక వ్యవస్థలో విదేశీ కరెన్సీ సర్క్యులేషన్ రిజర్వ్ బ్యాంకు కనుసన్నల్లోనే జరుగుతుంది. సాధ్యమైనంత వరకు వాటిని ఖర్చుపెట్టడాన్ని అడ్డుకుంటూ, విదేశీ ద్రవ్య నిల్వలు పెంచుకోవడానికి ప్రయత్నాలు చేస్తుంది. అయితే అనుకోని పరిస్థితుల్లో రూపాయి విలువ క్షీణిస్తున్న సమయంలో మాత్రం వెంటనే రంగంలోకి దిగుతుంది. సరిగ్గా ఇప్పుడు అదే చేసే అవకాశం ఉందని భావిస్తున్నాయి. ఇదే సమయంలో సోమవారం చాలా ఆసియా కరెన్సీలు క్షీణించగా, రూపీ నష్టాలు అదుపులోకి వస్తాయని భావించే వారూ ఉన్నారు. గతంలో నవంబరు 10న 83.42 వద్ద రూపాయి జీవితకాల కనిష్టాన్ని నమోదుచేసింది. అయితే ఈ స్థాయి వద్ద రూపాయి విలువను ఆర్‌బిఐ కాపాడే ప్రయత్నం చేస్తుంటుంది అని ఓ ప్రైవేట్ బ్యాంకుకు సంబంధించిన విదేశీ మారక ద్రవ్య ప్రతినిధి తెలిపారు. తెలుస్తోంది. డాలరుతో పోలిస్తే భారత్ కరెన్సీ విలువ జీవిత కాల కనిష్టానికి చేరింది. దీంతో రూపీ నష్టాన్ని పరిమితం చేసేందుకు యుఎస్ డాలర్లను ఆర్‌బిఐ విక్రయించాలని చూస్తున్నట్లు మీడియా నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఆ పని చేయవచ్చని వ్యాపార వర్గాలు

# కొత్త వ్యాపారంలోకి కోకా-కోలా..

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన దిగ్గజ బెవరేజెస్ తయారీ సంస్థ కోకా-కోలా భారత మార్కెట్లపై భారీగా దృష్టిసారించింది. ఈ క్రమంలో అనేక కొత్త ఉత్పత్తులను విడుదల చేస్తోంది. కోకా-కోలా ఇండియా తాజాగా ఆల్కహాలిక్ బెవరేజెస్ మార్కెట్లోని వ్యాపారాన్ని టార్గెట్ చేసింది. దీనికి ముందు దేశంలో టీ బ్రాండ్ విడుదల చేసింది. అయితే ప్రస్తుతం లెమన్-డౌ ఉత్పత్తి పైలట్ టెస్టింగ్‌తో ఆల్కహాల్ మార్కెట్లోకి దూసుకుపోవాలని నిర్ణయించింది. రెడీ టు డ్రింక్ ఆల్కహాల్ విభాగంలో వ్యూహాత్మక విస్తరణపై కంపెనీ దృష్టిసారించింది. లెమన్-డౌ భారతదేశంలో కోకా-కోలా మొట్టమొదటి ఆల్కహాలిక్ పానీయాల సమర్పణను సూచిస్తుంది. కంపెనీ తొలుత దీనిని గోవా, మహారాష్ట్రలోని కొన్ని




ప్రాంతాల్లో పైలట్ విక్రయాలను మొదలుపెట్టింది. ఆల్కహాలిక్ కాక్‌టైల్ లెమన్-డౌ దీనికి 'చుహై' అని కూడా పిలుస్తారు. ఇది జపాన్ నుంచి ఉద్భవించింది. భారతీయ ఆల్కహాల్ పంపిణీ, తయారీ రంగాలలోని సంక్లిష్టతలను గుర్తిస్తూ, కోకాకోలా భారీ నియంత్రణ, పన్నుల కారణంగా క్రమంగా మార్కెట్లోకి ప్రవేశించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగుమతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడిన ప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి. దీన్ని కట్టడి చేయడం కోసమే కేంద్రం పలు చర్యలకు ఉపక్రమించింది.



# వాణిజ్యం

## స్టాక్ మార్కెట్లలో అదానీ దూకుడు..

**ముంబై, డిసెంబరు 11:** ఈ యేడాది ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న అదానీ గ్రూప్ ఎట్టకేలకు తిరిగి నిలదొక్కుకోగలిగింది. అంతర్జాతీయ స్థాయిలో భారీ పెట్టుబడులను ఆకర్షిసూనత, ముందుకు దూసుకువెళ్తోంది. తాజాగా తమ కంపెనీల భవిష్యత్ ప్రణాళికను గ్రూప్ చైర్మన్ గౌతమ్ అంబానీ వెల్లడించారు. మల్టీ బిలియనీర్ గౌతమ్ అదానీ కంపెనీల ర్యాలీ స్టాక్ మార్కెట్లో కొనసాగుతోంది. దేశంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం వివిధ రంగాల్లో తమ కంపెనీలు భారీగా పెట్టుబడులు పెట్టనున్నట్లు గౌతమ్ అదానీ తెలిపారు. మొత్తం 7 లక్షల కోట్ల మేర ఇన్వెస్ట్ చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. రాబోయే 10యేళ్లలో ఎనర్జీ సొల్యూషన్స్‌లో భారీగా పెట్టుబడి పెట్టేందుకు తమ ప్రణాళికను




ఇటీవల ప్రకటించారు. ఈ మేరకు స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వివరాలు వెల్లడించారు. పర్యావరణ హితంగా తమ స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని చూస్తున్నట్లు చెప్పారు. 2025 నాటికి కార్బన్-న్యూట్రల్ పోర్ట్ కార్యకలాపాలను జాతీయ ప్రమాణంగా సెట్ చేస్తామని ఎక్స్‌లో తెలిపారు. '2040 నాటికి ఎమిషన్‌ను నికర జీరోగా నిలపాలని భావిస్తున్నాం. పర్యావరణ అనుకూల పరివర్తనలో భాగంగా అన్ని క్రేన్లను విద్యుదీకరించడం, డీజిల్ ఆధారిత వాహనాలను బ్యాటరీ బేస్ట్ ఐటివిలుగా మార్చడం వంటి చర్యలు తీసుకోనున్నాం. ఇందుకుఅదనంగా 1000ఎండబ్ల్యు పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఇన్‌స్టాల్ చేయాలని చూస్తున్నాం'అని సోషల్ మీడియా పోస్ట్‌లో వెల్లడించారు. గుజరాత్‌లోని కచ్ వద్ద తమ సంస్థ అభివృద్ధి చేస్తున్న ప్రపంచంలోని అతిపెద్ద గ్రీన్ ఎనర్జీ పార్క్‌కు సంబంధించిన ప్రణాళికలను కూడా ఆయన పంచుకున్నారు. ఎడారిలో 726 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో చేపట్టనున్న ఈప్రాజెక్ట్, అంతరిక్షం నుంచి కూడా కనిపిస్తుందన్నారు. 20 మిలియన్ల గృహాలకు కరెంట్ సరఫరా చేసేవిధంగా 30జిడబ్ల్యు విద్యుత్ ఉత్పత్తి చేయనున్నట్లు చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 Air Surcharge: Delhi : 40 Ps.

# ఆరోగ్యవంతమైన పూల టీలు



రంగు రంగుల చూడచక్కని పూలు కనువిందు చేయడంతోపాటు మనసునూ ఆనందంతో నింపేస్తాయి. అంతేకాదు వాటితో తయారుచేసే వివిధ రకాల టీలు చక్కని ఆరోగ్యాన్నీ అందిస్తాయి. మరెందుకాలస్యం మనమూ ప్రయత్నిద్దామా..

**గులాబీ టీ..** కావాల్సినవి : ఎండిన గులాబీలు-మూడు, గులాబీనీరు-టీస్పూన్, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు, నిమ్మరసం- అర టీస్పూన్, నీళ్లు-లీటర్, గ్రీన్‌టీబ్యాగ్‌లు రెండు.

**తయారీ:** పావు లీటరు నీటిని బాగా మరిగించి గులాబీరేకలు, నిమ్మరసం వేయాలి. దీన్ని స్టవ్ మీద నుంచి దించి ఎనిమిది నుంచి పది గంటలపాటు పక్కన పెట్టేయాలి. ఇలా చేయడం వల్ల గులాబీరేకలు పూర్తిగా నానిపోతాయి. తర్వాత వాటిని వడకట్టేయాలి. దీంట్లో టీ బ్యాగులు వేసి మరిగించాలి. ఐదు నిమిషాల తర్వాత వాటిని తీసి తేనె, గులాబీనీరు వేసి బాగా కలపాలి. పాలతో కూడా దీన్ని తయారు చేయొచ్చు.

**దీంట్లో** ఎక్కువగా ఉండే విటమిన్-సి వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ దగ్గూ, జలుబు బారినపడకుండా చేస్తుంది. ఇన్‌ఫెక్షన్లతో పోరాడుతుంది.



**శంఖుపుష్పాలతో....** కావాల్సినవి : శంఖుపుష్పాల రేకలు- అర కప్పు, తేనె-టేబుల్ స్పూన్, నిమ్మచెక్క-ఒకటి, నీళ్లు-రెండు కప్పులు.

**తయారీ :** నీళ్లను మరిగించి అందులో శంఖుపుష్పాల రేకలను వేయాలి. తక్కువమంట మీద కాసేపు మరిగిస్తే రంగు దిగుతుంది. ఈ నీళ్లలో తేనె కలిపితే తేనీరు సిద్ధం అవుతుంది. తర్వాత నిమ్మరసం పిండుకుని వేడిగా తాగేయాలి. అలాగే కొబ్బరినీళ్ల, ఐస్‌క్యూబ్స్ వేసి దీన్ని చల్లగానూ తయారుచేసుకుని తాగొచ్చు. ఆందోళన, ఒత్తిడిని నియంత్రించి మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. శక్తిస్థాయులను పెంచుతుంది. మెదడు చురుగ్గా పనిచేసేలా చేస్తుంది.



**గోంగూరపూలతో...**

**కావాల్సినవి :** ఎండిన గోంగూరపూలు-ఆరు, నీళ్లు-రెండు కప్పులు, తేనె-రెండు టేబుల్‌స్పూన్లు.

**తయారీ :** నీళ్లను బాగా మరిగించి దాంట్లో గోంగూరపూల రేకలను వేయాలి. స్టవ్ ఆపేసి గిన్నె మీద మూతపెట్టి ఐదు నిమిషాలపాటు అలాగే వదిలేయాలి. అప్పుడు పూలలోని సారమంతా నీళ్లలోకి దిగుతుంది. చివరగా తేనె కలిపితే సరిపోతుంది. వీటిలో విటమిన్-ఎ, సి, ఇనుము, జింక్, కాల్షియం, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వీటిలోని పోషకాలు అంతర్గత వాపులను నియంత్రిస్తాయి. ఇవే కాక నీలంపూలతో నీలం టీ తయారుచేస్తారు. ❑



# ఒంటరి పెద్దల జీవితాల్లో వెలుగులు..



**ఓ టీనేజీ పిల్లాడు డబ్బుల కోసం తెలియని వ్యక్తిని అత్యంత కిరాతకంగా చంపడమే కాదు.. ఆపై మృతదేశం ముందు డ్యాన్స్ చేస్తూ పైశాచికంగా ప్రవర్తించాడు. ఢిల్లీలోనే కాదు.. చిన్న కారణాలకే తోటివారిపై దాడికి దిగుతున్న ఉదంతాలను చూస్తున్నాం. ఈ టీనేజింగ్‌లు, వేధింపులు సరేసరి. ఇలాంటివారికి సరైన దిశను చూపిస్తున్నారు. మాకేమీ చేతకాదంటూ నిరాశలోకి కుంగిపోతున్న మహిళలు.. ఒంటరితనంతో బాధపడే పెద్దల జీవితాల్లో ఆనందాన్ని నింపుతున్నారు. చిన్మయి తమ్మారెడ్డి. అందుకే సామాన్యాలే కాదు.. సెలబ్రిటిలూ తనను ఆశ్రయిస్తున్నారు.**

సమస్యను చూసి బాధపడుతూ కూర్చోను. దాని పరిష్కారం కోసం వెతుకుతూ నన్ను నేను ఆనందంగా ఉంచుకుంటా. చిన్నప్పటి నుంచీ ఇదే తత్వం. చుట్టూ ఉన్నవాళ్లు బాధపడుతున్నా తట్టుకోలేను. స్కూల్లో ఉన్నప్పుడు స్నేహతురాళ్లతో కలిసి మురికివాడలకు వెళ్లి పరిసరాలు, వ్యక్తిగత శుభ్రతలపై అవగాహన కల్పించేవాళ్లం. ఇలా చేయమని నాకెవరూ చెప్పలేదు. ఇదంతా నాన్న ప్రభావం. నాన్న బాలగంగాధర్ నిజామాబాద్‌లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలో పనిచేసేవారు. ఎవరికి సాయం కావాలన్నా కాదనకుండా చేసేవారు. అమ్మ రాణి. స్వస్థలం కృష్ణాజిల్లా అయినా నేను పుట్టి పెరిగింది రుద్రూర్‌లో.

**దారి మార్చుకుని...** నాకు ఫ్యాషన్ డిజైనింగ్ చేయాని ఉండేది. కానీ ఎదుటివారి ఆనందం మరింత సంతృప్తినివ్వడం గమనించి దారి మార్చుకున్నా. బిఎ సైకాలజీ, ఎమోషనల్ ఇంటెలిజెన్స్, లైఫ్ కోచ్ కోర్సులు చేశా. అమెరికా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్‌నీ అందుకున్నా. కౌన్సెలింగ్ సైకాజలిస్ట్‌గా హైదరాబాద్‌లో స్థిరపడ్డా. 13 ఏళ్లు ఆపై వయసు వారికి కౌన్సెలింగ్ చేస్తా. అమ్మాయిల్ని ఏడిపించడం, దాడి, వెంటపడటం చేసిన టీనేజర్లకు షీటీమ్ 'భరోసా'తో కలిసికౌన్సెలింగ్ ఇచ్చా. వీళ్లలో సానుకూలత నింపి, తిరిగి ఆ మార్గంలోకి వెళ్లకుండా చూశా. నిజానికి వీళ్ల సమయం గడపకపోవడం, మొబైల్లిచ్చి ఊరుకోవడం, బలవంతంగా తమ ఇష్టాలను రుద్దడం.. చేస్తుంటారు. తీరా వాళ్లు కోరుకున్నట్లుగా సాధించలేకపోతే తిడుతుంటారు. దీంతో ఆ పిల్లల్లోఆత్మవిశ్వాసం దెబ్బతిని దేనికీ పనికిరామన్న స్థితిలోకి వెళ్లిపోతారు. ఫలితమే తీవ్ర నిర్ణయాలు తీసుకోవడం వగైరా. నేను లైఫ్‌కోచ్, మోటివేషనల్ స్పీకర్‌ని కూడా, యువత ఈ స్థితి వరకూ రాకుండా చేయాలని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు వెళ్లి వారితో ఈ చర్యల వల్ల కలిగే నష్టాలు చెప్పడమే కాదు ప్రేరణనీ నింపుతున్నా స్పెషల్ ఒలింపిక్ భారత్‌తో కలిసి మానసిక సమస్యలున్న పిల్లల కోసం పనిచేస్తున్నా. ఇవేకాదు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, టీచర్లు ప్రొఫెసర్లకు మోటివేషనల్ స్పీచ్‌లిస్తుంటా. పదిహేను వేలమంది పోలీసులతోనూ కలిసి పనిచేస్తున్నా.

**పెద్దవాళ్లయినా ...** ఇల్లు, పిల్లల కోసం కెరియర్‌ని పక్కన పెట్టేస్తారు.వాళ్లే లోకంగా బతికేస్తారు. తీరా చదువు కోసమని వాళ్లు దూరప్రాంతాలకు వెళ్లగానే 'నా అస్తిత్వమేం'టన్న సందిగ్ధంలోకి వెళ్లిపోతారు. ఎంతో అనుభవమున్న పెద్దవాళ్లూ పలకరించేవారు లేక కుంగిపోతుంటారు. వీళ్లకోసం 'రీ డిస్కవరీ, రీఇన్వెంట్' సెషన్లు నిర్వహిస్తుంటా. ఇప్పటివరకూ వేలమందికి కౌన్సెలింగ్ ఇచ్చా. అయితే వాళ్ల ఇబ్బందిని దగ్గరుండి చూస్తా కదా.. నా కారణంగా వాళ్ల జీవితాల్లో మార్పు రావడం చూస్తే చాలా సంతృప్తి. అందుకే పెళ్లి కూడ చేసుకోలేదు. నేనెప్పుడూ సలహాలు ఆలోచించి పెట్టుకోను. వాళ్లతో మాట్లాడి, సమస్య తెలుసుకున్నాక.. దానినుంచి బయటపడటానికి నాకు తోచిన, సులువైన మార్గాన్నే సూచిస్తా. కాబట్టే ఇంతమందితో కలిసి పనిచేసే అవకాశమొచ్చింది. సెలబ్రిటీలకూ కౌన్సెలింగ్ ఇస్తున్నా. హిందీ నటి మనీషా కోయిరాలా తన జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. క్యాన్సర్ బారిన పడ్డాక తెలిసిన వారి ద్వారా నన్ను సంప్రదించారు. ఆవిడకు పదేళ్లుగా కౌన్సెలర్‌గా ఉన్నా. ఈ క్రమంలో అందుకున్న పురస్కారాలూ ఎన్నో. ఆడవాళ్లు బలహీనుత అనుకుంటారు. ఒక బిడ్డని భూమిమీదకు తీసుకురావడానికి ఎంత నొప్పిని భరిస్తారు? దానిముందు ఏ సమస్య అయినా చిన్నదే. పోల్చుకోవడం, నెగెటివ్ ఆలోచనలు పక్కన పెట్టి మీకోసం మీరు ఆలోచించడం, నచ్చింది చేయడం ప్రారంభించండి. అప్పుడే ఆనందంగా సాగగలరు. ❑

# టిఫిన్ మానేస్తే ..

కొంత మంది అమ్మాయిలు బరువు తగ్గాలనుకొని అల్పాహారాన్ని మానివేస్తారు. తగ్గలేరు సరికదా నీరసం, నిస్సత్తువ తోడవుతాయి. జుట్టు రాలడం మొదలైంది. ఉదయం ఆరోగ్య పరంగా పలు ప్రయోజనాలను అందించే అల్పాహారాన్ని మానేయడం సరైనది కాదంటున్నారు నిపుణులు.


**జీవక్రియలు.** శరీరానికి దాదాపు 12 గంటల విరామం తర్వాత అందించే అల్పాహారం జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఈ విరామాన్ని పెంచినా లేదా పూర్తి దాటవేసినా కూడా జీవక్రియల వేగం క్రమేపీ మందగిస్తుంది. కెలోరీలను ఖర్చు చేసే శక్తిని నెమ్మదిగా శరీరం కోల్పోతుంది. దాంతో కొవ్వు పెరుగుతుంది. అల్పాహారాన్ని తీసుకోనివారిలో కన్నా తీసుకున్నవారిలో జీవక్రియల వేగం అధికంగా ఉన్నట్లు పలు అధ్యయనాలు కూడా తేల్చాయి. శరీరంలోని చక్కెర స్థాయులను అల్పాహారం సమన్వయం చేస్తుంది. లేదంటే మైగ్రేన్ సమస్య, రక్తపోటు వంటివి వచ్చే ప్రమాదమూ ఉంది.



**శిరోజాలపై..** పలు రకాల అనారోగ్యాలకు కారణమయ్యే అల్పాహారం దాటవేత కురులనూ ప్రభావితం చేస్తుంది. ప్రొటీన్ల శాతం తగ్గడంతో శరీరంలోని కెరొటిన్ స్థాయుల్లో మార్పులు చోటుచేసుకుంటాయి. దీంతో శిరోజాల పెరుగుదలకు ఆటంకం ఏర్పడుతుంది. దీంతో జుట్టు రాలుతుంది. ఒత్తైన జుట్టు కావాలంటే ప్రొటీన్లను ఉదయం ఆహారంలో అధిక మొత్తంలో తీసుకోవడం తప్పని సరి. అల్పాహారం తీసుకోకపోవడంతో కొవ్వు స్థాయులు పెరిగి అధికబరువు సమస్య దరిచేరుతుంది. లండన్ క్యాన్సర్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ప్రకటించిన నివేదిక ప్రకారం. ఈ సమస్య క్యాన్సర్‌కు కారణమవచ్చు. అలాకాకుండా ఉండాలంటే పోషకవిలువలున్న అల్పాహారాన్ని తీసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. ❑

# మీది జిడ్డు చర్మమా ?

జిడ్డు చర్మంతో బాధపడే అమ్మాయిలు చాలామందే ఉంటారు. ఈ చర్మతత్వం మొటిమలు, మచ్చలకు కారణమవుతుంది. అందుకే కొన్ని ఇంటి చిట్కాలతో జిడ్డుదనాన్ని దూరం చేసు కోవచ్చంటున్నారు నిపుణులు.



◗ పాలను ముఖానికి అప్లై చేసుకొని పావుగంటయ్యాక గడిగేసుకోవాలి. తద్వారా చర్మంపై జిడ్డుదనం తొలగుతుంది. జిడ్డుకు కారణమయ్యే సీబమ్ ఉత్పత్తి కూడా అదుపులోకొస్తుంది.

◗ తేనెతోనూ ముఖంపై జిడ్డుదనాన్ని తొలగించచ్చు. ఇందుకోసం తేనెను ముఖానికి పూతలా పూసుకోవాలి. 15 నిమిషాల తర్వాత కడిగేసుకోవాలి. ఇలా చేయడం వల్ల ఫలితం ఉంటుంది.

◗ ముఖాన్ని శుభ్రపరుచుకునే నీళ్లలో నిమ్మరసం కలుపుకొన్నా, నిమ్మరసంతో తయారుచేసిన ఐష్‌క్యూబ్‌లతో ముఖాన్ని రుద్దుకున్నా చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

◗ గుడ్డులోని తెల్లసొన, ద్రాక్షరసం, నిమ్మరసం.. ఈ మూడింటినీ కొద్ది మొత్తాల్లో తీసుకొని మిశ్రమంగా చేసుకోఎవాల. దీన్ని ముఖానికి పూసుకొని పావుగంట తర్వాత కడగేసుకోవాలి. నిమ్మరసం సహజసిద్ధమైన కేన్సర్‌గా పనిచేస్తుంది. గడ్డులోని తెల్లసొన చర్మం బిగుతుగా మారడానికి, ద్రాక్షరసం చర్మం మృదువుగా మారడానికి ఉపకరిస్తాయి.

◗ సాధారణంగా ఆయిలీ స్కిన్ ఉన్నవారు ఎక్కువసార్లు ముఖం కడుక్కుంటూ ఉంటారు. ఇది మంచిది కాదు. ఎందుకంటే ఈ క్రమంలో పదే పదే సోప్ లేదా ఫేస్‌వాష్ వాడతే.. వాటిలో ఉండే రసాయనాలు చర్మాన్ని పొడిబారేలా చేస్తాయి. కాబట్టి సాధారణ నీటితో రోజుకు రెండు లేదా మూడుసార్ల ముఖం శుభ్రం చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

◗ నీళ్లలో చెంచా ఉప్పు కలిపి ఒక స్ప్రే బాటిల్‌లో పోసుకుని దగ్గర పెట్టుకోండి. రోజులో ఒకటి లేదా రెండుసార్లు ఆ నీటిని ముఖం మీద స్ప్రే చేసుకుని ముఖం అంతా సమానంగా పరచాలి. కాసేపు అలాగే ఆరనివ్వాలి. దీనివల్ల కూడా జిడ్డుదనం క్రమంగా తగ్గుముఖం పడుతుంది. ❑

# అలకలు మంచికేనట..



దంపతుల మధ్యచిన్నా, పెద్దా గొడవలు చాలానే వస్తుంటాయి. అందుకు పెద్ద పెద్ద కారణాలే అక్కర్లేదు. అవి ఎప్పుడైనా, ఎందువల్లైనా రావొచ్చు. అయితే, వాటి వల్ల మీ భాగస్వామి గురించి తెలియని కొత్త విషయాలను మీరు తెలుసుకోవచ్చు. తిరిగి వాటిని పునరావృత్తం కాకుండా చూసుకుని మీ బంధాన్ని బలపరుచుకోవచ్చు.

❖ తగాదా జరిగిన ప్రతిసారీ కొంతమంది విడిపోవానలుకుంటారు. కానీ, ఒక్కోసారి ఈ గొడవల వల్ల ఒకరిపై ఒకరికి ఉన్న ప్రేమ బయట పడుతుంది. అది మరింతగా పెరుగుతుంది. నిజానికి బాధని గుండెల్లో పెట్టుకుని ఒంటరిగా కుమిలిపోయే కంటే.. దాన్ని వెళ్లగక్కేస్తే ఆ సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది. దాంతో ఇరువురి మధ్య మరింత నమ్మకం ఏర్పడుతుంది.

❖ గొడవల వల్ల లాభాలున్నాయి కదాని ప్రతిసారీ కయ్యానికి కాలు దువ్వకూడదండోయ్! తగాదాలనేవి అనుకోకుండా వచ్చినప్పుడు వాటిని వీలైనంత సామరస్యంగా పరిష్కరించుకోవాడానికే ప్రయత్నించాలి. అప్పుడు మాత్రమే దాంపత్య జీవితం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుంది. వీలైనంత వరకు గొడవలకి వివాహ బంధంలో చోటు ఇవ్వకూడదు. అప్పుడు మాత్రమే భార్యభర్త అనుబంధం సాఫల్యం అవుతుంది. ❑

# చెలి చిట్కా

పచ్చి కొబ్బరి చిప్పల లోపల కొద్దిగా నిమ్మరసం రాస్తే వారం తాజాగా ఉంటాయి.



# చిన్న బొజ్జలో ఇబ్బందా ?

చంటి పిల్లల్లో తరచూ ఎదురయ్యే సమస్య మలబద్ధకం. పిల్లలు చురుగ్గా ఉంటే మనకే బాధా ఉండదు. కానీ ఇలాంటి సమస్యలు ఎదురవ్వగానే కంగారు పడి డాక్టర్ దగ్గరికి పరుగు పెడతాం. అలా చేయడం మంచిదే అయినా, ఈ చిట్కాలు పాటించి చూడండి. ఫలితం ఉంటుంది.

❖ వర్కోట్లు చేయించాలి. ఇదేంటి అంత చిన్నపిల్లలకి వ్యాయామాలేంటి అనుకుంటున్నారా? ఇది తేలిక పాటి వ్యాయామం. బుజ్జాయిని వెల్లకిలా పడుకోబెట్టి, కాళ్లను సైకిల్ తొక్కిన మాదిరిగా చేయాలి. అలా కాసేపు చేస్తే పేగుల్లో కదలిక జరిగి మలబద్ధకం తొలగిపోతుంది.



❖ వేడినీటితో స్నానం చేయించాలి. దీని వల్ల వారి శరీరానికి చక్కని ఉపశమనం లభిస్తుంది. శరీర భాగాలన్నీ చురుగ్గా మారతాయి. బుజ్జాయి పొట్ట ఖాళీ అవుతుంది.

❖ బుజ్జి పొట్టపై కొబ్బరి నూనె రాసి చేత్తో సున్నితంగా వృత్తాకారంలో మసాజ్ చేయండి. దీనివల్ల పేగు కదలికలు మెరుగవుతాయి. సమయానికి పాలు పట్టాలి. అలాగే ఏడాది దాటిన చిన్నారులకి సమయాను గుణంగా కొద్దిగా మంచి నీటిని కూడా తాగించాలి. ఘనాహారం పెడుతుంటే. మెత్తగా ఉడికించిన బార్లీ, గోధుమ ఓట్స్ వంటి పీచు ఉండే ఆహారపదార్థాలను పెట్టాలి. ఇవి మలబద్ధకాన్ని తగ్గిస్తాయి. ❑

# తలకిందుల స్వర్గం

ఇక్ష్వాకు రాజు త్రిశంకుడు బొందితో స్వర్గానికి వెళ్లాలనుకున్నాడు. కులగురువు వశిష్ఠుడు అది అసాధ్యమన్నాడు. త్రిశంకువు ఆయనపుత్రులను అదే అడిగాడు. తండ్రి కాదన్న పని తాము చేస్తే ఆయన్ను అవమానించడమే నన్నారు వశిష్ఠుని వందమంది పుత్రులు. 'మరెవ్వరి సాయంతోనైనా అనుకున్నది సాధిస్తాను' అన్నాడు రాజు. గురుధిక్కారానికి శపించి రూపం మార్చారు గురుపుత్రులు. బ్రహ్మర్షి అయ్యేందుకు తీవ్ర తపస్సు చేస్తున్న విశ్వామిత్రుణ్ణి శరణువేడాడు త్రిశంకువు. విశ్వామిత్రుడు 'మజ్ఞం చేసి స్వర్గానికి పంపుతాను కానీ, నీ రూపాన్ని మాత్రం మార్చలేను' అన్నాడు. యజ్ఞానికి మునులందరినీ పిలుచుకుని రమ్మని తన కుమారులకు పుర మాయించాడు. విశ్వామిత్రునికి భయపడి అంతా వచ్చారు. కానీ వశిష్ఠుని పుత్రులు రాకపోగా హేళన చేశారు. అది విని విశ్వామిత్రుడు శపించాడు. హవిర్భాగాలను తీసుకోవడానికి దేవతులు నిరాకరించగా విశ్వామిత్రుడికి కోపం హెచ్చింది. తన తపశ్శక్తితో కొంత నష్టం కాగా మిగిలిన మహిమతో రాజును సశరీరంగా స్వర్గానికి వెళ్లమన్నాడు. గురుపుత్రుల శాపం పొందిన నీకు స్వర్గంలో ప్రవేశించే అర్హత లేదు. కనుక తలకిందులుగా వేళ్లాడు' అన్నాడు ఇంద్రుడు. అలా కిందికి పడుతున్న త్రిశంకువు రక్షించమంటూ విశ్వా మిత్రుణ్ణి ప్రార్థించాడు. ఆయన రాజుని ఆకాశం మధ్యలోనే నిలిపి, దక్షిణ దిక్కున సప్తర్షులను, కొన్ని నక్షత్రాలను సృష్టించి, దేవతలను కూడా సృష్టించబోయాడు. కానీ మునులూ దేవతలూ వారించారు. 'ఈ రాజుని స్వర్గంలో నిలబెడతానని మాటిచ్చాను. అందుకోసం నేను సృష్టించిన ఈ స్వర్గాన్ని శాశ్వతంగా ఉండనీయండి' అన్నాడు. అందుకు సమ్మతించిన దేవతలు త్రిశంకువును అక్కడే స్వర్గసుఖాలను అనుభవించమన్నారు. అందరూ సంతోషించారు. ❑

ఆధ్యాత్మికం

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ :
cheli@vaartha.com

# నేటినుంచి టి20ల్లో స్టాప్ క్లాక్ రూల్!



**న్యూఢిల్లీ:** పరిమిత ఓవర్ల క్రికెట్‌కు ఉన్న ఆదరణను కాపాడుతూనే ఈఫార్మాట్లలో వేగం పెంచే దిశగా అడుగులు వేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఈనెల 12నుంచి పొట్టిఫారానమట్‌లో కొత్త నిబంధన అమలుకు తెచినచంది. విండీస్ ఇంగ్లండ్ జట్లమధ్య ప్రారంభం అయ్యే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌నుంచి ఐసిసి స్టాప్‌క్లాక్ అనే నిబంధన తెచ్చింది. ఈ నిబంధన వచ్చే ఏడాది ఏప్రిల్ వరకూ ప్రయోగాత్మకంగా అమలులో ఉంటుందని ఐసిసి ఇటీవల వెల్లడించింది. స్టాప్ క్లాక్‌రూల్ పురుషుల వన్డే, టి20 ఫార్మాట్లలో అమలులో ఉంటుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఓవర్‌కు ఓవర్‌కు మధ్య అధిక సమయం వృధా అవుతుందని భావిస్తున్న ఐసిసి ఈ ఫారానమట్లలో మరింత వేగం పెంచేందుకు ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకన్లసమయాన్ని మాత్రమే గ్యాప్‌టైమ్‌గా ఫిక్స్ చేసింది. బౌలింగ్ జట్టు ఈసమయంలోపే మరుసటి ఓవర్‌వేసేందుకు బౌలర్‌ను దించాల్సి ఉంటుంది. రెండుసార్లు ఈనిర్దిష్ట వ్యవధి దాటితే మూడోసారికి బౌలింగ్ జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీగా విధిస్తారు. ఈ పరుగులు బానయటింగ్ టీమ్ స్కోరుకు చేరతాయి. ఫీల్డ్ అంపైర్లు స్టాప్ క్లాక్‌తో ఈ సమయాన్ని నిర్ధారిస్తారు. నవంబరు 21న అహనమదాబాద్‌లోజరిగిన బోరునడ సమావేశంలో స్లాప్ క్లాక్ నిబంధన అమలుపై ఐసిసి నిర్ణయం తీసుకుంది.

# విరుష్క బంధానికి ఆరేళ్లు!



**ముంబయి:** విరాట్‌కోహ్లీ అనుష్కశర్మ అంటే ప్రపంచక్రికెట్‌లో పరిచయం అక్కర్లేని జంట. ఇద్దరూ వివాహ బంధంతో ఒక్కటయి నేటికి ఆరేళ్లు పూర్తయ్యాయి. ఇద్దరిప్రేమకు ప్రతిరూపంగా 2021 జనవరి 11న వీరికి వామికా కుమార్తె జన్మించింది. 2013లో ఒక షాంపూయాడ్‌లో మొదటిసారికలుసుకున్నారు. అప్పటినుంచి మంచి మిత్రులుగా కొనసాగారు. తర్వాత వీరిద్దరి మైత్రి ప్రేమగా మారింది. కొన్నినెలలపాటు ఈ ప్రేమజంట విహరించింది. చివరకు ఇరుకుటుంబాలను ఒప్పించి పెద్దల ఆశీర్వాదంతో 2017 డిసెంబరు 11న వివాహ బంధంతో ఒక్కటయ్యారు. ఇటలీలో డెస్టినేషన్ వెడ్డింగ్‌తో వివాహ బంధంలోకి ప్రవేశించారు. నేటితో ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జంటకు సంబంధించిన ఫోటోలు విడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అయ్యాయి. ఇద్దరిఫ్యాన్స్‌తోపాటు కోహ్లీ దంపతులకు శుభాకాంక్షలు కూడా వెల్లువెత్తాయి. ఇపుడు విరుష్క జంటపేరు నెట్టింట్లో జోరుగాట్రెండింగ్‌లో ఉంది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుకూడా విరుష్క దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపింది.

## భారత్‌తో ఐదు టెస్ట్‌మ్యాచ్‌లకు ఇంగ్లండ్ జట్టు రెడీ



**ముంబయి:** భారత్‌లో వచ్చే ఏడాది జనవరి 25నుంచి మార్చి 11 వరకూ జరిగే ఐదు మ్యాచ్‌ల టెస్ట్‌సిరీస్‌కోసం 16 మంది సభ్యుల జట్టును ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టుకు సారధిగా బెన్‌స్టోక్స్‌ను ఎంపికచేసిన ఈసిబీ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చింది. పేస్‌బౌలర్ గస్ అట్కిన్సన్, ఆఫ్ స్పిన్నర్ టామ్ హార్ట్లీ, ఆఫ్ స్పిన్నర్ షోయబ్‌బషీర్‌లకు ఛాన్స్ ఇచ్చింది. గాయం కారణంగా గత కొంతకాలంగాజట్టుకు దూరంగా ఉన్న జాక్ లీచ్ భారత్‌తో సిరీస్‌తో టెస్ట్‌క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వఉన్నాడు. ఈ సిరీస్‌కోసం భారత జట్టునుప్రకటించాల్సి ఉంది. జట్టుపరంగా బెన్‌స్టోక్స్, రెహాన్ అహ్మద్, జేమ్స్ ఆండర్సన్,గస్ అట్కిన్సన్, జానీ బెయిర్‌స్టో, షోబయ్ బషీర్, హ్యారీబ్రూక్, జాక్ నరకాలే,బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, టామ్ హార్ట్లీ, జాక్ లీచ్, ఒల్లీపోప్,ఓలీ రాబిన్సన్, జోరూట్, మార్క్‌వుడ్‌లు ఎంపికయానయరు. తొలిటెస్టు జనవరి 25నుంచి 29వరకూ హైదరాబాద్‌లోను, రెండో టెస్ట్ ఫినరబవరి 2నుంచి ఆరువరకూ విశాఖలోను, మూడవ టెస్టు ఫిబ్రవరి 15నుంచి 19వరకూ రాజ్‌కోట్‌లోనూ నాలుగో టెస్ట్ ఫిబ్రవరి 23నుంచి 27వరకూ రాంచీలోను, ఐదో టెస్ట్ మార్చి 7-11వరకూ ధర్మశాలలోను జరుగుతాయి.

# 70వేలకు చేరుకున్న సెన్సెక్స్

**ముంబై, డిసెంబరు 11:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిసాయి. ఆద్యంతం తీవ్ర ఊగిసలాట మధ్య చలించాయి. చివరకు లాభాలతో ముగిసాయి. రెండు ప్రధాన సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ సోమవారం కూడా సరికొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైనప్ప టికీ, గరిష్టాల వద్ద లాభాల స్వీకరణతో సూచీలు తీవ్ర ఒడుదుడుకుల్లో కదలాడాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలూ మార్కెట్ల పై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 69,925.63 పాయింట్ల వద్ద సానుకూలం గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 70,057.83 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్టానికి చేరింది. ఈ సూచీ 70వేల కీలక మైలురాయిని దాటడం ఇదే తొలిసారి. చివరకు సెన్సెక్స్ 102.93 పాయింట్లు పెరిగి 69,928.53 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 27.70పాయింట్లు పెరిగి 20,997.10 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.39 వద్ద నిలిచింది. అల్ట్రాటెక్ సిమెంట్స్, యుపిఎల్, అదానీ



ఎంటర్ ప్రైజెస్, నెస్లే ఇండియా, పవర్‌గ్రిడ్ కార్పొ రేషన్, బజాజ్ ఆటో, అదానీపోర్ట్స్, ఎల్ టిఐఎమ్, ఐటిసి, కోల్ ఇండియా, ఎన్టీపీసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, గ్రాసిమ్ ఇండియా, టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హిండా ల్కో, ఏసియన్ పెయింట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసా యి. ఇదే క్రమంలో డాక్టర్ రెడ్డీస్, యాక్సిస్ బ్యాంకు, సిప్లా, ఐషర్‌మోటార్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, బిపిసిఎల్ , ఓఎన్‌జిసి, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, మారుతి సుజుకి, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్స్, అపోలో హాస్పిటల్, బ్రిటానియా, సన్‌ఫార్మా వంటి కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇటీవల స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ అయిన 'ఇండియన్ రెన్యువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ ఏజెన్సీ' పేరు విలువ సోమవారం బిఎస్ఇలో 20శాతంర్యాలీ చేసి రూ.85.02 వద్ద అప్పర్ సర్క్యూట్‌కి చేరింది.

# ఆపిల్‌కు మరో ఎగ్జిక్యూటివ్ గుడ్‌బై!

**వాషింగ్టన్, డిసెంబరు 11:** అమెరికాకు చెందిన టెక్ దిగ్గజం ఆపిల్ నుంచి మరో కీలక ఎగ్జిక్యూటివ్ వైదొలగనున్నట్లు తెలిసింది. ఐఫోన్, ఆపిల్ వాచ్ రూపకల్ప నలో కీలక పాత్ర పోషించిన టాంగ్ టాన్, కంపెనీ నుంచి నిష్క్రమించనున్నట్లు తెలు స్తోంది. వచ్చే ఫిబ్రవరి నుంచి ఆయన అందుబాటులో ఉండక పోవచ్చునని విశ్వసనీయ వర్గాలను ఉలంకిస్తూ నివేదిక వెలువడింది. టాంగ్ టాన్ నిష్క్రమణ ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బగా పలువురు టెక్ నిపుణులు అభివర్ణిస్తున్నారు. ప్రస్తుతం కంపెనీలో ఆయన ప్రోడక్ట్ డిజైన్ విభాగానికి ఉపాధ్యక్షుడి హోదాలో పనిచేస్తున్నారు. ఆపిల్ ఉత్పత్తుల విక్రయాల్లో ఐఫోన్, ఆపిల్ వాచ్‌లదే కీలక వాటా. కంపెనీ ఆదాయంలో దాదాపు సగం వీటి అమ్మకాల నుంచే వస్తోంది. టాంగ్ టాన్ వీటి రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. అలాగే ఎయిర్‌పాడ్స్ డిజైన్‌లోనూ ఆయన తోడ్పాటు చాలా ముఖ్యమైందని కంపెనీ వర్గాలు తెలిపారు. ఆయన కృషి వల్లే కంపెనీ వృద్ధిలో వాచ్, ఎయిర్‌పాడ్స్ కీలకంగా మారాయని వెల్లడించాయి. టాంగ్ టాన్ నేతృత్వంలోని ప్రోడక్ట్ డిజైన్ విభాగం ఉత్పత్తుల ఫీచర్లను నిర్ణయిం చడంలో చాలా కీలకంగా వ్యవహరించేదని కంపెనీలోని కొందరు వ్యక్తులు తెలిపారు. వాటి ఆకారం, లుక్ దగ్గరి నుంచి ఇంజినీరింగ్ వరకు అన్నీ టాంగ్ బృందమే నిర్ణయించేదని పేర్కొన్నారు. టచ్ ఐడి, ఫేస్ ఐడి, డిస్‌ప్లే వంటి హార్డ్‌వేర్ టెక్నాలజీస్ విభాగాధిపతి స్టీవ్ హోటెలింగ్ కూడా కంపెనీ నుంచి బయటకు వెళుతున్నారని తెలిపింది. ఇలా తక్కువ వ్యవధిలోనే ఇద్దరు ఉన్నతోద్యోగులు వైదొలగడం ఆపిల్‌కు పెద్ద ఎదురుదెబ్బ అని పలువురు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు.

# దిగిరానున్న ఉల్లి ధరలు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 11:** పెరిగిన ఉల్లి ధరలు త్వరలోనే దిగొస్తాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. జనవరిలో కిలో ఉల్లి ధర రూ.40 దిగువకు చేరుతుందని ఆశిస్తున్నట్లు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి రోహిత్ కుమార్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం కిలో ఉల్లి సగటు ధర రూ.57.02గా ఉంది. ఇటీవలి కాలంలో ఉల్లి ధరలు బాగా పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వం గత వారం కీలక నిర్ణయం తీసుకున్న విషయం విదితమే. ఉల్లి ఎగు మతులను వచ్చే యేడాది మార్చి వరకు నిషేధించింది. దేశంలోని అనేక ప్రాంతాల్లో కిలో ఉల్లి ధర రూ.80 దాటింది. మండీల్లో రూ.60పైనే పలుకుతోంది. దీంతో కేంద్రం రంగంలోకి దిగి చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో ధరలు ఎప్పుడు దిగొస్తాయని మీడియా అడిగిన ప్రశ్నకు బదులిస్తూ రోహిత్ కుమార్ సింగ్ పై విధంగా స్పందించారు. 'కొంతమంది కిలో ఉల్లి ధర రూ.100 దాటుతుందని అంటున్నారు. కానీ రూ.60 దాటదని మేం చెబుతూ వస్తున్నాం. సోమవారం ఉదయం దేశవ్యాప్తంగా సగటు ధర రూ.57.02గా ఉంది. ఇది రూ.60 దాటదు. ఎగుమతులపై నిషేధం వల్ల రైతులపై ఎలాంటి ప్రభావం ఉండదు. కొంతమంది వ్యాపారులు బంగ్లాదేశ్, భారత్ మార్కెట్ల మధ్య ఉన్న ధరల వ్యత్యాసాన్ని సాకుగా చూపి రైతులను మధ్యపెడుతు న్నారు. దీని వల్ల వ్యాపారులే నష్టపోతారు' అని రోహిత్ కుమార్ సింగ్ అన్నారు. జులై నుంచి ఉల్లి ధర పెరుగుదల రేటు రెండంకెల్లో నమోదవుతోంది. అక్టోబర్‌లో ఇది 42.1 శాతం వద్ద నాలుగేళ్ల గరిష్టానికిచేరింది. ఈ యేడాది ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 4 మధ్య దేశం నుంచి 9.75 లక్షల టన్నుల ఉల్లి ఎగుమతి అయింది. బంగ్లాదేశ్, మలేషియా, యుఎఇ మన ఉల్లిని అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లి సాగు విస్తీర్ణం తగ్గిందనే వార్తలు వెలువడిన ప్పటి నుంచి దేశంలో ధరలు పెరుగుతూ వస్తున్నాయి.

# అండర్19 ప్రపంచకప్ షెడ్యూలు విడుదలచేసిన ఐసిసి



**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా వేదికగా వచ్చే ఏడాది జనవరి 19నుంచి ఫిబ్రవరి 11వరకూ జరిగే అండర్19 క్రికెట్ ప్రపంచకప్ 2024 షెడ్యూలును ఐసిసివిడుదలచేసింది. ఈ మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్‌జనవరి 20న తమ తొలిమ్యాచ్ ఆడుతుంది. బ్లోంఫాటీన్ వేదికగా జరిగే ఈమ్యాచ్‌లో యంగ్ ఇండియా బంగ్లాదేశ్‌తో తలపడుతుంది. ఆ తర్వాత భారత్ జనవరి 25,28 తేదీల్లో ఐర్లాండ్, అమెరికా జట్లతో తమ తొలి రౌండ్ మానయచ్‌లు ఆడుతుంది. జనవరి 19న జరిగే టోర్నీ ఆరంభ మ్యాచ్‌లో ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు తలపడతాయి. 16 జట్లు నాలుగుగ్రూపులుగా విభజించిన ఈటోర్నీలో మొత్తం 41 మ్యాచ్‌లు జరుగుతాయి. గ్రూప్ ఏలో భారత్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, యుఎస్ఎ జట్లు ఉండగా గ్రూప్‌బిలో ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్,స్కాట్లాండ్ జట్లు, గ్రూప్‌సిలో ఆస్ట్రేలియా, శ్రీలంక, జింబాబ్వే, నమీబియా జట్లు గ్రూప్‌డీలో ఆఫ్ఘనిస్తాన్,పాకిస్థాన్,న్యూజిలాండ్,నేపాల్ జట్లు పోటీపడనున్నాయి. తొలుత ఈటోర్నీని శ్రీలంకలో నిర్వహించాలని ఐసిసి భావించింది.అయితే ఆదేశ క్రికెట్‌బోర్డులో నెలకొన్న అనిశ్చితి కారణంగా ఐసిసి వేదికను దక్షిణాఫ్రికాకు మార్చింది.

# ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్‌గా ట్రావిస్ హెడ్



**దుబాయి:** వనేనడప్రపంచకప్‌లో అదరగొట్టిన ఆస్ట్రేలియా ఓపెనర్ ట్రావిస్ హెడ్ నవంబరు నెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికయానయరు. భారత పేసర్ మహ్మద్‌షమీ ఆసీస్ ఆల్‌రౌండర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్‌లు కూడా ఈ అవార్డురేసులో ఉండగా చివరకు హెడ్ విజేతగా నిలిచాడు. 2023 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా ఛాంపియన్‌గా నిలవడంలో ట్రావిస్ కీలక పాత్రపోషించాడు. చేతికి వేలి గాయం కారణంగా టోర్నీలో మొదటి సగం మానయచ్‌లకు దూరంగా ఉన్నా తర్వాత జట్టులో కీలకంగా మారాడు. ముఖనయంగా సెమీ ఫైనల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో అద్భుతంగా ఆడాడు. సెమీస్‌లో దక్షిణాఫ్రికాపై 62 పరుగులుచేసి ఆతడు తుదిపోరులో కూడా సత్తా చాటాడు. భారత్ ఇన్నింగ్స్‌లో కీలకమైన రోహిత్‌శర్మ క్యాచ్‌ను అందుకున్నాడు. 241 పరుగుల లక్ష్యఛేదనలో 47/3 స్కోరుతో కష్టాల్లో పడిన ఆసీస్‌ను ట్రావిస్ హెడ్ 120 బంతుల్లో 137 పరుగులుచేసి ఆదుకున్నాడు. దీనితో ఏడు ఓవర్లుమిగిలి ఉండగానే ఆస్ట్రేలియా విజయం సాధించింది. మహిళల క్రికెట్‌లో బంగ్లాదేశ్ యువ స్పిన్ సంచలనం నహిదా అక్టర్ నవంబరునెలకుగాను ఐసిసి ప్లేయర్ ఆఫ్‌ది మంత్ అవార్డుకు ఎంపికైంది. ఈ అవార్డును గెలుచుకున్న మొట్టమొదటి బంగ్లాదేశ్ మహిళాక్రికెటర్‌గా రికార్డు సృష్టించింది. బంగ్లా టాప్ ఆర్డర్ బ్యాటర్ ఫర్గానా పాక్ స్పిన్నర్ సాదియా ఇక్బాల్‌ను వెనక్కినెట్టి, నహిదా ఈఅవార్డును సాధించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.